బ్రహ్మానంద రత్నాకరము

శ్రీరస్తు.

శుభమస్తు.

శ్రీ పంచాగ్నుల వేంకటనారశింహ
గురుచరణారవిందమకరందబింద్వాస్వాదననిష్ఠా
గరిష్ఠుండును భారద్వాజసగోత్రపవిత్రుండును
ఆర్యక్షత్రియవంశసుధాపారావారచంద్రుండును
చిత్రలేఖనవిద్యావిశారదుండును వెల్లాలకోదం
డరామరాజ పుత్రుండును శ్రీరాజరాజే
శ్వరీ వరప్రసాద లబ్ధుండును పంచదశీ
దీక్షాధురంధరుండునైన వెల్లాల
చెంచురామకవీంద్రునిచే
రచియింపంబడిన

ఈబ్రహ్మానందరత్నాకరమను
యోగశాస్త్రవిలాసవైభవ
గీతార్థములు.

ఇది.
శ్రీమత్సరస్వతీ నిలయముద్రాక్షరశాలయందు
ముద్రింపంబడియె.

శ్రీరంగనాయకులపేట
నెల్లూరు.

1893 సం॥

26 JUN.

శ్రీగురుస్వామినేనమః

బ్రహ్మానందరత్నాకరము.

శా॥ శ్రీపంచాగ్నులవంశసాగరమునన్ । శీతాంశుతుల్యుండవై। ఆపోజ్యోతికళావిలాసమతివై । యావిర్భవంబొందియున్ । శ్రీపంచాక్షరమంత్రపంజరములో । చెల్వొందియున్నట్టినీ। శ్రీపాదాబ్జయుగంబునన్ నిరతమున్ । సేవించినేమ్రొక్కెదన్॥పరమశివమహా। దేవానినుపూజించెదన్ ॥ దేవదేవవామదేవజగన్నాథ । భావమురంజిల్లపరమభక్తుండనై। సేవించినేమ్రొక్కెదన్ । పరశివమహాదేవనినుపూజించెదన్॥ ౧ ॥

స్థిరవైరాగ్యముబోధయున్ । శమదమా। దిజ్ఞానసంపత్తియున్। పరమానందసుఖంబునాకొసగి నీపంచాక్షరీమంత్రపం । జరమున్ జూపిజగద్విలాసమతివై జన్మాదిదుఃఖంబులన్ । బొరలంజేయకనన్నునీకరుణచే। పోషించుయోగీశ్వరా । శశిశేఖరా । భూతేశపరమేశ్వరా । భాషాపతివినుతభవ్యచరితమహా । దోషశమననాగభూషణశంకర।పోషించుయోగీశ్వరా । శశిశేఖరా భూతేశపరమేశ్వరా॥౨॥

కామక్రోధవిమోహలోభమదసం । ఘాతప్రతాపంబులన్ । నామీదన్ప్రసరింపకుండవరమున్ । నాకున్ప్రసాదించినీ । ప్కామాచారమునందునిల్పువరదా । కల్యాణసందాయకా । వ్యోమాతీతనిరంజనా। పశుపతీ । యీశాకృపాసాగరా । త్రిపురాంతక। ఇంద్రాదిక్షేమంకరా దేశకాలరహిత । దివ్యస్వరూపక । కాశీపురనివాస ।గజచర్మపరిధాన। యీశాకృపాసాగరా । త్రిపురాంతక । ఇంద్రాదిక్షేమంకరా॥ 3 ॥

సోమార్కాదులభూతపంచకములన్ । సృష్టించిపోషించినీ। ధామంబొందగజేయుదానిగతియున్ । దూరంబుగాజేసినీ । నామంబెప్పుడునాదుహృద్గతముగా । నాటంగబోధించవే । స్వామీవేంకటదేశికోత్తమసదా । సౌదామినీరూపకా । నిటలనేత్ర । సత్యజ్ఞానవిధాయకా । నాదబిందుకళల । కాధారరూపమై । వేదవిద్యామతివై । విలసిల్లియున్నట్టి। సౌదామినీరూపకా । నిటలనేత్ర । సత్యజ్ఞానవిధాయకా॥౪॥

మూలాధారముఖాంబుజాతములకున్ మూలంబునీవై జగ। జ్జాలాకారపరాపరప్రకృతికిన్ । సాకారమొందించియున్ । లీలామానసమొప్పనీ వృజగమున్ ।లీనంబుగావించినా । వాలాజాలముగానునిర్గుణుడవై।ఆకా

శకేశాశివా । కృత్తివాస । యేకాంగవీరాభవా।లోకాలోకములనవలో
కనముజేశేటి । శ్రీకరచారిత్రచిన్మయమూర్తి।దహ।రాకాశకేశాశివా।కృ
త్తివాస । యేకాంగవీరాభవా॥౫॥

శివజీవైక్యసమాధియోగముసదా । శ్రీశాంభవీదృష్టియుఁ । భువన
భ్రాంతిలేనిమానసము- సంపూర్ణప్రభోధంబునే । నవలంబించెటిసూత్ర
ముఁదెలిపిబ్ర । హ్మానందముఁబొందనీ । స్తవరాజంబుపఠింపజేయుమ
భవా । దాక్షాయణీనాయకా । పంచదశీ। దీక్షాదిసుఖదాయకా । సా
క్షాత్కరించినాసన్నుతివినుమయ్యా ।అక్షీణకరుణాకటాక్షమృత్యుంజయ॥
దాక్షాయణినాయకా । పంచదశదీక్షాదిసుఖదాయకా॥౬॥

క్షీరాంభోనిధిమధ్యమందుజగముల్ క్షీణాకృతింజెందమ । స్వారంభై
ప్రభవించినట్టివిషముఁ । సంరంభివై మ్రింగియుప్పారావారము శుద్ధిజేసి
సురలుఁబ్రహ్మాదులుఁ మెచ్చగా । వీరావేశముతోడవెల్గినమహావిద్యాధ
రాశ్రీకరా । ప్రమదాధిపవిశ్వంభరామందిరా । సద్యోజాతముఖసంవి
త్స్వరూపక । ఖద్యోతశతకోటికాంతిగలిగినమహా । విద్యాధరాశ్రీకరా।
ప్రమదాధిపవిశ్వంభరామందిరా॥ ౭ ॥

శ్రీనాథాదిగురుత్రయాన్వితమహా। చిత్పీఠమధ్యాసనా । శ్రీసుందరాని
సుహృత్సరోరుహమునఁ చింతించిధన్యాత్ములై । నీనామాక్షరముల్ జ
పించుమునులఁ నిత్యప్రసన్నుండవై । జ్ఞానానందులజేసినట్టివిమలా। జ్ఞానాం
భోజపుష్పంధయా । ఫణికేయూరా । జ్ఞానదినకరోదయా । దంభోళిధ
రలోకతారకరూపక । శంభోమదితమాగకుంభిచర్మాంబర । అంభోజ
పుష్పంధయా । ఫణికేయూరజ్ఞానదినకరోదయా ॥౮॥

దారిద్ర్యాంధతమిస్రచండకిరణాదర్పోగ్రసంశోషణా । మారీస్ఫోటక
దుష్టభూతశమనామాంగల్యచారిత్రసం। సారాసారవికారసాగరములో।
జన్మించియున్నానునా । నేరంబెల్లశమించిమోక్షపదముఁ। నిర్మించిగో
త్రేశ్వరా। జగదీశ్వరనీలలోహితశుభకరా । కర్మసూత్రముచేతకడుభీ
తినొంచితి। మర్మమెల్లనుదెలిపిమన్నించి। సుఖములు । నిర్మించుగోత్రేశ్వ
రా । జగదీశ్వరా । నీలలోహితశుభకరా॥౯॥

ఘనతఁ పాశుపతాస్త్రసాధనముచే । కాలాగ్నిరుద్రుండవై । యన
లాక్షుజ్వలితాననంబునమరఁ । అత్యద్భుతాకారమై । యానిలానంధకదై
త్యునిఁదునిమితం । త్రైదివ్యలోకంబులఁ మనుబ్రహ్మాదులబ్రోచినావు

కృపతో మానాథముఖ్యేశ్వరా । విరూపాక్షా । మండలత్రయమందిరా ।
దీనజనావనదివ్యసుందరగాత్ర - మానవుడనునాదుమనవిగైకొనవయ్యా ।
మానాథముఖ్యేశ్వరా । విరూపాక్షమండలత్రయమందిరా ॥౧౦॥

శ్రీరాగం. ఆదితాళం.

వేంకటగురువరపరమేశా । విమలకమలలోచన వేంకటగురువరపరమేశా । శంకరహరివిధిముఖరూపా । సకలలోకవిజ్ఞానసుదీపా । వేంకటగురువరపరమేశా ॥ సత్తుచిత్తుఆనందమునీవైనావు సకలజగములకు। సాక్షివినీవు। చిత్తశాంతిగలయోగులకెల్లను। శీఘ్రముగనుగనుపడుచున్నావు॥ వేంకటగురువరపరమేశా ॥౧॥ మూడుసుగుణములమూలప్రకృతిని బెసగి। మూడువిడచిప్రజ్ఞానముగలిగి । మేదుభూములనుదాటినవారికి । చూడచూడవిలశిల్లినవాడవు ॥వేంకట॥౨॥ నాదబిందుచిత్కళలను రహితము జేసి । నాదినీదియనుభ్రాంతియుబాశి। వాదభేదములువదలినవారికివైభవంబుజూపించినవాడవు ॥వేంకట॥౩॥ సర్వధర్మకర్మంబులత్యాగముజేసి । సర్వభూతములనొకటిగజూచి । నిర్వికారులైనిలచినవారికి । నిలిచినీవువరమిచ్చినవాడవు ॥ వేంకట ॥౪॥ పంచభూతములవైకారికములనిలిపి। ప్రణవమందుసర్వంబునుగలిపి । చెంచురామకవికనిశముశాంతముజెందునటులకృపతోడనుబ్రోవవే ॥ వేంకటగురువరపరమేశా ॥ విమలకమలలోచన వేంకటగురువరపరమేశా॥౫॥

చ॥ జయజయపార్వతీరమణ । శంకరచంద్రకళాధరశేఖరా । జయజయవానుదేవగజ । చర్మదుకూలజగత్ప్రదీపకా। జయజయనాగభూషజలజాసనసన్నుతదివ్యసుందరా । జయజయవేంకటార్య గురుచంద్రకృపారససాంద్రధీమణి ॥౧॥ జయజయరజితగిరీశ్వర । జయజయవేదాంతవేద్యశాత్రవమథనా । జయజయమృత్యుంజయశివ । జయజయపంచాగ్నివంశచంద్రవిలాసా ॥ ౨ ॥ జయజయసాధువశంకర । జయజయనిటలాక్షసాంబ । శాంతనిధానా । జయజయమోక్షకలాపా। జయజయశ్రీవేంకటాఖ్యసద్గురురూపా॥

శుద్ధకాంబోదిరాగము-ఆదితాళం.

వేంకటనరశింహగురువరా । విశ్వంభరశుభకర ॥ వేంకటనరశింహగురువరా ॥ పంకజాంకుశధ్వజప్రకాశ చక్రశంఖసత్కళంకములునుగలుగునీదుపాదపద్మముల్ - పొంకముగనమస్కరించిసంతతంబు

నాదుహృదయ । పంకజముననిల్పినిన్నుబ్రస్తుతించెదనుప్రసన్న ॥ వేంకట॥ నాల్గువిధములైనశేవలకునుపాత్రునిగనుజేసి । నాల్గుసాధనములుదెల్పికరుణతోడను । నాల్గువేదములకుమూలమైనరాజయోగమందు । నాల్గువాక్యములనుసేర్పినన్నుధన్యునిజేయుమయ్య ॥ వేంకట॥౨॥ మూడువాసనలనుబాపి । మూడుయోగములనుజూపి । మూడునదులతీర్థములలోముంచితేల్చుచూ । మూడువిధములైనలక్ష్యములప్రమాణములనుదెల్పి । మూడునాకటిజేశినన్ను । ముఖ్యముగనుబ్రోవుమయ్య॥ వేంకట ॥౩॥ ఆరుభూములనుతరింపజేసిఅయిదుభూతములకు । మీరియున్నమార్గమందునిల్పిఘోరసంసారదోషములకుసంటకుండజేసిసంతతంబు । ఆరుగురునిబారద్రోలి।ఆకసమునజేర్చుమయ్య ॥ వేంకట ॥౪॥ రెండునిశ్చలంబుజేయుసాధనంబుబోధజేసి । రెండువకటైనదివ్యదృష్టిచేతనూ । బ్రహ్మాండకోటిసన్నిభప్రకాశమైనసహస్రార। పుండరీకమందునాదుబుద్ధినిల్పజేయుమయ్య॥ వేంకట॥౫॥ బిందునాదకళలుమూడు। దహరగగనమధ్యమందు । పొందజేసియమృతరసముగ్రోలిచిన్మయా । నందసౌఖ్యమనుభవింపజేసి జన్మమరణములను । పొందకుండనన్నుస్వానుభూతునిగనుజేయుమయ్య॥ వేంకట ॥౬॥ఇరువదొక్క-వేలయారునూర్లు। సంఖ్యజపమునిల్పి। ఇరువదైదుతత్వములనుయరుకమరఫులకా । మెరుగుచున్నబ్రహ్మమందువిశ్వమంతలయముజేసి । పరమపదముచేరుటకునుభవ్యవరములొసగుమయ్య ॥ వేంకట ॥౭॥ బ్రహ్మదండిబిళముదూరి । నిష్ప్రపంచదేశమున । ప్రకృతివికృతులనుహరించినిర్గుణుండనై । బ్రహ్మచర్యవ్రతముబూని । సాక్షిరూపమువధరించి । బ్రహ్మయజ్ఞమాచరింపబ్రహ్మసూత్రమియ్యవయ్య ॥ వేంకట॥౮॥ కుండలింద్రుపైకినెత్తిమండలత్రయంబునొక్క- । మండలంబుగానుజేసిఅండపిండబ్ర। హ్మాండములుమునిగియున్నక్షీరజలధిలోన యమృతభాండమందుదేవదారు।పండుదానమియ్యవయ్య॥ వేంకట ॥౯॥ మాతృభావమునుహరించి । పత్నిభావమందుజేర్చి । పితృభావమునుతనువహించిమించియూ । శత్రుభావమెల్లతనదుమిత్రులందుజేర్చినిల్పి । సత్రయాగమందునిన్నుసన్నుతింపజేయుమయ్య॥ వేంకట॥౧౦॥ తనదుసోదరినిగ్రహించిభార్యగర్భమందుజేర్చి । జననిగర్భమందునిల్చిధరకుదిగుచునూ । జననితోటిపొందచిత్తశాంతిలేకమరలలోక । మునజనింపకుండనాకు । మోక్షపదవియొసగుమయ్య ॥ వేంకట॥౧౧॥ తల్లిగర్భమందుపుట్టిమరలమోహితాత్ముడగుచు । తల్లితోడపొందు

చున్నధర్మ మెద్దియో । తల్లిభార్యనొక్కటైతెసుతునిజన్మ మెచటగలిగె । తెల్లముగనుదీనిభావమెల్ల నాకుదెల్పుమయ్య ॥ వేంకట ॥ ౧౨ ॥ మూడవస్థలకునుసాక్షినైముత్రికాలములనొక్క । యీడుగానునిరుపమానని ష్కళంకమై । చూడతరముగాకబట్టబయలుగానునిండియున్న । గూఢతేజమంమనన్నురూఢిగానుజేర్చుమయ్య ॥ వేంకట ॥ ౧౩॥ ద్వాదశాక్షరప్రయుక్తమంత్రపిండరూపునిగను । పాదుకొనగజేసిషోడశాక్షరీమహా। వేదమెరుగబోధజేసి । యెరుకనెల్లద్రోచినీప్రసాదలబ్ధునిగనుజేసి । సంతసంబుజేయుమయ్య ॥ వేంకట ॥ ౧౪ ॥ పంచదశివిచారమైనపరమలాభమమరజేసి । పంచకోశములనుసోకకుండజేయవే। పంచవహ్నికులసుధాబ్ధిచంద్రమాపరాపరేశ । చెంచురామదాసవరదసర్వలోకసుప్రసన్న॥ వేంకట నరశింహాగురువరా। విశ్వంభరశుభకర॥వేంకటనరశింహాగురువరా॥౧౫॥

యింకుస్తాని-జంఝూటిరాగం-ఆటతాళం.

శ్రీరామతారకమంత్రం। శివశక్తిమయమైనచిద్రూపయంత్రం॥భూరిప్రణవనాదబిందుకళలలోన । చేరిచైతన్యమైయుండుయీమంత్రం॥శ్రీరామ॥సప్తకోటిమహామంత్రంబులకుమహా । గుప్తమైశాంతమైయుండుయీమంత్రం ॥ శ్రీరామ ॥౨॥ ఆధారాతిసహస్రారపర్యంతము । శోధించువారికి । దొరుకుయీమంత్రం ॥శ్రీరామ॥ ౩ ॥ ఋగ్యజుస్సామాధర్వణవేదములకంటె । యోగ్యమైభోగ్యమైయుండుయీమంత్రం ॥శ్రీరామ॥౪॥ పృథివిజలాగ్నిపవనాంతరిక్షములకు । ఆదిదైవతయుతానైమెరయుయీమంత్రం॥శ్రీరామ ॥౫॥ స్వచ్ఛమైలోకాలోకములందువ్యాపించి।సచ్చిదానందమైవెలుగుయీమంత్రం॥శ్రీరామ॥౬॥ బ్రహ్మహత్యాదిమహాపాపములద్రుంచె।బ్రహ్మస్వరూపమైబరగుఈమంత్రం॥శ్రీరామ॥౭॥ తాపత్రయాగ్నినిశమియింపజేశేటి । ఆపోజ్యోతియుదానైయుండుయీమంత్రం॥శ్రీరామ॥౮॥ అష్టాంగయోగనిష్టాగరిష్టులకెల్ల । పుష్టియొసగెటియమృత। వృష్టియీమంత్రం ॥ శ్రీరామ ॥౯॥ సద్గురూపాస్తికి । సత్యస్వరూపమై । చిద్గగనమందుశోభిల్లుయీమంత్రం॥శ్రీరామ॥ ౧౦ ॥గంగాయమునసరస్వతినదులందుము । నింగిజపియించితేశుభముయీమంత్రం ॥ శ్రీరామ ॥౧౧॥ బ్రహ్మాండకోశముభేదించువారిని । బ్రహ్మరథముపైయెక్కించుయీమంత్రం ॥ శ్రీరామ॥౧౨॥ దక్షిణోత్తరపర్వతములనడుమనున్న। మోక్షలక్ష్మియుబలెక్కపలుకుయీమంత్రం॥ శీరామ॥ ౧౩॥ సత్యంజ్ఞానమనంతంబ్రహ్మయనెమా

ట । నిత్యమనుచుసంభాషించుయీమంత్రం ॥శ్రీరామ॥ ౧౪ ॥ సకలరోగంబులనిర్మూలమునుజేశె । అకలంకమైనఅవుషధముయీమంత్రం॥శ్రీరామ॥ ౧౫॥ సగుణనిర్గుణములుదానైగనుపట్టుచు। అగణితరూపమైయుండుయీమంత్రం॥శ్రీరామ॥౧౬॥ సృష్టిస్థితిప్రళయసమయమ్ములనుమహా । సృష్టముగాగనుపరచుయీమంత్రం॥శ్రీరామ॥౧౭॥ యేకమేవాద్వితీయంబ్రహ్మాయనెపదవి । వేకముగలిగితేఫలముయీమంత్రం ॥ శ్రీరామ ॥ ౧౮ ॥లక్ష్యార్థవాచ్యార్థములనెనయగనుఅంత ।లక్ష్యార్థభావమైయుండుయీమంత్రం॥శ్రీరామ॥ ౧౯॥ సర్వశబ్దంబులబలికించితుదకుయీ । సర్వశినదంబులనణచుయీమంత్రం ॥శ్రీరామ ॥౨౦॥ హేతుదృష్టాంతరహితంబై సనాతన । భూతస్వరూపమైయుండుయీమంత్ర॥శ్రీరామ॥౨౧॥ఆకాశాతీతమైయచలమైపూర్ణమై।యేకాంతదేశమైయుండుయీమంత్రం॥శ్రీరామ॥౨౨॥ యెరుకమరపులులేక । యోగమాయకుమించి । పరమాణువై ప్రకాశించుయీమంత్రం ॥ శ్రీరామ ॥ ౨౩ ॥ సకలతేజంబులగలిగించిపిదపయీ। సకలరూపంబులజెరచుయీమంత్రం॥శ్రీరామ ॥౨౪ ॥ తత్వమసియనెవాక్యార్థమెరిగిన। తత్వజ్ఞులకునిత్యవ్రతముయీమంత్రం॥ శ్రీరామ ॥౨౫॥ఇరువదియొక్క వేలారునూర్లసంఖ్య। సరణికన్ననుమహాజపముయీమంత్రం॥ రామ॥౨౬॥ అగామిసంచితప్రారబ్ధములుదొలిగె । యోగరాజత్వమొందించుయీమంత్రం ॥ శ్రీరామ॥ ౨౭॥ యేదిక్కు జూచినయేకవాక్యముతోడ । వాదించుచుండువైఖరితోయీమంత్రం ॥శ్రీ॥౨౮ ॥ మంత్రయంత్రతంత్ర।ప్రయోగములకెల్ల।మంత్రరాజంబై పెంపొందుయీమంత్రం॥శ్రీ॥౨౯॥ శక్తిపంచకమునకుజీవనంబై మహా।శక్తిస్వరూపమైయుండుయీమంత్రం॥శ్రీ॥ ౩౦ ॥ సర్వాంతరస్థమైనిర్మలాకారమై । సర్వసాక్షియుదానైనెగడుయీమంత్రం ॥ శ్రీరామ ॥౩౧॥ పంచాగ్ని వేంకటపరమగురురూపమై। చెంచురామకవినిరక్షించుమంత్రం ॥ శ్రీరామతారకమంత్రంశివశక్తిమయమైనచిన్మాత్రయంత్రం । శ్రీరామతారకమంత్రం॥౩౨॥

శ్రీరామనామమాహాత్మ్యము.

శ్రీమహాతత్వార్థబోధవిశేషమైనది రామనామం । సోమసూర్యాగ్నులనుమించిన । స్వప్రకాశము రామనామం ॥౧॥ మూడుగుణముల ప్రకృతివికృతికి । మూలకందము రామనామం । యేడుతత్వంబులకునానల ।వెలుగుచున్నది రామనామం ॥౨॥ నాల్గుసాధనములువహించితె । నడిచితె

లువునురామనామం । వెల్గులోపలవెల్గుతానై । వెలుగుచున్నదిరామనామం ॥౩॥ మూడుమూర్తులజన్మభూమికి । మూలదైవమురామనామం । యేడువ్యసనములనుహరించెటి । యోగసూత్రమురామనామం ॥౪॥ సకలలోకంబులభరించెటి । సత్యరూపమురామనామం । ప్రకటయోగీంద్రులకునైనను । పరమగోప్యమురామనామం ॥౫॥ నాదబిందుకళామయంబగు । వేదమంత్రమురామనామం । వాదభేదంబులనువొలగిన । వారిభోగమురామనామం ॥౬॥ జ్ఞానదృష్టినిజూడగలిగితె । మానినియ్యమురామనామం । లోనవెలుపలనిండియుండెటి । జ్ఞానదీపమురామనామం ॥౭॥ నిరుపమానమునిర్విశేషము । నిష్కళంకమురామనామం । పరమకల్యాణప్రదంబగు । ప్రణవనాదమురామనామం ॥౮॥ చూపునిల్పిభజించువారికి । సుఖమునొసగునురామనామం । చూపుమనసునుఒకటిజేసితె । శుభకరంబగురామనామం ॥౯॥ పంచవింశతితత్వములకును । మించియున్నదిరామనామం । పంచదశమంత్రాక్షరములకు । ప్రాణకరణమురామనామం ॥౧౦॥ కోటికమలజయజ్ఞఫలముకు । సాటియైనదిరామనామం । మాటమరచినదూరదశికి । మంత్రయోగమురామనామం ॥౧౧॥ రెండునొక్కటిజేయువారికి । నిండియున్నదిరామనామం । పండువెన్నెలకాంతిగలిగిన । బ్రహ్మనాళమురామనామం ॥౧౨॥ అన్నిరూపంబులునుదానైయాడుచున్నదిరామనామం। అన్నిరూపంబునుదనలో । నణచుకున్నదిరామనామం ౧౩॥ పాపమనియెడుమేఘమునకుప్రళయవాయువురామనామం । పాపనడుమనుమెరయుచుండెటి । దీపరాజమురామనామం ॥ ౧౪ ॥ కర్మయోగములెన్నిసలిపిన । కానరానిదిరామనామం । నిర్మలాత్మజ్ఞులకునెప్పుడు। ధర్మమైనదిరామనామం ॥౧౫॥ సోహమనుమంత్రార్థమెపిదులవిదేహముక్తియురామనామం । దేహవాసనవదలితేఘన । దివ్యదృష్టియురామనామం ॥౧౬॥ నిదురలోపలనిదురదెలసితె । నిజమునెలువునురామనామం । పదిలముగసాధించువారికి ।పరమపదమగురామనామం ॥౧౭॥జన్మదుఃఖాబ్ధినితరింపగ । జేయుచున్నదిరామనామం । చిన్మయాత్మలకెల్లకాలము । తన్మయముశ్రీరామనామం ॥౧౮॥ అష్టదళములకమలమందున । నమరియున్నదిరామనామం, అష్టదేహాంతరములందున । నంటకున్నదిరామనామం ౧౯॥ యేకమైనిరవధికనిరుపమ । లోకమైనదిరామనామం । శోకమోహవినాశకరమై । జూచుచున్నదిరామనామం ॥౨౦॥ యేడుప్రాకారముల

కావలవెలుగుచున్నది రామనామం । మేడుశక్తులగెలిచితెతన । తోడబలుక్కను రామనామం ॥౨౧॥ సర్వశబ్దంబులును దానై । సాక్షియైనది రామనామం । నిర్వికారము శుద్ధతత్త్వము । నిర్మలము శ్రీరామనామం ॥౨౨॥ మూడుకాలములందు బోలయని ముఖ్యబింబము రామనామం । మూడునదులను దాటువారికి । మోక్షలక్ష్మియు రామనామం ॥౨౩॥ మేరుచక్రాంతరమునందున । మెరయుచున్నది రామనామం । కారణాచార్యనికతంబున । గానవొచ్చును రామనామం ॥౨౪॥ అమృతపానము జేయుసురలకు । నచలమైనది రామనామం । అమృతవర్షము గురియుచుండెటి అభ్రమే శ్రీరామనామం ॥౨౫॥ ధారణాయోగీంద్రులకు సుని । ధానమైనది రామనామం । ఘోరరోగవనంబులకును కుఠారమే శ్రీరామనామం ॥౨౬॥ ఆదిశేషుని నిదుర లేపితె । బోధజేసును రామనామం । ఆదిమూలప్రకృతిగతికిన । నాదియైనది రామనామం ॥౨౭॥ తత్త్వమసివాక్యార్థమనియెడి । తత్త్వమే శ్రీరామనామం । సాత్త్వికాదిగుణంబులకు నిస్సంగమైనది రామనామం ॥౨౮॥ అజపగాయత్రి నిరచించిన । ఆదిబీజము రామనామం । భువనపరులకునెల్లకాలము । బ్రహ్మయజ్ఞము రామనామం ॥౨౯॥ దేశమును కాలమును పొందని । దివ్యతేజము రామనామం । ఆశలను సర్వములద్రుంచెటి । యీశ్వరుడు శ్రీరామనామం ॥౩౦॥ తారకబ్రహ్మను భవులను । జేరియుండును రామనామం । దారిదప్పక మ్రొక్కి కొలచితె । దర్శనంబగు రామనామం ॥౩౧॥ యెరుకమరపుల నెరిగియుండెటి । యెరుకయే శ్రీరామనామం । గరుడగమనాదులకునైనన । గమ్యమైనది రామనామం ॥౩౨॥ ముక్తికామామణికి నెప్పుడు । ముదమొసంగును రామనామం । భక్తవరులకు క్షేమకరమై । ప్రబలుచున్నది రామనామం ॥౩౩॥ కామరాగాదులకునంటని । ధామమే శ్రీరామనామం । సోమసూత్రవిశంబులోపల । జ్యోతియే శ్రీరామనామం ॥౩౪॥ చిత్తశాంతిని గలుగజేసెటి । చిత్స్వరూపము రామనామం । సత్తుచిత్తుల రెంటినెనసెటి । స్వప్రకాశము రామనామం ॥౩౫॥ మహదహంకారాదిపరిగణ । సహితమైనది రామనామం । దహరగగనపథంబులోపల దర్శనము శ్రీరామనామం ॥౩౬॥ హృదయకమలజబిందువును పెం । పొందజేసును రామనామం । ముదముతో భ్రూయుగమునడుమను । మోగుచుండును రామనామం ॥౩౭॥ దశవిధములగు మండలములను । దాటియున్నది రామనామం । కుశలబుద్ధియు గలిగి దలచితె ।

కోర్కెదీర్చునురామనామం ॥౩౮॥ నిత్యమైపదియారుకళలతోనిలచియు
న్నదిరామనామం । సత్యలోకమునందుసుప్రస్థానమైనదిరామనామం ॥
౩౯॥ జన్మమృత్యుజరాదిహీనముకు । చందరత్నయురామనామం । తన్మ
యత్వమునొందువారికి । తత్పదముశ్రీరామనామం ॥౪౦॥ రజితగిరిప
తిపతికినెప్పుడు । రమ్యమైనదిరామనామం । స్వజనపాలనవిలాసములకు
ను । స్వామియేశ్రీరామనామం ॥౪౧॥ యోగమార్గము దాల్చినట్టిప్ర ।
యోగమేశ్రీరామనామం । ఆగమాంతవిచారసి[illegible] కాదినామమురా
మనామం ॥౪౨॥ నాల్గుదళములకమలమందున । వెల్గుచున్నదిరామనామం
నాల్గుఅక్షరనాదములుగా । నాటియున్నదిరామనామం ॥౪౩॥ క్షరముఅ
క్షరమునురచించిన గురునిరూపమురామనామం । కరణములమూటికినశ
క్యము । మెరుగుటకుశ్రీరామనామం ॥౪౪॥ పరమగోప్యముబ్రహ్మవాద
ము । భద్రచేతనమురామనామం । స్థిరముగనుబిందువునునిల్పితే । సిద్ధియొ
సగునురామనామం ॥౪౫॥ ఆరుదళములకమలమందున । సవరియున్నదిరా
మనామం । ఆరుఅక్షరనాదములుగానాడుచున్నదిరామనామం ॥౪౬॥ గ
ర్భనరకములన్నిబాపెటి । గానమేశ్రీరామనామం । భూభువాదికలో
కములకును । భూషణముశ్రీరామనామం ॥౪౭॥ వేదచోదితమైవెలిగెటి।
విశ్వరూపమురామనామం। వేదవాక్యప్రమాణములచేపొందుకున్నదిరామ
నామం ॥౪౮॥ పరమగురురూపంబుదానై ।బరగుచున్నదిరామనామం।ని
రతిశయబోధస్వరూపము । నిర్మలముశ్రీరామనామం॥౪౯॥ పదిదళంబుల
కమలమందున । కదలకున్నదిరామనామం । పదివిధములగు । నాదములు
గా । బలుకుచున్నదిరామనామం ॥౫౦॥ సప్తకోటిసుమంత్రములకును ।
గుప్తమైనదిరామనామం।సప్తజిహ్వునిమండలములోజ్ఞప్తియేశ్రీరామనా
మం॥ ౫౧ ॥ జ్యోతిరూపంబునువహించినసుప్రకాశమురామనామం। జా
తినీతులులేనిమానస । జపవిధానమురామనామం ॥౫౨॥ జ్ఞానయోగము
చేతజూచితె । గానవచ్చునురామనామం ॥ మానసానందమునుగలిగెటి।
మానమేశ్రీరామనామం ॥౫౩॥ విమలద్వాదశపత్రకమలమునెనశియున్నది
రామనామం॥ సమరసముగాపదియురెండక్షరములాయెనురామనామం ॥
౫౪॥ బిందుచలనములేనివారల । పొందియున్నదిరామనామం।బిందుమం
డలమధ్యగతమగుయిందురూపమురామనామం॥౫౫॥ ఘనసుషుమ్నానా
డియందునకాంతియేశ్రీరామనామం । అనిమిషత్వమునొందితేబ్రహ్మత్వ

మొసగును రామనామం ॥౫౬॥ మూడు దేహంబులను సోకని । మూల దేహ
ము రామనామం । వేదశాస్త్రాకారములకావల । వెలుగుచున్నది రామనా
మం ॥౫౭॥ బంధకంబులనెల్ల ద్రుంచెడి ప్రకటయోగము రామనామం । అం
ధులై యున్నట్టివారలకందరానిది రామనామం ॥౫౮॥ పదియునారుదళం
బులు గల । పద్మమే శ్రీ రామనామం । పదియునారుస్వరాక్షరములుగ
బలుకుచున్నది రామనామం ॥౫౯॥ దూరదృష్టియు లేనివారికి । దుర్లభము
శ్రీ రామనామం । నీరుపాలును వేర్పరించెడి నీతిదెలుపును రామనామం ॥
౬౦ ॥ లేశముడుగును దెలియువారికి । దాతయగు శ్రీ రామనామం ॥ ధాత
వ్రాసినవ్రాలుబడ ద్రెలెడి । దైవమే శ్రీ రామనామం ॥ ౬౧ ॥ వెండిబూసిన
గాసిగొల్పక । పొందియున్నది రామనామం । సందులేక సజాతిరూప
మునఁ బొందియున్నది రామనామం ॥౬౨॥ ఆదినాద్యంతములు లేక నఖండమై
నది రామనామం । ఆదిశక్తి శివాత్మశక్తియు । పాదసేవన రామనా
మం ॥౬౩॥ శాంభవీనిర్ధరించువారికి । సాధనము శ్రీ రామనామం । శం
భునేత్రము నెరచిచూచితె । శత్రునాశము రామనామం ॥౬౪॥ త్రిపుటిమ
ధ్యమునందు వెలిగెడి । దీప్తిమే శ్రీ రామనామం । పుసరిజిహ్వకు మం
దు బలికెడి । జననినాదము రామనామం ॥ ౬౫ ॥ కపటయోగము
చేతనెవరికి । గానరానిది రామనామం । జపతపోవ్రతయజ్ఞములచే । జె
ప్పరానిది రామనామం ॥ ౬౬ ॥ రెండుదళముల కమలమందున । నిండియు
న్నది రామనామం । రెండు అక్షరనాదములతో పండియున్నది రామనామం ॥
౬౭॥ మొదటిమంత్రము దెలియువారికి । ముక్తిమార్గము రామనామం । ప
దిలముగ పఠియించుమునులకు బ్రహ్మకర్మయు రామనామం ॥౬౮॥ అయిదు
ముఖములు గలుగు పక్షికి । అక్షరము శ్రీ రామనామం । అయిదు భూతంబు
లను గ్రమింగెడి । ఆకసము శ్రీ రామనామం ॥౬౯॥ మేను మనమును దురభి
మానము । లేనిదే శ్రీ రామనామం । మేను నేననియున్నవారికి । లేనివస్తు
వు రామనామం ॥౭౦॥ సర్వలోకాతీతమై శివసహితమైనది రామనామం ।
నిర్వికల్పమునిజానామృతనిత్యభోగము రామనామం ॥౭౧॥ ద్రష్టదర్శనదృ
శ్యజాలవి । రహితమే శ్రీ రామనామం । దృష్టికిని గోచరము గానిది దూర
దేశము రామనామం ॥౭౨॥ మండలత్రయమార్గమందున మరిగియున్నది రా
మనామం । కుండలిని భేదించి చూచితె పండువెన్నెల రామనామం ॥౭౩॥ గా
లిమనసును దూలజేసెడి । ఘనునితపమే రామనామం । సీలితో పదమధ్య

మంటున । నెగడియున్నది రామనామం ॥౭౪॥ సద్భావముచేతగొలిచితే యమృతమొసగును రామనామం । అమృతనాదమునాలకించితే । అమిత సౌఖ్యము రామనామం ॥౭౫॥ ధరణికిసియాకాశవీధికి । దగిలియున్నది రామనామం । మరణమూర్ఛలబాపుచుండెటి । మంత్రయోగము రామనామం ౭౬॥ పరమతారకరాజయోగభ్రాజమానము రామనామం । చిరతరంబగు పూర్ణదృష్టికి । శిద్ధిమొసగును రామనామం ॥౭౭॥ ప్రకృతివికృతులరెంటి నంటని । బ్రహ్మమే శ్రీరామనామం । సుకృతదుష్కృతయోగములలో । సోకకున్నది రామనామం ॥౭౮॥ అచలమైయానందమైపరమాణువైనది రామనామం । అచలమానసమున భజించితే । యఖిలశుభములు రామనామం ౭౯॥ శివవిరించిహరీంద్రసునుసన్నిధదే శ్రీరామనామం । భవముదోషము కులముతెరుగుం । బగలులేనిది రామనామం ॥౮౦॥ తెలివిలోపల తెలివిగానై । తెలియుచున్నది రామనామం । వెలుగుచీకటిరెండులేకను వెలుగుచున్నది రామనామం ॥౮౧॥ సాంఖ్యయోగము బూనుటకు బల్ । సాధనము శ్రీరామనామం । సంఖ్యలేనిచరాచరంబుల । సాగజేసును రామనామం॥ ౮౨॥ ఆత్మతత్వమునుసల్పువారికి । ఆత్మయజ్ఞము రామనామం । ఆత్మజీవాత్ములును దానై । యుండుచున్నది రామనామం ॥౮౩॥ మూడవస్థలయుందునంటని । మోక్షపదవియె రామనామం । మూడుమార్గంబీజములుగా । మోగుచున్నది రామనామం ॥ ౮౪ ॥ఘనతరోంకారంబునందున । గానమొప్పును రామనామం । అనిమిషులుపానంబుచేశేటి । అమృతబిందువు రామనామం ॥౮౫॥ నారదాదిమునీంద్రులకు సంసారమైనది రామనామం । మారుతాత్మజుమనసులోపల । మరిగియున్నది రామనామం ॥౮౬॥ జన్మమరణంబులను పొందని । చదువు నేర్పును రామనామం । చిన్మయాంశై సృష్టికినిసుపిశేషమైనది రామనామం ॥౮౭॥ నరకమను చీకటికి సదమల । తరణిబింబము రామనామం । పరమగుహ్యము ధీప్రకాశము । బ్రహ్మవాదము రామనామం ॥౮౮॥ విష్ణులోకము శైవలోకము । ఇంద్రలోకము రామనామం । విష్ణుమాయను గెల్చువారికి విశదముగ శ్రీరామనామం ॥౮౯॥ నిర్గుణంబగు చిన్మయాధికి । నిశ్చలము శ్రీరామనామం । దుర్గుణంబులద్రుంచివైచెటి । తుర్యరూపము రామనామం ॥౯౦॥ నిత్యముక్తికి నిత్యభక్తికి । సత్యవచనము రామనామం । సత్యవాక్యధురీణులకు సంసర్గదే శ్రీరామనామం । ౯౧॥ సోహమనెమంత్రార్థవిదులకు । సోమపానము రామనామం । మో

హానునులోభమును బెనగని వ్యూహమే శ్రీరామనామం ||౯౨|| గురునిపాదద్వయముతానై । మెరయుచున్నది రామనామం । పరమపదముకుమార్గమిచ్చేటి। చరమరూపము రామనామం ||౯౩|| వేయుదళములకమలమందున వెలుగుచున్నది రామనామం । మాయమాటలుబల్కువారికి । మార్గమియ్యదు రామనామం ||౯౪|| కుండలింద్రునిపడగెమీదను । పండియున్నది రామనామం। నిండుగా నిర్గుణసమాధికి పండు వెన్నెల రామనామం ||౯౫|| దృక్కుదృశ్యంబులకు మిక్కిలి । యెక్కువైనది రామనామం । ఒక్కనిమిషములోన మనమున । నిక్కజేసును రామనామం ||౯౬|| నిక్కుచుండెటి మనసువృత్తిని స్రుక్కజేసును రామనామం । వక్క అక్షరనాదమై పెంపెక్కయున్నది రామనామం ||౯౭|| ప్రతినిమిషము జపము జేసితె । పరమధర్మము రామనామం । అతులితంబై సర్వగతమై యాడుచున్నది రామనామం ||౯౮|| వాసనత్రయములను విడచిన వారిధనమే రామనామం । శ్రీసదాశివయోగపథముకు । ప్రసిద్ధియు రామనామం ||౯౯|| జ్ఞానశక్తికి ఆదిశక్తికి । మానమే శ్రీరామనామం । జ్ఞానభూములు యేడుగడచితె । మౌనదేశము రామనామం ||౧౦౦|| తానువచ్చిన దారి దెలిపెటి । జ్ఞానమే శ్రీరామనామం । తానుబోయ్యే మార్గ సరణిని జగపతించును రామనామం ||౧౦౧|| జీవభావము ఈశభావము । జెప్పుచున్నది రామనామం । జీవునికి యీశునికి నైక్యము । జెంద జేసును రామనామం ||౧౦౨|| ఆత్మమంత్రము ఆత్మయంత్రము ఆత్మతంత్రము రామనామం । ఆత్మభోగము ఆత్మయాగము । ఆత్మయోగము రామనామం ||౧౦౩|| నిర్వికల్పసమాధియోగము। నిర్విచారము రామనామం । సర్వమును వ్యాపించియున్నది। సత్యముగ శ్రీరామనామం ||౧౦౪|| క్షుద్రమంత్రజ్ఞులకు నెప్పుడు క్షోభకరమగు రామనామం । నిద్రజెందక తన్ను దెలసితె ముద్రభావము రామనామం ||౧౦౫|| వుపనిషత్సారాంశమునకు మహాత్మ్యము శ్రీరామనామం। జపతపస్స్వాధ్యాయములకును జన్మభూమియు రామనామం ||౧౦౬|| వుపనిషద్గోప్యంబుతానై చెప్పియున్నది రామనామం । విఫలులైకనుగొననివారికి। చపలచిత్తము రామనామం ||౧౦౭|| కులము మతము లేని బుధులకు కోర్కెలిచ్చును రామనామం । సలలితంబుగ ప్రణవరవమును । వెలయజేసును రామనామం ||౧౦౮|| బట్టబయలుగ భక్తులకుగను పట్టుచున్నది రామనామం। పట్టుగామై మౌనపరమమునులకు । బరగుచున్నది రామనామం ||౧౦౯|| సర్వ

మునుతనలోననుంచుక । నిర్వహించును రామనామం । సర్వజగములలోననుండియు । సంస్ఫురించును రామనామం ॥౧౧౦॥ దృశ్యమంతయు నశ్యమైనా । మూలదెప్పుడు రామనామం । విశ్వరూపమే విగ్రహముగా వెలసియుండును రామనామం ॥౧౧౧॥ కంటికిని మనసుకును గురిగా । గానరానిది రామనామం । మించి త్రిమూర్తులు లిఖించెటి మేటి దైవము రామనామం ॥౧౧౨॥ కంటిపాపను మెనసి మెరశేటి ఘనగురుండె రామనామం । తుంటవిల్తుని భయము బాపెటి । మింటచంద్రుడు రామనామం ॥౧౧౩॥ ద్వాదశాక్షరి షోడశాక్షరి । బోధజేసును రామనామం । వేదములనాల్గింటికిని తను పాదుకున్నది రామనామం ॥౧౧౪॥ పంచదశిమంత్రప్రభావము । మించియున్నది రామనామం । సంచితప్రారబ్ధములను పసంహరించు రామనామం ॥౧౧౫॥ బయలులో పలబయలు తానై ప్రకటమైనది రామనామం । భయములన్నియు బాపుచుండెటి । బ్రహ్మమే శ్రీరామనామం ॥౧౧౬॥ చక్రతీర్థములోన వెలిగెటి । చంద్రబింబము రామనామం । వక్రములమూడింటి బాపెటి సుక్రమము శ్రీరామనామం॥౧౧౭॥ అమృతకుంభము మీదనాడెటి హంసమే శ్రీరామనామం। అమృతనాడిమధ్యమందున । నమరియున్నది రామనామం॥౧౧౮॥ బీజమును మూలమును లేనిసుభూజమే శ్రీరామనామం। రాజయోగసుధాబ్ధిగతమగు రత్నరాజము రామనామం॥౧౧౯॥ పశ్చిమప్రాదేశమందున బరగుచున్నది రామనామం। నిశ్చలంబుగ కన్నుదెరచి తెనిజసమాధియు రామనామం॥౧౨౦॥ అండమును పిండమును రెంటిని నంటియుండదు రామనామం। దండిగా బ్రహ్మాండమంతయు నిండియున్నది రామనామం ॥౧౨౧॥ కార్యకారణములను మరచితె। స్థైర్యమొసగును రామనామం। ఆర్యసేవకులైనవారికి। నందియున్నది రామనామం॥౧౨౨॥ సుషుప్తి జాగ్రత స్వప్నము ఘటాల జూచుచుండును రామనామం । జ్ఞప్తి గారచినవారిమనసుకు వ్యాప్తమైనది రామనామం ॥౧౨౩॥ నేనునీవును లేని నిర్గుణమైన మే శ్రీరామనామం । జ్ఞానమజ్ఞానములు రెండును । లేనిదే శ్రీరామనామం॥౧౨౪॥ యెన్నికల్పంబులు నసించిన। యేకరూపము రామనామం। సన్నుతించను తరము గాదది యెన్నటికి శ్రీరామనామం ॥౧౨౫॥ స్వచ్ఛమగు వాచామగోచర । స్వప్రకాశము రామనామం।నిశ్చలంబై నిభరావంబై నిలచియున్నది రామనామం॥౧౨౬ కర్మనేత్రద్వయము చేతను కానరానిది రామనామం। మర్మమెరిగిన గురువశేణ్యుని । ధర్మమే శ్రీరామనామం ॥౧౨౭॥ సకలదృశ్యంబులకు నెప్పుడు సాక్షి

మైనదిరామనామం । ఒకటైమైనానాస్వరూపములొందియున్నదిరామ నామం ॥ ౧౨౮ ॥ చీకటిని వెల్తురును రెంటిని । జెందకున్నదిరామనామం। లోకధర్మములన్నివిడచితే । శ్రీకరంబగురామనామం ॥ ౧౨౯ ॥ నిరతశ యమునిరీహభావము । నిరుపమానమురామనామం । పరమపూరుషతత్వ మయామై । బరగుచున్నదిరామనామం ॥౧౩౦॥ యిట్టిదనివర్ణించుటకుగు రి । యవరుమెరుగరురామనామం । గుట్టుదెలసినదేశకులకేగురుతుపడు శ్రీరామనామం ॥ ౧౩౧॥ శ్రీమహావాక్యార్థవేత్తలనీమమే శ్రీరామనామం వ్యోమమార్గముమీరితెసంయోగభావమురామనామం ॥౧౩౨॥ వేయుదళ ములకమలసారము । మేయుచున్నదిరామనామం । శ్రీయుతంబగుశక్తివి ద్యకుకాయమే శ్రీరామనామం ॥౧౩౩॥ గంగయమునసరస్వతీనదులంగను లుగా రామనామం।లింగదేహములోననిల్పుచుపొంగుచున్నదిరామనామం॥ ౧౩౪॥ అంగమును లింగమునుగల్పినయపుడెబలుక్రనురామనామం । సంగ రహితవిచారమైనసత్సంగమైనది । రామనామం ॥౧౩౫॥ తోడబుట్టినదాని పొందెటి । జాడదెలుపునురామనామం । మూడుదీక్షలబొందితెసం । మోదమొసగునురామనామం ॥౧౩౬॥ తడియులేనిసుపాదతీర్థము । వ డయజేయునురామనామం । పొడియులేనిప్రసాదమొసగెటిపూర్ణతత్వ మురామనామం ॥౧౩౭ ॥ దుష్ప్రపంచములన్నిబాపెటి । తుర్యరూపము రామనామం।నిష్ప్రపంచమునిర్మమత్వము।నిత్యశుద్ధమురామనామం॥౧౩౮॥ సప్తసాగరములుతరించితెసాధ్యమగు శ్రీరామనామం । గుప్తమగునవ్య క్తతత్వాద్వ్యక్తమైనదిరామనామం॥౧౩౯॥ సృష్టికినిపూర్వంబునొక్కటైజూ చుచున్నదిరామనామం ।సృష్టిగలిగినపిదపరెండై।సృష్టమైనదిరామనామం ౧౪౦॥ అంతరింద్రియములకునైనను । అ. తుదెలియదురామనామం। అం తరింద్రియనిగ్రహులకే యమరుచున్నదిరామనామం ॥ ౧౪౧॥ మాతృసం సర్గయును నెరింగినమార్గమే శ్రీరామనామం । మాతృభార్యాక్రమమునొ క్కటైమరిగయున్నదిరామనామం ॥ ౧౪౨ ॥ అప్రమేయంబైనచిద్బ్రం । హ్మాండకోశమురామనామం । అప్రతర్క్యంబైనమహదానందరూపము రామనామం ॥ ౧౪౩ ॥ పంచవిధసంస్కారభ్రమలను । బాపుచుండును రామనామం । పంచకోశంబులనువిడచితే । బ్రహ్మనిష్టయురామనామం॥ ౧౪౪ ॥ పంచభూతంబులకులంకెలు । ద్రెంచివైచునురామనామం । పం చయజ్ఞాతీతదృఙ్మయబ్రంహ్మమే శ్రీరామనామం ॥ ౧౪౫ ॥ సచ్చిదానంద

స్వరూపముసత్యలోకము రామనామం । యిచ్ఛలేనిమహాత్ములకుజగదేక దీపము రామనామం ॥ ౧౪౬ ॥ సర్వశూన్యమునప్రమేయము । నిర్వినోదము రామనామం । సర్వతోముఖమైజగంబుకుసాక్షియైనది రామనామం ॥ ౧౪౭ ॥ కారణముదృష్టాంతమును పాడగానరానిది రామనామం । కోరువారికిగురునిజేరితే । కోర్కెదీర్చును రామనామం ॥ ౧౪౮ ॥ పంచపావక వేంకటార్యునిపాదయుగళము రామనామం । చెంచురామకవీంద్రునికికరుణించుచున్నది రామనామం ॥ ౧౪౯ ॥ యీమహాశ్రీదివ్యనామమునెవరుచదివిన రామనామం । సోమసూర్యాగ్నులనుమించినగ్రామమిచ్చును రామనామం ॥ ౧౫౦ ॥ సకలశుభములుసకలసుఖములుసత్కరించును రామనామం । సకలఐశ్వర్యములొసంగునుసంతతముశ్రీ రామనామం॥ శ్రీగురుచరణారవిందార్పణమస్తు ॥ ౧౫౧ ॥

యిందుస్తానికాపిరాగము.

రామునిపూజించరానిరతము । రామునిపూజించరా। కామక్రోధాదివైరి । గణములసంహరించి । నీమానసంబులోన । నిర్విధ్యానంబుజేసి ॥ రాముని ॥ ౧ ॥ అంతర్లక్ష్యములోన । ఆనందమునజెంది । శాంతశమదమాది । సద్గుణములుగల్గి ॥ రాముని ॥ ౨ ॥ మనసుమారుతములమార్గమొకటిగజేసి । ఘనమైనసుషుమ్నాంతర్గతుడైవిలసిల్లుచున్న ॥ రాముని ॥ ౩ ॥ తత్వమస్యాదిమహాతత్వార్థమెరిగిశుద్ధ । సత్వంబుధరియించి । సర్వాత్ముడైనయాత్మ ॥ రాముని ॥ ౪ ॥ నేత్రద్వయముమూసి । నేర్పుగాదివ్యజ్ఞాన । నేత్రముచేతగాంచి । నిత్యప్రసన్నుడైన ॥ రాముని ॥ ౫ ॥ మూడుదేహంబులకు । మూలకందముతానై । యేడుచక్రములనడుమ। వెలుగుచునున్నయాత్మ ॥ రాముని ॥ ౬ ॥ యోగమాయనుగూడి । యేకాంగవీరుడగుచు । నాగేంద్రతల్పమందు । నాట్యమాడుచునున్న ॥ రాముని ॥ ౭ ॥ గంగాదినదులుమూడు । సంగమమైనచోట। శృంగాటకంబునందు । శోభిల్లుచున్నయాత్మ ॥ రాముని ॥ ౮ ॥ మింటచిత్తర్వులు। మెప్పుగావ్రాయుచుండె । కంటిపాపనుగూడి । ఘనుడైరాజిల్లుచున్న॥ రాముని ॥ ౯ ॥ శివకేశవాదినానాచిత్రకాశంబులను। భువనగణంబులను । బుట్టించుచున్నయాత్మ ॥ రాముని ॥ ౧౦ ॥ ఆద్యంతములులేకనచలుడై । పరిపూర్ణుడై । విద్యావిద్యాతిరిక్తవేద్యుడైమించినట్టి ॥ రాముని ॥ ౧౧ ॥ సప్తావరణంబులకు । సాక్షియైమహామాయా । గుప్తబ్రహ్మం

డసము । దీప్తుడై వెలసిన ॥ రాముని ॥ ౧౨ ॥ యరుకమ్మరవులనెరిగే । యరుకకుమించినట్టి । పరమబ్రహ్మంబుతానై । భాసిల్లుచున్నయాత్మ ॥ రాముని ॥ ౧౩ ॥ పంచకోశంబులకు । ప్రభువైనిరంతరము । పంచాగ్ని వేంకట । పరమగురురూపుడైన ॥ రాముని ॥ ౧౪ ॥ జగతిలో వెల్లాల । చెంచురామకవిని । సుగుణవంతునిజేసి । సుఖిమై మెరయుచునున్న । రాముని పూజించరా । నిరతము । రామునిపూజించరా ॥ ౧౫ ॥

శ్రీపంచాగ్ని వేంకటగురుస్వామినేనమః.

బలహంసరాగము । ఆదితాళము.

శ్రీమనోహరము । రామనామము । జీవానీవుధ్యానించరా ॥ సామరస్యపరాయణమహత్త్వమూ । సకలమానులకు । పెన్నిధానమురా శ్రీ ॥ ౧ ॥ నిత్యజీవనము । రామనామము । నిజరామృతము । రామనామము । సత్యజ్ఞానవిలాసప్రకాశము । సర్వపాపమేఘ । జంఝూనిలంబురా ॥ శ్రీ ॥ ౨ ॥ పరమపావనము రామనామము । బ్రహ్మరుద్రులకు పరంధామము । నిరుపమానచిదానందసౌఖ్యము । నిర్మలాత్ములకునిత్యాధారంబురా ॥ శ్రీ ॥ ౩ ॥ ధీవిలక్షణము రామనామము దేశకాలనియమాభావభావము । జీవన్ముక్తికళాసిద్ధియోగము । జీవేశ్వరులకుమూలమంత్రంబురా ॥ శ్రీ ॥ ౪ ॥ భవనివారకము । రామనామము । బ్రహ్మయజ్ఞపరాయణవిచారము । శివజీవైక్యసమాధిస్వరూపము । చిన్మయాత్ములకువేదసారంబురా ॥ శ్రీ ॥ ౫ ॥ సర్వకారణము । రామనామము । సకలమంత్రములకుమూలకందము । నిర్వికారికమునిర్విశేషము । నిజభక్తులకెల్లమహాభోగమురా ॥ శ్రీ ॥ ౬ ॥ కల్యాణప్రదమురామనామము । కామక్రోధలోభమోహనాశము । బాల్యవృద్ధవయోధర్మరహితము । బంధమోక్షములకుమూలతంత్రమురా ॥ శ్రీ ॥ ౭ ॥ సతతతారకము । రామనామము । సకలలోకములకుసత్తామాత్రము । చతుర్వేదసారార్థవిశేషము । చపలచిత్తులకుదుర్లభత్వమురా ॥ శ్రీ ॥ ౮ ॥ హంసరూపకము । రామనామము । అమృతసిద్ధులకునాదిభూతము । హింసయెన్నటికిలేనిదేశము । హంసమాత్రులకునమితలాభంబురా ॥ శ్రీ ॥ ౯ ॥ యేకరూపకము రామనామము । యోగమాయాదేవీసహితాకారమూ । ఆకాశాదిపంచభూతాతీతము । అచలమానసులకునిత్యశోభనమురా ॥ శ్రీ ॥ ౧౦ ॥ దహరసంగతము । రామనామము । ధర్మశాస్త్రములకునధిష్ఠాన

ము । మహావాక్యతర్కశాస్త్రసారము । మానసియ్యులకుమహాగోప్యమురా ॥ శ్రీ ॥ ౧౧॥ వాంఛితార్థదము । రామనామము । వాదభేదరహితదివ్యగాత్రము. చెందురామకవిస్రసౌభాగ్యము । పంచాగ్నుల వేంకటార్యతేజంబురా ॥ శ్రీమనోహరము । రామనామము । జీవానీవ్రుం ధ్యానించరా ॥ ౧౨ ॥

పూర్ణషడ్జమురాగం.

రూపకతాళం.

శ్రీరామనామమంత్రశిద్ధినొందరా । జీవా । శ్రీరామనామమంత్రశిద్ధినొందరా॥క్ష్యారరాగశాస్త్రవ్రలను । సూల్చిచిత్తము । పదిలపరచి ॥ శ్రీరామ ॥ ౧ ॥ కాలమును । దేశమును । కామమునువిడచి । నీలతోయదమధ్యమందు । నిశ్చలముగమనసుజేర్చి ॥ శ్రీ ॥ ౨ ॥ తామసము । రాజసము । దైన్యమునువదలి । సోమసూర్యమండలములస్వప్రకాశములోకటిజేశి॥ శ్రీ ॥ ౩ ॥ నీమతము । నీవ్రతము । సంతతముగాదూ । భూమిసలిలములు మొదలగు । భూతపంచకమునుతరించి ॥ శ్రీ ॥ ౪ ॥ శాంతమునమానమునుదాంతమునుబూని । అంతరంగమునందుపరము । హంసరూపమువధరించియు ॥ శ్రీ ॥ ౫ ॥ వ్యాకులముపాపము । శ్రీకరముగామూ । లోకములనుమరచిసత్యలోకమందుమరుకకలిగి॥ శ్రీ ॥ ౬ ॥ కాంచనము గేహమును । ఘనతరముగాదూ । పంచవంహ్ని వేంకటార్య । పాదపద్మములనుగొలచి ॥ శ్రీరామ ॥ ౭ ॥

యిందుస్తానిబ్యాకురాగం- ఆదితాళం.

రామనామమంత్రామృతపానము । రాజయోగముకుమూలమురా భూమితోయవైశ్వానరపవన । వ్యోమములకునాధారమురా । వ్యోమకేశబ్రహ్మేంద్రజనార్దన । సోమపానమైయొప్పునురా ॥ రామ ॥ ౧ ॥ యేడువిడచినాల్గింటినిగెలిచేటి । యోగివరులకారోగ్యమురా । మూడునదులను । దాటినవారికి । మూలబంధమునుద్రెంచునురా ॥ రామ ॥ ౨ ॥ నాల్గుసాధనములమరినవారికి । నానాజన్మవిరహితమురా । వెల్గులనెల్లను । వృద్ధినిజేశేటి । వేదవాక్యసారార్థమురా ॥ రామ ॥ ౩ ॥ ఆరుభూములనుగడచినవారికి । మనిశముపరమానందమురా । దూరదృష్టిచేనిలచినవారికి । దుఃఖజలధినింకించునురా ॥ రామ ॥ ౪ ॥ రెంటినొకటిగాజేసినవారికి । రేయుబగలులేకుండునురా । కంటికిమింటికిమీరినవా

రికి । కలుషసంఘములబాపునురా ॥ రామ ॥ ౫ ॥ పదిగుర్రములకుపదును
లునిల్పిన।పరమపురుషులకుభోగ్యమురా । పదియేనక్షరములుగురుతెరిగిన
పావనులకునూసులభమురా ॥ రామ ॥ ౬ ॥ యరుకమరపులను । యరిగి
నవారికి । యోగమార్గమునుజూపునురా । చరమార్ధములోమర్మముదె
లిశినశాంతులకెల్లనుసౌఖ్యమురా ॥ రామ॥ ౭ ॥ కులముమతమువర్జించి
నవారికి । కుశలబుద్ధిగల్గించునురా ॥ లలితప్రణవనాదానుమోదుల్లగు।ల
క్షణులకుసౌభాగ్యమురా ॥ రామ ॥ ౮ ॥ పంచాగ్నులవేంకటగురుపద
ములు । గాంచినవారికి । దృశ్యమురా । చెంచురామకవివంశసాగరము।
సంరక్షణముజేసునురా ॥ రామ ॥ ౯ ॥

యింకుస్తానికాపిరాగం - ఆదితాళం .

రామునిశేవించవే । వోమనసా । రామునిశేవించవే । కామక్రో
ధాదుల । కడకుబారగజిమ్మిసోమసూర్యులనడుమనూ । శోధించియాత్మా
రాముని ॥ ౧ ॥ రెంటినొక్కటిజేశి । రేయుబగలుమూడో । కంటిచేతను
జూచుచూ । గగనంబుమీరి ॥ రాముని ॥ ౨ ॥ పైకికిందికివెగసె । పక్షిని
గట్టివేశి । యేకచిత్తముతోడను । యోగంబుబూని ॥ రాముని ॥ ౩ ॥
యిరువదినాలుగు । వీధులుగలిగిన । పురముపరిశీలింపుచూ । భోగీంద్రుడై
న ॥ రాముని ॥ ౪ ॥ఆరుసాగరముల । కావలనున్నట్టి । మేరుచక్రము
మీదనూ । మెరయుచునున్న ॥ రాముని ॥ ౫ ॥ అమృతనాడీరంధ్రమం
దుప్రవహింపుచున్న । అమృతపానముజేయుచూ । ఆనందమున ॥ రా
ముని ॥ ౬ ॥ మూడునదులనడుమ । ముక్తికాంతనుగదశి । గాఢాలింగన
ముజేయుచూ । కారణగురుడౌ ॥ రాముని ॥ ౭ ॥ జన్మమరణములులేని ।
చదువుప్రారంభించి । చిన్మయత్వమునొందుచూ । శీఘ్రమేనీవూ ॥ రా
ముని ॥ ౮ ॥ భూమిసలిలాదిపంచ । భూతములనుగెల్చి । సామరస్యపా
రీణుడై । సర్వాత్ముడైన ॥ రాముని ॥ ౯ ॥ పంచాగ్నివేంకట । పరమగు
రునినమ్మి । చెంచురామకవీంద్రునీ । చిత్తేశుడైన ॥ రామునిశేవించవే
వోమనసారామునిశేవించవే ॥ ౧౦ ॥

యిందుస్తానిజంఝూటిరాగం - ఆటతాళం.

సౌభాగ్యమేరామనామం । సూరివరులకుమోక్ష । సుఖముయీ
నామం ॥ సౌ ॥ శోభితనిత్యనిరాభాసమై । యీభువనములకు । మూలమీ
నామం ॥ సౌ ॥ ౧ ॥ బ్రహ్మరుద్రేంద్రాదిసకలసురలకెల్ల । బ్రహ్మస్వరూ

పమై । బరగుయీనామం ॥ సౌ ॥ ౨॥ బిందునాదచిత్కళాతీతరూపమై।
యెందుజూచినగాని । వెలుగుయీనామం ॥ సౌ ॥ ౩ ॥అండపిండాండ
బ్రహ్మాండగోళములందు । నిండిపరిపూర్ణమై । యుండుయీనామం ॥
సౌ ॥ ౪ ॥ తత్వమస్యాదిమహావాక్యరూపమై। తత్వార్థసారమై।యుం
డుయీనామం ॥ సౌ ॥౫॥ అంతర్బహిర్మధ్యలక్ష్యార్థములుగల । శాం
తులైనవారిధనముయీనామం ॥ సౌ ॥ ౬॥ పరమహంసతత్వపారీణులై
నట్టి । పరమమునులకుపెన్నిధానమీనామం ॥ సౌ ॥౭ ॥ జాగ్రదాద్యవస్థ
లకుసాక్షిరూపమైవుగ్రకర్మంబులనణచుయీనామం ॥ సౌ ॥ ౮ ॥ ఆరుచ
క్రములకు । నాధారరూపమై । మేరుచక్రమునందు । మెరయుయీనా
మం ॥ ౯ ॥ ప్రకటపరాపర । ప్రకృతులకంటక । నకల. కతేజమైవెలుగు
యీనామం ॥ సౌ ॥ ౧౦ ॥ అమృతపానముచేతదనరినసురలకు । అమృ
తస్వరూపమైయుండుయీనామం ॥ సౌ ॥ ౧౧ ॥ జననపాలనవిలయ
వ్యాపారములుగల । ఘనమాయాలీలచేనెనయుయీనామం ।సౌ ॥౧౨ ॥
మూడుదైవములకు । మూలమైవెలశిల్లి । మూడువిడచినవారి। ముదముయీ
నామం ॥ సౌ ॥ ౧౩ ॥ వేదశాస్త్రములకు । నెరుగబడకమహా । బోధ
స్వరూపమైవెలయుయీనామం ॥ సౌ ॥ ౧౪ ॥ పంచాగ్నివేంకట। పరమ
గురురూపమై । చెంచురామకవినియేలుయీనామం ॥ సౌ ॥

జంఝూటిరాగం- ఆటతాళం.

రామబ్రహ్మానందరసముపానముజేశి । రంజిల్లుచుండరవోజీవా।
కామక్రోధాదులఖండించినీవాత్మారాముడవైయుండువోజీవా॥ రామ॥౧
యిరువదినాలుగు । వీధులుగలిగిన । పురముకన్నులజూడువోజీవా । పర
మహంసనుయెక్కిపరమబ్రహ్మానంద। గురికల్గిజపియించువోజీవా॥రామ॥
౨ ॥ పశ్చిమబిళములోపలనిదురజెందుచు । నిశ్చలముగనుండువోజీవా ।
ఆశ్చర్యకరమైనఅపరాప్రకృతియొక్క । దుశ్చేష్టలుడిగించువోజీవా ॥ రా
మ॥ ౩ ॥ రెంటినొక్కటిజేశి । రేయుంబగలుమూడో । కంటిచేతబూడు
వోజీవా । మింటికిపైనుండి । మెండుగామ్రోగెటి । ఘంటానాదమువిను
మువోజీవా ॥ రామ ॥ ౪ ॥పదియారుగుర్రముల । పశిడిరథముత్రోడు।
కదలకుండగబట్టువోజీవా । పదినూర్లచంద్రులభాశిల్లజేశెటి। సుదతినిగూ
డుమువోజీవా ॥ రామ ॥ ౫ ॥ అండపిండాండబ్రహ్మాండగోళకములునుం
డెటిపురిజూడువోజీవా ॥ పండువెన్నెలబయలునిండివెల్లుచున్నపుండరీ

కముజూడువో జీవా॥ రామ ॥ ౬ ॥ పంచాగ్ని వేంకట । పరమగురునాథుని । గాంచి సేవింపుమువో జీవా। చెంచు రామకవికి జీవనకరమని। యెంచి సుఖయించుమువో జీవా ॥ రామ ॥

కాంభోజిరాగము- ఆదితాళము.

రామమంత్రజపము జేయరా । గురుభక్తిగలిగి శ్రీ ॥ రామ ॥ వ్యోమవీథి దాటినీవు । మనసు నిశ్చలంబు జేసి । యరుకమరవులను మెరింగి। రాజయోగివై । సోహ సూర్యమండలములనొక్క మండలంబు జేసి । సోహమనే మానసపూజాక్రమంబు దెలిసియాత్మ । రామ ॥ ౧ ॥ ఆరువిధములైన పురములనుదహించి ధైర్యమునపదారుకళలు మించినట్టి పురములోనను వీరమోహినీస్వరూప మొందియున్న ముక్తికాంత । తీరు దెలిసి దాని పొందు । గోరి ప్రణవసౌధమందు ॥ రామ ॥ ౨॥ పశ్చిమప్రదేశమందు యున్న బిలములోన జొచ్చి । స్వచ్ఛమైన యమృతనదీప్రవాహమందునీ । యిచ్ఛదీర మునిగి మునిగి । వేదసామ మనుభవించి। గచ్చిదగ్నికుండమందు। బ్రహ్మయజ్ఞమొనరించి ॥ రామ ॥ ౩ ॥ ధరణిజలము నిప్పుగాలి । లేని చోట నిలచి నీవు । పరమశాంతమును ధరించి । నిర్మలుండవై । నిరుపమాన సహస్రారకమలపీఠమందు జేరి । యిరువదొక్క వేలయారునూర్ల సంఖ్యదప్పకుండ ॥ రామ ॥ ౪ ॥ పంచకోశములను డచి । నిష్ప్రపంచభావమున । ప్రకృతిగుణకదంబమెల్ల లయము జేసి శ్రీ । పంచవహ్ని వేంకటార్యపాదపద్మములనమ్మి । చెంచురామకవి నటంచు సంభ్రమించి సంతతంబు ॥ రామమంత్రజపము జేయరా ॥ ౫ ॥

అసావేరిరాగం॥ ఆటతాళం.

రామ బ్రహ్మతత్వము నెఱుగకున్నా । భూమిలో పలశిలలనెల్లను । బొంగడి తేవరమిచ్చునా ॥ రామ॥ ౧ ॥ మనసు బ్రహ్మమందు ననిల్పకున్నా కనులు మూసుకపలుకకున్నను కర్మమెల్లనుదొలగునా ॥ రామ ॥ ౨ ॥ అవ్యయానందమున జెందకున్నా। దివ్యనదులలో మునిగి తేయి । దేహవాసనబోవునా ॥ రామ ॥ ౩ ॥ యేకాంతసమాధియోగమబ్బకయున్నా నీకు చిత్తము వికలమైతే । లోకవాసనవిడుచునా ॥ రామ ॥ ౪ ॥ సకలము సు బ్రహ్మమనిదలచకున్నా । సకలధర్మంబులును గలిగితే । శాస్త్రవాసనవదలునా ॥ రామ ॥ ౫ ॥ జీవన్ముక్తిసౌఖ్యము గలుగకున్నా । యెవుపాయము చేతనైనా । యోగమాయను గులుచునా ॥ రామ ॥ ౬ ॥ అం

తలక్షత్యశిద్ధియునొందకున్నా । యంత్తగాలము తపముజేశిన । యరుకమరపులనెరుగునా ॥ రామ ॥ ౭ ॥గురుమంత్రంబునననుసంధింపకున్నా। పరుగులెత్తుచుభూమివిరిగితె । పరమపదముకుబోవునా ॥ రామ ॥ ౮ ॥ వేంకటార్యునిపదముగనకున్నా । శంఖచక్రాంకితములొందితె । చక్రతీర్థముదొరుకునా ॥ రామబ్రహ్మతత్వమునెరుగకున్నా ॥ ౯ ॥

కాపిరాగం- అటతాళం.

నీలోనభజయించరా । శ్రీరామునినీలోనేదర్శించరా । కాలత్రయమునందు । కడుభక్తితోమాయా । లీలలన్నియుమదిలో । లీనంబుగాజేశి ॥ నీలోన ॥ ఆశాపాశముద్ఛంచరా । సుషుమ్నాదేశాంతరంబునకేగరా । కాశీప్రయాగాది । ఘనతీర్థములమునిగి । గాశిజెందుటెకాని కైవల్యమునులేదు ॥ నీలోన ॥ ౨ ॥ సప్తావరణంబులనూ । దాటియుజీవన్ముక్తిసుఖముబొందరా । సప్తకోటిమంత్రజపములచేచపల। ప్రాప్తినొందుటేకాని । పరమపదమునులేదు ॥ నీలోన ॥ ౩ ॥ మతభేదములమానరా । చిదాకాశ । గతినిపరిశోధించరా । వ్రతములచేతను । మతినిశ్చలముజేశి । వెతలనొందుటెకాని । విజ్ఞానమునులేదు ॥ నీలోన॥ ౪ ॥ నీతావుగురుతెరగరా । దహరాకాశజ్యోతినిదర్శించరా । భూతలంబునబుట్టి పుణ్యపాపములచే । ఖ్యాతినొందుటేకానికడతేరగాలేవు ॥ నీలోన॥ ౫ పంచాక్షరంబులలోమర్మముదెలశి । పంచభ్రాంతులుమానరా । పంచాగ్నివేంకటపరమగురుబోధచే । చెంచురామకవివై । సర్వకాలమునీవు ॥ నీలోన ॥ ౬ ॥

శహానారాగం - అటతాళం.

శ్రీరామరామరామాయనేమంత్రంబు । చింతించవేమనసా। ఘోరదుర్వారసంసారసాగరమందు । దూరియీరీతిన।దుఃఖించనేలనే॥ శ్రీ॥ కంటిలోపలనున్నకారణగురుడేమి । కంటికిశుడనరాదా । మంటిపాలైపోవ్యేమానవదేహము । వెంటవచ్చుననే।విభ్రమంబేలనే॥శ్రీరామ॥ ౨ వేయుకళములకమల । వీధిలోనెలకొన్న । విష్ణునిగనరాదా । మాయావేషంబులుమరిమరిధరియించి । మాయాశక్తిచేత । మరణమొందగనేల॥ శ్రీరామ ॥ ౩ ॥ లలితప్రణవనాదమాలకించుట సర్వలక్షణమనరాదా । మలమూత్రములగుంట్ట । మరిగికాముకుడవై । చలనచిత్తముగలిగి । చరియింపగానేల ॥ శ్రీరామ ॥ ౪ ॥ పశ్చిమదేశమునబంగారుమేడలో।పణ

తినిగనరాదా । ఆశ్చర్యకరమైనయఖిలదేవతలను । నిశ్చయమనినమ్మినీల్గిపోవగనేల ॥ శ్రీరామ ॥ ౫ ॥ సచ్చిదానందపదవినిబొందేమార్గము । సాధించికనరాదా । పచ్చిమాంసపుముద్దల్ పణతులపాలిండ్లు । హెచ్చైనసుఖమనియేలరమించేవు ॥ శ్రీరామ ॥ ౬ ॥ పంచాగ్ని వేంకటపరమగురునిపాద । పద్మముగనరాదా । చెంచురామకవిశేఖరుండననని । కించిజ్జ్ఞస్వముచేతక్రీడించనేలనే ॥ శ్రీరామ ॥

సురటరాగం - అటతాళం.

పరమామృతమూ । జీవావినుమూ । బాగాపానముజేయుమూ। బహుగోప్యము ॥ పరమామృతమూ। శిరులుయశంబుబలంబుగలుగగజేయు శ్రీరామనామామృతంబనవరతంబు శ్రీరామనామామృతం । బమోఘంబు। నరశినిర్మలమానసంబునంతరంగమునందుమరువక । యరుకగలిగిజపించువారికెల్లపుడుకైవల్యసౌఖ్యము ॥ పరమా ॥ ౧ ॥ శ్రీగౌరీభారతీవరులకలిగించిన శ్రీరామనామామృతం। బఖండము శ్రీరామనామామృతం। బారూఢిగ । నాగమాంతవిచారమతులై । యచలదృష్టినిబూనినిరుపమ।యోగమందుననిలుచువారికి। నెల్లకాలముభోజ్యభోగము ॥ పరమా ॥ ౨ ॥ చిరకాలమునుఆయువృద్ధినొందించును । శ్రీరామనామామృతం । బాధారము శ్రీరామనామామృతం। బనివార్యము । పరమవైరాగ్యప్రబోధో । పరతులనుధరియించితనలో । పరమపదమునుగాంచువారికి। భవభయంబులకవుషధముయీ ॥ పరమా ॥ 3 ॥ శీతాంశుచండాంశుదహనులవెలిగించు । శ్రీరామనామామృతం । బస్తోకము శ్రీరామనామామృతం। బధ్యాస్మను । ఖ్యాతిగాపంచాగ్ని వేంకటశారణాచార్యునిపదంబులు । నీతితోపూజించువారికి । నిత్యశుభముసుధీప్రకాశము ॥ పరమా ॥ ౪ ॥ చెంచురామకవికిసంజీవ కారిణి శ్రీరామనామామృతం । బచింత్యము శ్రీరామనామామృతం । బంచితభక్తి । యుంచిసుజ్ఞానప్రసన్నము। హృదయగగనమునందుగలిగియు । పంచభూతంబులజయించిన । పరమమునులకుపెన్నిధానము । పరమా ॥ ౫ ॥

ఆరభిరాగం - రూపకతాళం.

శ్రీరామమంత్రంబుచిత్తమలరజపియించవే । క్షీరార్ణవమధ్యంబున చేరినీవుగంజిల్లుచు ॥ శ్రీ ॥ కలహంసతోగూడికమలంబులారింటెని । కలయంగనివేయుగేకుల । కమలంబులోగూరి ॥ శ్రీ ॥ ౧ ॥ చండాంశుతుహినాం

శుమండలములురెండుగలపి ।అండాండముపిండాండమునంబుజాండమును జూచుచు ॥ శ్రీ ॥ ౨ ॥ యిరువైయైదింటిపైవినువీధిలోనిలచి । పరిగెత్తేటి పదిరెక్కలపక్షినిబంధించినీవు ॥ శ్రీ ॥ ౩ ॥ పంచాగ్నివేంకటపరమగురుని ధ్యానింపుచు । చెంచురామకవిననియెడిచంచలంబుమానుముయిక॥ శ్రీ ॥

నారాయణిరాగం - అటతాళం.

పరమార్థమును దెలియరా । జీవా నీవు పరమార్థము ॥ పరమవైరాగ్యబోధోపరతులబొంది । ప్రణవనాదామృతరసముపానముజేసి । పరమహంసారోహకుడవై పరమపదమార్గంబు జూచుచు । పరమతారకరాజయోగభ్రాజమానమనంబుగలిగియు ॥ పర ॥ ౧ ॥ ఆధార చక్రమునందుగణనాథుని । కారునూరులహంస లర్పించినీయెందు । బాధకములగుప్రకృతిగుణముల । బాశిపృథివిని దాటి చిన్మయ । బోధచేపెంపొందినిరతము । పూర్ణదృష్టినిబూనినిరుపమ ॥ పరమ॥౨॥స్వాధిష్ఠానచక్రమందు పరమేష్టికి । సంతసంబుననారువేలహంసలనిచ్చి । సాధకంబున జేసిశాంభవి । సంతతముతాపత్రయముచే । వేసనొందకజలముదాటియు । విమలమనముననిరతిశయమగు ॥రప॥౨॥ మణిపూరకచక్రమందుమాధవునకు।గణియించిమరియారువేలహంసలనిచ్చి । గుణములనుమాడిటినొకటిగాగూర్చియగ్నిని దాటిక్రమముగ । ఫణిపతినిగదలించిప్రాణాపానములనిశ్చలముజేసి ॥ పర ॥ ౩ ॥ మరియునవాహతచక్రమునందున । మదనవైరికినారువేలహంసలనిచ్చి । పరమశాంతత్వమునువహించియు । పవనమునుతరియించినీలో । గురుతుతప్పకమండలాంతర । కుండలినిభేదించిచూచుచు॥ పర ॥ ౪ ॥ చిరతరంబైనవిశుద్ధకమలమునందు । జీవునకువేయుహంసలర్పించుచు । తరణిచంద్రులనంటిగగనముదాటినిర్మలమనసుచేతను । గురుతరంబగుబ్రహ్మనాడి । కోటరంబునదూరినిజముగ ॥ పర ॥ ౫ ॥ భావించియాజ్ఞాచక్రంబుననుండేటి । పరమాత్మునకువేయుహంసలర్పించుచు । చావుపుట్టుకలేనితపమునుసల్పియంతఃకరణదాటియు । ధీవిలక్షణమైవెలింగెటిదివ్యపదమునసంచరింపుచు ॥ పర ॥ ౬ ॥ వేయుదళములుగలకమలమునందున । వేంకటగురునకువేయుహంసలనిచ్చి । మాయతోనెనయకమహోన్నత । మండలత్రయమొకటిజేసియుమేయుపాధులులేకనిర్గుణ। యోగదృష్టియుగలిగినీలో ॥ పర ॥ ౭ ॥ చెంచురామకవిననెడిసోహంకార । జన్యమువదలిసమరసభావమునబొంది । పంచకోశంబులనువిలయము

పరచి । చిన్మయకోశమందున । పంచభూతాతీతపరమబ్రహ్మరూపము నపధరించిన ॥పరమ॥ ౮ ॥

యిందుస్తానిబ్యాకురాగం - ఆదితాళం .

గురుమంత్రంబునుజపముశేశినీ । కోకెఱలువిడువరవోజీవా । యరుకమరపులనుయరిగెడియరుకను । యెరిగియుండరావోజీవా । నిరతము శాంభవీముద్రనుబూనియునిదురమానరావోజీవా ॥ గురు ॥ ౧॥ నాదబిందుకళలైక్యమునొందె । నడితితెలియరావోజీవా । మేదినిమొదలగుభూతములైదిటి । మీదనిలువరావోజీవా॥ గురు ॥ ౨ ॥ అండపిండబ్రహ్మాండములుండెడటి । కుండలిగనరావోజీవా । పుండరీకమధ్యంబుననుండే । పాలతినిబొందరవోజీవా ॥ గురు ॥౩ ॥ పరమామృతసారంబుస్రవించెటి । భాండముగనరావోజీవా । బరువడియమృతముత్రివిధదీక్షలచే । పానముజేయరవోజీవా॥ గురు ॥౪॥ పంచాక్షరములస్థానమర్మముల । పరిశీలించరవోజీవా । పంచాగ్నులవేంకటగురునాధుని । బ్రస్తుతించరవోజీవా॥గురు॥ ౫॥ పంచపక్షులకుపలుకులునేర్పక । బంధనజేయరవోజీవా । చెంచురామకవిననెడియహంకృతి । జెందవలదురావోజీవా॥ గురు ॥౬॥

దర్బారురాగము- ఆదితాళము.

గురునిగనరా । గురుతుదెలసినీవుపరమ ॥ గురునిగనరా ॥ పరమహంసనుయెక్కి । పశ్చిమవీధికి । బరచియచ్చటనున్నబ్రహ్మమందిరము నపరమ ॥ గురుని ॥ ౧ ॥ వేయుదళములుగల । విమలకమలమునందు। యేయుపాధులులేక । వెలుగుచునున్నాడుపరమ ॥ గురుని ॥ ౨ ॥ కర్మయోగములన్ని । కడకుచారగజిమ్మి । నిర్మలమూర్తివై । నిర్గుణసమాధిలో పరమ ॥ గురుని ॥ ౩ ॥ ఆదిబీజామృతమునసుభవించుచుమాయా । వాదమెల్లనుమాని । వాసుదేవుండైనపరమ ॥ గురుని ॥ ౪ ॥ దక్షిణోత్తరగిరుల । దాటియుచక్రవాక । పక్షులరెంటిగల్పి । బ్రహ్మరంధ్రమునందుపరమ ॥ గురుని ॥ ౫ ॥ అండపిండాండబ్రహ్మాండములుండేటి । కుండలీస్థానంబుకుదురుగభేదించి పరమ ॥ గురుని ॥ ౬ ॥ పంచభూతంబులపాదులువదలించి । పంచాగ్నివేంకటబహ్మారూపకుడైనపరమ ॥ గురునిగనరా ౭ ॥ పంచదశాక్షరీభావముగురుతెరిగి । చెంచురామకవికిశాంతదాయకుడైనపరమ ॥ గురుని ॥ ౮ ॥

ఆహిరిరాగం - ఆదితాళం.

జ్ఞాననేత్రమునఁజూడుచిదాత్మునిమనసా । ఆనందమునొందుచు । నేనునీవనేభావమువిడుముమనసా । చిత్తోపరమంబును । బూనిసకలమునుబ్రహ్మమయంబని । పూర్ణశాంభవీముద్రనుబొందియు । లోనవెలుపలను।పరిపూర్ణంబై । లోకమెల్లవ్యాపించుచువెలిఁగెటి ॥ జ్ఞాన ॥ ౧॥ ఆరువిధములగుశాస్త్రవులనుగనిమనసా ।గురుమంత్రముచేతను।దూరమునను బంధించుక్రమంబునమనసా । ఆధారముమొదలగు । ఆరుకమలములమార్గమునను । పదియారుకళలతోనెనసినిలచి । పదినూరులదళములకమలమునందున । శారదేందురుచితోవిలశిల్లెటి ॥ జ్ఞాన ॥ ౨ ॥ ఖేదమోదములుసమముగనెంచుముమనసా । అభిమానమువిడచియు। వాదభేదములురెండునుమానుముమనసా । పరమాత్మునియెందు । నాదబిందుకళలైక్యముజేశియు । నాదిమాయలోబడివిలపించక । యాదినిరంజనుభ్రాంతినివదలియు వేదసారధారాసహితంబగు ॥ జ్ఞాన ॥ ౩ ॥ పంచవహ్నివేంకటగురుపదములుమనసా । శేవింపుచునిరతము । పరమరాజయోగంబునుబూనుముమనసా । సర్వంబునుమరచుచు । పంచభూతములు । పంచకోశములు । ప్రకృతిగుణములనిపరిశీలించియు । చెంచురామకవిసేవ్యమానమై । చంద్రసూర్యదహనాకృతిగలిగిన ॥ జ్ఞాననేత్రమునఁజూడుచిదాత్మునిమనసా ॥

కమాసురాగం - ఆదితాళం.

సామినిగనుగొనుమికజీవా । సతతమునుమరువక ॥ సామిని ॥ తామసాదిత్రిగుణంబులగెలచియు । దహరగగనమధ్యమునవెలింగెటి ॥ సామిని ౧ ॥ పూర్వమార్గమునదృష్టియునిలుపకగురునిదలచి । భూరివేగమునపశ్చిమవీధికిబరచి । సర్వజగములకుమూడుకాలములసాక్షియగుచుశోభిల్లెటిదేశిక ॥ సామిని ॥ ౨ ॥ ఆశలనెడుపాశంబులనన్నిటిగోశివేశి । ఆరువిధములగుశాస్త్రవులనువధజేశి । కేశవాదిత్రైమూర్తులహృదయా । కాశమందుగల్పించివెలింగెటి ॥ సామిని ॥ ౩ ॥ దేహధర్మములుసువ్రతములునిజసుఖముల్ గావూ । దేశకాలనియమంబులుజ్ఞానికిలేవూ । సోహమనెడుమంత్రాక్షరములలో । స్వప్రకాశుడైనిలచినసద్గురు ॥ సామిని ॥ ౪ ॥ పంచవహ్నివేంకటనరహరిరూపకుడైపరుడై । భక్తగణములకుశాశ్వితమోక్షప్రదుడై । చెంచురామకవికనవరతంబును । చిన్మయత్వమునపొందగజేశిన ॥ సామిని ॥౫॥

ధన్యాసిరాగం । ఆదితాళం.

వేదశాస్త్రములు విసుకక చదివియు । వాదముజేసియువ్రాలినగాని ॥ లేదులేదు కైవల్యమువానికిలేశమైనజీవా । భూదేవతలకుపూజలుజేయుచు। భూదానములును జేసినగాని । లేదులేదు కైవల్యమువానికిలేశమైనజీవా। ౨ ॥ సాధకుడై యష్టాంగయోగముల । బోధగల్గి పెంపొందినగాని । లేదులేదు కైవల్యమువానికిలేశమైనజీవా॥ ౩ ॥ఆరువిడచిపదినూరులవన్నెల। మేరుశిఖరమున మెలగినవానికి । చేరువగా కైవల్యముగలుగును । శిద్ధముగనుజీవా ॥ ౪ ॥ ధారుణిజలశుచిమారుతపురముల । దారుతెరిగివీక్షించినవానికి। చేరువగా కైవల్యముగలుగును । శిద్ధముగనుజీవా ॥ ౫ ॥ చేరికొలచిపరిశుద్ధిగ వేంకట। నారశింహగురినమ్మినవానికి। చేరువగా కైవల్యముగలుగును । శిద్ధముగనుజీవా ॥

శ్రీరంజనిరాగం - అటతాళం.

యెందుకుజీవా యీవ్రతజపములు ॥ యెందుకుజీవా । బిందువునిశ్చలమునొందియుండినమరి ॥ యెం ॥ ౧ ॥ సాక్షివినీవై సకలలోకములకుసాక్షివినీవై । మోక్షసాగరమున । మునిగియుండినమరి ॥ యెం ॥ ౨॥ మూటిని దాటి । ముందువెనకగని । మూటిని దాటి । పాటలగంధిని । పట్టిపొందినమరి ॥యెం ॥ ౩॥తన్మయమొంది ! దహరముశోధించి । తన్మయమొంది । చిన్మయమూర్తిని జెందియుండినమరి ॥యెం॥౪॥ శంకలుమాని । సమరసభావమున। శంకలుమాని। వెంకటదేశికుని ।వినుతిజేశినమరి॥ యెం॥

యిందుస్తానికమాసురాగం అటతాళం.

శోధించరానీవుజీవా । బోధించేగురువులపూజించుజీవా ॥ శోధించరానీవుజీవా । స్వాధిష్ఠానచిదాభాసత్వమొందక । సాధించిశాంభవీదృష్టిచేతనునీలో ॥ శో ॥ ౧ ॥ అమృతనాడీమార్గ మందునవసియించి । అమృతంబుశేవించి । అమరత్వమునబొంది ॥ శో ॥ ౨ ॥ మహదహంకారతన్మాత్రాశ్రితంబైన । దహరాకాశములోన । తన్మయమునజెంది ॥శో॥ ౩॥ నాదబిందుకళలకాదిమై వెలిగెటి । యాదిపరంజ్యోతినను దినమునునీలో ॥ శో॥ ౪ ॥ అండపిండాండబ్రహ్మాండములుండేటి । కుండలీస్థానమున ।పండువెన్నెల దాటి ॥శో॥ ౫ ॥రెంటినొక్కటిజేశి । రేయుంబగలుమూడో । కంటిచేతనీవు । గగనమునకుమీరి ॥ శో॥ ౬ ॥ ఆరుసాగరములకావలనున్నట్టి । క్షీరసాగరమందు ।చేరినిశ్చలమున ॥శో॥ ౭ ॥ తల్లినిబెంగ్లాడిధన్య

త్వమునబొందే । చల్లనిబోధచేశాంతత్వమునబొంది ॥శో॥ ౮ ॥ తోడబుట్టినదాని । తోటిరమించెటి । జాడదెలశిసర్వజాడ్యముల్వదలించి ॥శో॥ ౯ ॥ పంచాగ్నివేంకటపరమగురునాథుని । పంచనుబడిపరమ । పావనమూర్తివై ॥ శోధించరనీవుజీవా ॥ ౧౦ ॥ పంచభూతంబులపాదులువదలించి । చెంచురామకవివై సమరసమునబొంది ॥ శోధించరానీవుజీవా ॥

శ్రీరాగము - ఆదితాళం.

జీవుడేరా దేవుడునిజముగ । భావమందున పరిశీలించరా ॥ జీవుడేరా ॥ ౧ ॥ దేహమేరాదేవునిసదనము । సోహంభావముశోధనజేయరా ॥జీ॥ ౨ ॥ మానమేరా । మంత్రముయోగులకు । లోనవెలిలోనాలోకనజేయరా ॥జీ॥ ౩ ॥ శాంతమేరా । సకలసుగుణంబులు । చింతాపరంపరల । చిక్కుపడనేలరా ॥జీ॥ ౪ ॥ జ్ఞానమేరా । ధ్యానయోగమునీదు । మానసమెల్లబ్రహ్మమందుపొందించరా ॥ జీ ॥ ౫ ॥ శంకలేరా । సకలనరకంబులు । వేంకటార్యునివేదవాక్యంబురా ॥జీ॥ ౬ ॥

బ్యాకురాగం - రూపకతాళం.

మతములేలరా । జీవా । మతములేలరా । మతములన్నితుదకుమహా । మాయలోనేజేరురా । మతములేనిమర్మమునీ । మదిలోజూడరా । జీవామతములేలరా ॥ ౧ ॥ మూడువిధములైనచదువు । మోక్షపదవిగాదురా । మూడునొకటిజేశినీవు । మోదమొందరా ॥జీ॥ ౨ ॥ తత్వమసిమహావాక్య । తర్కముసాధించరా । సాత్వికాదిగుణత్రయమూ । సత్తుగాదురా ॥జీ॥ ౩ ॥ బ్రహ్మవిష్ణుశంకరులు । ప్రకృతిపురుషులవునురా । బ్రహ్మమందుమనసుజేర్చి । ప్రజ్వరిల్లరా ॥జీ॥ ౪ ॥ జాగ్రదాద్యవస్థలకుసాక్షివగుచునిల్వరా । నిగ్రహించియింద్రియములు । నియతిమాన్పరా॥జీ॥ ౫ ॥ పంచవహ్నివేంకటగురుపదములుపూజించరా । చెంచురామకవినటంచుజెప్పనేలరా ॥ జీవామతములేలరా ॥

తోడిపున్నాగరాగం - అటతాళం.

యెందుకుయీమోహమూ । జీవానీకూ । యెందుకుయీమోహమూ । సుందరీజనముల । జూచిభ్రమించకు । యెందెందుజూచినానేమిసౌఖ్యములేదు ॥యెం॥ ౧ ॥ తల్లిననుగనెనని । తల్లడమొందేవు । తల్లిగలిగినతల్లి । తల్లియగునేనీకు ॥యెం॥ ౨ ॥ చింత్తాలన్నియువిడచి । చిన్మయమూర్తివై యంతలక్ష్యములోననానందించగరాదా ॥యెం॥ ౩ ॥ తండ్రిననుగనెనని

తగబల్కి-మురిసేవు । తండ్రిగల్గినతండ్రితండ్రియగుసేనీకు ॥మెం॥ ౪ ॥ భక్తిజ్ఞానములేక । పాపస్త్రీలనుగూడి । శక్తిమాయచేత । చచ్చిపుట్టగనేల ॥మెం॥ ౫ ॥ పశ్చిమద్వారంబుపరిశోధింపుచుబుద్ధి । నిశ్చలముగజేశి। నిలచియుండగరాదా ॥మెం॥ ౬ ॥ బంధువుల్గలరని । ప్రకటించితెలిపేవుబంధులుగలబంధుల్ । బంధులగుసేనీకు ॥మెం॥ ౭ ॥ మూడుకనములుదాటి । ముమ్మూలకోనలో । మేడుకట్లభుజంగేంద్రునిగనరాదా ॥మెం ౮ ॥ దేవతాప్రార్థన । దివ్యతరమనిమేవు । దేవుడుగలసురలు । దైవములెల్లాను ॥మెం॥ ౯ ॥ శ్రీవేంకటార్యుని । చిత్ప్రకాశముచేత । దేవతలందరుతేజరిల్లిరినీకు ॥మెం॥ ౧౦ ॥ పంచదశాక్షరిభావముగురుతెరిగి । చెంచురామకవివై । శిద్ధినొందగరాదా ॥మెం॥

కాయపురం - ఆరభిరాగము - ఆదితాళము.

యింతవిభవముగలసంస్థానమూ । వర్ణించుటకుబ్రహ్మేంద్రముఖులకైనదుస్తరమూ ॥ అంతరాయంబులులేని । ఆరుప్రాకారములుగలిగి దిగంతతేజోమయమై ఘనగంగాయమునాసారస్వతులు । మంతుకెక్కి-ప్రవహించగనూ । సోమసూర్యాగ్నిమండలములుతేజరిల్లగనూ । వింతలుగమ్రోగుచున్న । వేణువీణానాదములువి । శ్రాంతమైబ్రహ్మాండమెల్ల । సంభ్రమమొందింపుచుండు ॥ యింత ॥ ౧ ॥ మెప్పుడెబ్బదిరెండు । వేలవీరభటులుగొలువ । ముప్పదిమూడుకోటుల । మూలబలమునగరిచుట్టూ । కప్పుకొనివిలశిల్లగనూ । లవణాదిజలధుల । గాధమైయొప్పుచుండగనూ । గొప్పలైవర్ధిల్లినట్టి । గోపురములిరువదినాల్గు । మెప్పుగాగనుపించిమూడు । మేడలతోమెరయుచుండు ॥యిం॥ ౨ ॥ యిరువదినల్గురుమంత్రు । లేర్పడిపరివేష్టింపగ । యిరువురునాయకులురాజ । వీధిమెందుసంతతంబు । యిరువదొక్క-వేలయారూ । నూరులమార్లుపరుగులెత్తుచున్నారు । యిరువదియేనుగలువదము । లెక్కి-ఘీంకారములుజేయ। అరువదినాలుగుఘనవా । ద్యంబులుచలగుచునుండు ॥యిం॥ ౩ ॥ ద్వారములుతొమ్మిదిగలిగిక । వాటములులేకదశమ । ద్వారముగనుపించకదు। ర్వారతేజోమయమైయుండు । నూరుకోట్లసూర్యప్రభలతో । రాజిల్లుచుండు । నూత్నరత్నకవాటంబుతో । ఆరుప్రాకారములచుట్టూ । ఆరుభూతములునెగడి । భూరివేగమునపాలు । పొందసంచరింపుచుండు॥యిం ౪ ॥ వేయునేత్రములువెలుగ । వేదవాణిగలిగిమహా । మాయతోగూడుక

యున్న । మానినిపట్టాపురాణి । నైయనేకరూపములతోనూ । పశ్చిమ
ద్వార । మందుయున్నమేడలోపలనూ । మాయావాదులకుమహా । మం
త్రయోగులకునైన । కాయముగనుపించకని । షాంతితోప్రబలుచున్నది॥
యుం॥ ౫ ॥ మూడువిధములైనట్టిగుణ । మూలననుసరించిమించి । మూ
డువర్ణంబులునుగలిగి । ముగ్గురుబ్రహ్మరాక్షసులు । మూడులోకంబు
లనుగెల్చి । పురమధ్యమందు । మూడురూపంబులనుదాల్చి । యేడుసముద్ర
ములలోన । నెల్లప్రొద్దుమునిగితేలి । మూడుమూర్తులనుమహామోహము
నొందించుచుండు ॥యుం॥ ౬ ॥ మూడురాజద్వారముల । ముందుగాకల
హంసయొకటిమూడువిధములైవాక్య ।ములుబల్కుచునున్నదియా।
రేడులోకంబులువినగానూ । ఆనందమున । రేయుబగలునొకరీతిగనూ।
మూడువయ్యారములుగలిగి । మోహినీకన్యకలుముగ్గురు । ఆడుచుపాడు
చుపురమ । ధ్యంబునదిరుగుచుందురు ॥యుం॥ ౭ ॥ లోపలిమందిరముచూ
డ । నోపలేరెవ్వారైనను । కాపురంబుజేశేరాజు । దాపుకుజేరం
గలేరు । శ్రీపతిశంకరులైనా । అష్టాంగయోగ । శిద్ధిగలుగువారలైనా।
తాపములుమూడులేని । స్థైర్యలక్ష్మిశింహాసనము । నోపిధనలక్ష్మినిగూడి
యెక్కెడైపెంపెక్కెనాడు॥ యుం॥౮॥తొమ్మిదిమేఘములుజలగియుమ్మగపు
రవీధియెందు।కమ్మకొనియమృతరసవ ।షణమ్ముగురియుచుండునిర। తమ్ము
గంభీరధ్వనులతో । ధర్మార్థకామని ।ధానదివ్యసస్యములతో।సమ్మతము
గప్రభునిజేరి ।శక్తులైడుగురుగొలిచి। యుమ్మహీజలదహనపవన ।వ్యోమము
లబుట్టింపుచుండు ॥యుం॥ ౯ ॥ నూటవక్కసైన్యమునకు । మేటియైననా
యకుడొక । బోటితోగూడుకమహానూటిగరాజద్వారంబు । దాటిరాజ్య
పీఠముననూ । అమృతాభిషేక । ధారనువర్షింపుచుండునూ । మూటి
మాటికేనిరెండు । కాటుకపక్షులుగదశి । తూటమిగలుగుచునగరిక । వాట
ముదెరుచుచునుండు ॥యుం॥ ౧౦ ॥ పురికిదక్షిణవీధికిబోయినవారలకెల్ల।
యెరుకయులేకుండుదేవ । యానమార్గమిదియెచూడ । మరియువామవీధి
యెందూ । జనువారలకు । మాటమఱవకనేయుండూ । విరివిగాపదితో
మ్మిదిగృహము । లేర్పడికాపురముజేశె । తరుణియునొక్కతెరాజు । దా
పుకుబోవుచునుండు ॥యుం॥ ౧౧ ॥ బీజముమూలములేక ।పెరుగుచున్నవృ
క్షముల । రాజితవనమధ్యమందు । రాజువేటలాడుచుండు । యీజగంబు
లోనచిత్రమూ । జెప్పంగవశమె । యోగమాయాదేవిసూత్రమూ । రాజ

దర్శనముకుబొమ్మ్యో । రాజవీధిబహుసూక్ష్మమై । తేజరిల్లుచునుమహారా
జయోగపథమైయుండు ॥యిం॥ ౧౨ ॥ముందుగాపట్టంపుదేవి । ముంగిటని
లచి ।పరమా । నందమొందసన్నుతించి । వందనంబుజేయువారి । కం
దరికిమార్గమిచ్చునూ । ఆదిలేనివారినందరినిదూరంబుజేయునూ । యిం
దుశేఖరుని మహావిష్ణువును పరమేష్టిని । యందమైనబొమ్మలుగనాడు
కొనుచునున్నది ॥ యిం ॥ ౧౩ ॥ సృష్టికిమూలపురుషుడైశోభిలుచు
న్నట్టిరాజు । అష్టభార్యామణులతోడ । నాశ్రయించిసంతతంబు ।
యిష్టమైనభోగములతోనూ । యెడతెగకసర్వో । త్కృష్టుడైరాజ్య
మేలుచునూ । శిష్టవరేణ్యులకెల్ల । శ్రీకరుండైసంతతముసం । తుష్ట
డైలోకంబుదివ్యదృష్టిచేజూచుచున్నాడు ॥యిం॥ ౧౪ ॥ యేడుగురురాజ
కన్యకలుమూడునాలుకలుగలిగి । మూడువిధములైనస్థాయి । తోడప్రభువు
సన్నిధిలో । పాడుచునాడుచునుందూరు । బ్రహ్మాండమైన । మేడ
యెంతుదిరుగుచుందురూ । మూడుబంధమ్ములనుగలిగి । మూడువస్త్రంబు
లుధరియించి । యేడుభూములుఫలించే । యోచనజేయుచున్నారు॥యిం॥
౧౫ ॥ రాత్రియుబగలునులేక । రాజునగరునిర్మలంబై । నేత్రములకుగా
నరాక । నిష్కళంకంబైయుండును । పుత్రవంతుడైనదొరనెనరూ । జగ
మందువంధ్యా । పుత్రులుగురుతెరుగలేరూ । సూత్రములేనట్టిదివ్యసుంద
రహారంబుప్రభువు । పాత్రముగధరియించి । పాలనజేయుచున్నాడు ॥
యిం॥ ౧౬ ॥ నాల్గుఅంతఃపురములందు । నాల్గువేషంబులనుదాల్చి ।
నాల్గుసుగుణములుగల్గి । నల్గురిదొరసుతులగూడి । నల్గురుసామంతవీరులూ
కాలత్రయమున ।గల్గియున్నవ్యాపారంబులూ । నాల్గుధర్మములుమరియు ।
నాల్గుఆశ్రమములుజేశి । నాల్గుఫలపురుషార్థములు।నటనలుయేర్పరచినా
రు ॥యిం॥ ౧౭ ॥ నగరికికావలియున్న । నాయకుల్ పదిఆయిదుగురిలో ।
మగటిమిగలవాడొక్కండు । మానవేంద్రునికిమాతామె । పగలురాత్రు
లునువారూ । పురమందుజేరి । బాణవిద్యనేర్చుచున్నాడూ । మృగపతి
వాహనమునెక్కి । పగతులజేరనీయకఖగపతియస్త్రంబుచేత । ఖండన
జేయుచున్నాడు ॥యిం॥ ౧౮ ॥రాజుదర్శనంబుజేశి । రాగలందులకునొ
క్క । తేజినెక్కివేగమునవెయ్యోజనములుబోవలయును।యీజగంబులో
ననెవరైనా । మహానియ్యులున్న । రాజయోగశిద్ధాంతంబునా । పూజని
య్యమైనచిత్ప్రబోధవైరాగ్యోపరతుల । తేజరిల్లుచున్నవారి । దేశమే

యీదేశమోను ॥ యింత ॥ ౧౯ ॥ రెండునాగస్వరనాదముల । రేయుబ
గలుమ్రోవకుండ । కుండలిశక్తినికదల । కుండస్పష్టతరముగనిల్పి । అండ
పిండబ్రహ్మాండములనూ । మ్రింగినబ్రహ్మ । దండిబిళములోనలక్ష్యమునూ
నిండజేశిసహస్రారపుండరీకమెక్కి-నిల్చి । యుండిచూచినవారికియీపురం
బుగానబడును ॥యిం॥ ౨౦ ॥ తల్లికిజన్మించిమరల । తల్లినెరమియించిపిన
ప । తల్లియోనిపరిశీలించె । ధర్మశాస్త్రములువిడచి । యెల్లలోకములునె
ల్లా । యేలినగురుని । యోగమార్గములవల్లా । ఫుల్లమువిశ్రాంతినొందె।
ఒక్క-వాక్యమనుసరించి । చల్లగాజూచువారికిసాధ్యమౌనుయీనగరంబు
యిం॥ ౨౧ ॥ తొంబదియారుగుర్రముల । తోటియున్నరథమునెక్కి-। అం
బరవీథినిదాటి । ఆదివిజామృతగ్రోలి । శాంభవీసూత్రముధరియించి। క
మలగర్భాది । స్తంభపర్యంతంబువీక్షించి । బింబప్రతిబింబములగెంటి ।
బిందుమధ్యమందుజేర్చి । బింబరహితమునుజేశి । ప్రేమతోఁబూడఁగవల
యు ॥ యిం ॥ ౨౨ । కర్మమార్గములవిడచి । కామమువర్జించిలోక ।
ధర్మములన్నియుమాని ధైర్యమవలంబించిమనసు । నిర్మలంబుగానుజేశి ।
తత్వమసీవాక్య । మర్మమెల్లనుదలపోశి । కర్మనేత్రద్వయముమూశి । జ్ఞా
ననేత్రమునుదెరచి । నిర్మలులైయున్నవారు । నేర్పుగాజూడంగగలరు ।
యింత ॥ ౨౩ ॥ పంచదశిమంత్రార్థమెరిగి । ప్రకృతినిమారంబుజేశి ॥
పంచకోశములనువిడచి । బ్రహ్మమందుమనసుజేర్చి । పంచవహ్నివేం
కటార్యుని । పాదాబ్జములనుతి । యించిప్రపంచంబులేదనీ । చెంచురా
మకవినేననే । చంచలత్వంబునువూని । పంచభూతములనుగెలిచె । పావ
నులకీపురిసాధ్యంబు ॥ యింతవిభవముగలసంస్థానమూ । వర్ణించుటకుబ్ర
హ్మేంద్రముఖులకైనదుస్తరమూ ॥ ౨౪ ॥

సాఁయిరిరాగము-ఆదితాళము.

రామచంద్రసద్గురునిభజించవేమనసా । వినయంబునతారక। రా
జయోగమార్గంబునబొందవేమనసా । విశ్రాంతియుగలిగియు । భూమిస
లిలవైశ్వానరపవన । వ్యోమములకుపైనున్నమహోన్నత । సోమసూ
ర్యమండలములనడుమను । చూపునిల్పియానందమునొందుచు ॥ రామ ॥ ౧
నీలమేఘమండలమధ్యంబునమనసా । ఓంకారనినాదము। నిశ్చలముగనాలిం
చుచునుండవేమనసా । సర్వాత్ముడుడానై । కాలదేశనియమంబులులేక ।
నఖండసచ్చిదానందమయుండై । నీలకంఠవైకుంఠవిధాతల ।నిలయములకు

ప్రభువై రాజిల్లెటి ॥ రామ ॥౨॥ నాల్గు వేదముల సారాంశంబును మనసా। దలపోయుచు పరమా । నంద మొంది విభ్రాంతిని విడువ వేమనసా । నిష్కామమును పొందియు । నాల్గు గతుల విహరించక నీలో । నాల్గు త్రోవలను గలసిన చోటను । వెల్గుచున్న మాణిక్యపురంబున । విశ్వరూపధరుడై విలసిల్లెటి॥ రామ ॥ ౩ ॥ రెండు రూపముల నొక్కటజేయ వేమనసా । సౌషుమ్న బిలంబున । రేయుబగలు వీక్షింపుచునుండ వేమనసా । పరిపూర్ణ సుధామయ। భాండమందు వర్తించెటి ఘనతర । కుండలీంద్ర పర్యంకమునందున । అండ పిండ బ్రహ్మాండంబులకును । నాదియగుచు పరుడై శోభిల్లెటి ॥ రామ ॥ ౪ ఆరు సాగరంబులను తరించ వేమనసా । శాంభవినిధరించియు । క్షీరజలధిలో తపమొనరించ వేమనసా । అత్యున్నతమగు శ్రీ । మేరుచక్రమధ్యంబున ప్రకృతికి । మిగిలి శుద్ధసాత్వికుడై నిరహం । కార నిర్మలాత్మకుడై గగనా । కారుడగుచు భాసిల్లుచునుండెటి ॥ రామ ॥ ౫ ॥ పారతంత్ర్యభావంబున బొంద వేమనసా । త్రైలోక్య విమోహన । పద్మగంధితో బెనగక నుండ వేమనసా । యేకాంగివినీవై । ఘోరదురిత సంసార మహాంబుధి చేరి దానిలో బడి విలపించక । నీరుపాలు విభజించియు నాగ్గురి । పోరుమాన్పి నీలోపల నుండెటి ॥ రామ ॥ ౬ ॥ దేహధర్మగుణముల వర్జించ వేమనసా । మానంబు వహించియు । దివ్యదృష్టితో నవలోకించ వేమనసా। సూత్రాత్ముడు దానై । సోహమనెడు మంత్రాక్షరములకును । దేహధారియై గురుతర హంసను । వాహనంబుగాజేకొని త్రిభువన । వాసుదేవ బ్రహ్మంబై మెరసెటి ॥ రామ ॥ ౭ ॥ ఆదిబీజ మకరందము గ్రోల వేమనసా । గురుమంత్రము చేతను ఆత్మయజ్ఞదీక్షను ధరియించ వేమనసా । సంకల్పము మానియు । ఖేద మోదములు సమముగ నెంచుచు । కేవలాత్మజీవైక్య సమాధిలో సిద్ధవృత్తిలయ మొందగ నిలచియు । వేదములకు మూలంబై వెలిగెటి ॥ రామ ॥ ౮ ॥ మూడు నదులు గలసిన మార్గంబున మనసా । స్నానంబొనరించుచు । మూడు లక్ష్యముల చేతను జూడ వేమనసా । అంతర్ముఖమొందియు । యేడు జగములను తనలోనుంచుక । యోగమాయతో క్రీడయొనలుపుచు । మూడు తనువులకు సాక్షియు దానై । మోక్షరాజ్యసంస్థానము గలిగిన ॥ రామ ॥ ౯ ॥ సర్వకార్యములు మరచుచునుండ వేమనసా । అచలత్వ నొందియు । సత్యవాక్య సంధానము జేయ వేమనసా । కాలత్రయమందున। నిర్వికారుడై నిరుపాధికుడై । నిర్విశేషుడై నిత్య నిరంజన । నిర్వికార నిరవధిక తేజుడై । నిత్యశు

ద్ధపరిపూర్ణుండగు శ్రీ ॥ రామ ॥ ౧౦ ॥ పంచకోశములభ్రాంతిని విడువవే మనసా । తాపత్రయములచే। పట్టుబడక వైలకుగ మొందవేమనసా ।యోగీశ్వరుడగు శ్రీ । పంచవహ్నావేంకటనరసింహుడై । బ్రహ్మాదండినా శాంతరమందున । మించిస్వప్రకాశుండై నిరతము । చెందు రాముకవి నేలుచునుండెటి । రామచంద్రసద్గురునిభజించవేమనసా । వినయంబున తారక । రాజయోగమార్గంబున పొందవేమనసా ॥ ౧౧ ॥

కమాజురాగం - ఆదితాళం.

రామనామామృతము । త్రిభువనపరమసుఖము । రామనామామృతము । కామరాగముఖ । గుణగణశసనము । గరుడగమనశివద్రుహిణశుభకరము । రామ ॥ సోమసూర్యవైశ్వానరమండలగతమూ । పరమూ । సుజననికరతాపత్రయభయపరిహితము । ప్రేమతోడభుజయించినవారికి । బింద నిశ్చలము జేశెటిసురసము ॥ రామ ॥ ౧ ॥ సకలయోగసాధకులకు భవతారకము । ఘనము । సర్వవేదవిజ్ఞానసుదీపాంకురము । ప్రకటపరాపరప్రకృతిసిధానము । బ్రహ్మరంధ్రపరిపూర్ణప్రవాహము రామ ॥ ౨ ॥ భువనసృజనపాలనలయకారణము । ధ్రువము । పుణ్యపాపకర్మాత్ములకతిదుర్లభము । నవవిధరసములు గలిగియు సుమనస । నాయకముఖులకు నిత్యజీవనము ॥ రామ ॥ ౩ ॥ గురుతరనీలపయోధరమధ్యోద్భవము । ముదము । కోటిబ్రహ్మయజ్ఞవ్రతశిద్ధిప్రదము । గురుమతమును దెలశినబుధవరులకు । కోర్కెలెల్లఫలియించెటివషణము ॥ రామ ॥ ౪ ॥ ఘోరదురితసంసారభయనివారకము । బలముకుండలీంద్రమస్తకగతఘనసాగరము । నారదాదివీణామృతగానము। నవవిధశక్తులకాదిభౌతికము॥ రామ ॥ ౫ ॥ విలసదనాహతనాదానుభవఫలప్రవతము । ధనము । విమలసుషుమ్నాంతరసుసరోవరము । కులములభేదము లేకజగములకు । కులమతములుగలిగించినసారము ॥ రామ ॥ ౬ ॥ అండపిండబ్రహ్మాండములంటనిస్థలము వరమూ ఆదిశక్తికాధారనిధానాస్పదము । పంచువెన్నెలకు మించినవర్ణము । బరగనబ్రహ్మానందానుభవము ॥ రామ ॥ ౭ ॥ పరమసూక్ష్మతరతారకవిమలాంజనము । స్థిరము । పంకజములకారింటికి । వైరాజితము । స్థిరవైరాగ్యముబోధయునుపరతి । శిద్ధించెటినిజమహదైశ్వర్యము ॥ రామ ౮ ॥ అష్టశరీరంబులువదిలెటిరసము। సుఖము । అపరిమితంబుగపొంగుచునుండేజలము । సృష్టియుగలిగినసృష్టియు జరిగిన । సృష్టినశించినతరగని

రూపము॥ రామ ॥ ౯ ॥ పంచాగ్నుల వేంకటగురుచరణోద్భవము। స్ఫటము పంచయజ్ఞసౌభాగ్యఫలప్రదపదము। చెంచు రామదాసునిరక్షించిన। చరమరూపసవిశేషవిలాసము। రామనామామృతము ॥ ౧౦ ॥

కాపిరాగము - అటతాళము.

యిదిగోరగురుకీలకము। జీవ। యిదియేరాయోగతారకము। కదలకనచలమైనిలచియున్నదిరా। కనులకుమనసుకుగోచరించదురా। నిదురజాగ్రతస్వప్నములనుజెందదురా। నిర్మలాకాశమువలెనుయున్నదిరా। పదిలముగాజ్ఞాన। దృష్టిచేజూచితెసరిపూర్ణమైసర్వమునుతానైయున్నది। యిది ॥ ౧ ॥ చీకటివెలుతురుగాకయున్నదిరా। చిత్కళాకాశమునంటకున్నదిరా। లోకాలోకములుతనలోనయుంన్నవిరా। ఆకారనామముల్ లేకయున్నదిరా। ఆకాశవాయువులగ్నిజలభూములు। సోకకనిర్మలమైవెలుగుచున్నది ॥ యిది ॥ ౨ ॥ హేతుదృష్టాంతరహితమైయున్నదిరా। యేకాలముననొకరీతినున్నదిరా। జ్యోతులన్నియుదానిలోననణగునురా। చూపుచెప్పడముకుగురుతుదెలియదురా। ధాతకేశవరుద్రేంద్రాదిరూపభ్రాంతి। నీతిలేకనునిరుపమానంబైయున్నది॥ యిది॥ ౩ ॥ యరుకమరపులురెండులేకయున్నదిరా। యోగాభ్యాసులకైనగనమర్గభమురా। పరమరాజయోగులకుసాధకమురా। పరమరహస్యమైబరగుచున్నదిరా। గురుమహావాక్యార్థసారవిశేషమై। గుణధర్మశూన్యమైనిత్యమైయున్నది ॥ యిది ॥ ౪ ॥ జీవేశ్వరభ్రాంతిలేకయున్నదిరా। చిత్సుఖరూపమైనిలచియున్నదిరా। వాభావాతీతపదమైయున్నదిరా। బంధమోక్షంబులులేకయున్నవిరా। చావుపుట్టుకయునురాకపోకలులేక। యేవిచారములేకవిలసిల్లియున్నది ॥ యిది ॥ ౫॥ ఆదిమధ్యాంతశూన్యంబైయున్నదిరా। అన్నిదిక్కులయందునిండియున్నదిరా। నాదబిందుకళలులేకయున్నదిరా। నశియింపులేకనిర్లేపమైనదిరా। వేదశాస్త్రపమలైనయోగులకైన। యరిగియుండుటకునతిగూఢమైనది ॥ యిది ॥ ౬ ॥ కాలదేశదోషంబులనుపొందదురా। కానరాకనుశూన్యంబయ్యోయున్నదిరా। నీలపీతాదివర్ణములులేనిదిరా। నిష్కళంకమైస్వచ్ఛముయివున్నదిరా। లీలామాత్రమైననిఖిలజగంబులు। లీనమైనగానియొకరీతినున్నది ॥ యిది ॥ ౭ ॥ పంచభ్రాంతులు లేకప్రబలుచున్నదిరా। ప్రకృతివికృతులకునంటకుంన్నదిరా। పంచాగ్ని వేంకటగురునిరూ

పమురా । పంచబ్రహ్మలకైనపట్టరానిదిరా । పంచకోశంబుల భ్రాంతిరహితమైతె । బట్టబయలుగానుగనుపించుచున్నది ॥ యిది ॥ ౮ ॥

దేశియ్యం ముఖారిరాగం॥ ఆటతాళం.

సోమసూర్యాగ్నులను నిరతము।స్వప్రకాశముతోడ నిలిపిన దేవునీగనరామదినీ॥ ౧ ॥ మూడునదులునుగలయుచోటను । మణిగిశుచివై ముక్తికాంతను । గూడరా । నీలోజూడరా॥ ౨ ॥పరమశోషుమ్నాంతరంబున । పంపువెన్నెలకీతివెలిగెటిదేవునీ । గనరామదినీ ॥౩ ॥ మూడవస్థలయందుమునుగక । మూడురూపంబులుధరించకనిల్వరా । రిపులగెల్వరా ॥ ౪ ॥ కుండలీస్థానంబునందు । నజాండకోటినినిల్పియుండినదేవునీ । గనరామదినీ ॥ ౫ ॥ ఆదిబీజామృతసముద్రము । నందుక్రీడయునల్పియమృతముగ్రోలరా । జపమూచాలురా ॥ ౬ ॥ రెండువకమైనిల్చినప్పుడు । రేయుబగలునులేక వెలిగెటిదేవునీగనరామదినీ ॥ ౭ ॥ వేయుదళములకమలమంపున। నేకదృష్టినిబూనిమనగురినిల్పరా । తపమునల్పరా ॥ ౮ ॥ వేంకటేశ్వరగురుడుతానై । విశ్వరూపంబునుధరించినదేవునీ ।గనిరామదినీ ॥ ౯ ॥ చెంచురామకవీంద్రునికికరు । ణించియుపరతిసుఖమునిమ్మనివేడరాకొనియాడరా ॥ ౧౦ ॥

జంఝూటిరాగం- రూపకతాళం.

శాంతముధరియించరా । చిత్తచలనమునణగించరా । అంతరంగమందూగురునీచింతించిపూజించరా ॥ ౧ ॥ కామమువిడిపించరా । సర్వకలుషంబులనుద్రుంచరా । సోమసూర్యాగ్నులనడుమజ్యోతినిదర్శించరా ॥ ౨ ॥ యేడుజలధులుదాటరా । పదియేడింటినిమీటరా । మూడునదులలోస్నానము । ముఖ్యముగాజేయరా ॥ ౩ ॥ అమృతంబుశేవించరా । అణిమాదులధరియించరా । సామ్రాజ్యభోగమునొంది । సత్యముశోధించరా ॥ ౪ ॥ నీవువచ్చినమార్గమూ । జీవా । నిజముగగురుతెరుగుమూ । నీవుబోయ్యేదారియేదో । నేనుమాతోజూచుమూ ॥ ౫ ॥ పంచవన్నెలచిలుకకూ । పిక్కుపల్కులునేర్పించకూ । పంచాగ్నులవేంకటగురునీ । పంచనుయెడబాయకూ ॥ ౬ ॥ చెంచురామకవివై । శివపంచాక్షరజపభోగివై । పంచకోశాతీతమైనా । భావప్రావిణ్యుడవై ॥ శాంతముధరియించరా । చిత్త । చలనమునణగించరా ॥

పంతువరాళిరాగం - అటతాళం.

యింతకన్నసుఖముయేదిరా । వోజీవనీకు । యింతకన్నసుఖముయేది
రా ॥ సంతతంబుచిత్తవిశ్రాంతినొంది । జ్ఞానదృష్టి । నంతరంగమందునని
ల్పి । యదలుద్రైధ్యానించవలయు ॥ యింత ॥ ౧ ॥ వాదభేదములనువిడువ
రా । నారీమణుల । మీదవాంఛమూనియుండరా । నాదబిందుకళలనెరి
గి । నాగకన్యకనువరించి । వేదసారమనుభవించి । విమలబోధనొందవ
లయు ॥ యింత ॥ ౨ ॥ కాపురంబునిల్పియుండరా । యన్నాళ్ళకైన ।
రూపముశాశ్వతముగాదురా । చూపుమనసునొకటిజేశి సూర్యచంద్ర
లనడుమునిల్పి । శ్రీపరాపరునిగాంచి । చిన్మయత్వమొందవలయు ॥ యిం
త ॥ ౩ ॥ యేడుప్రాకారములుదాటరా । నీలోనయున్న । మూడుపర్వ
తములమీటరా । మూడుగుణములనుహరించి । ముజ్జగంబులనుసృజించి ।
మూడువిధములైనదాని । మూలమెల్లనెరుగవలయు ॥ యింత ॥ ౪ ॥ మదగ
జంబులనువధించరా । నీలోనయున్నపదితురంగములనిల్పరా । పదిరథాం
గములుగలుంగు । రథముసెక్కిజగములన్ని । వదలినిశ్చలమునపరమ । ప
దమునందుజేరవలయు ॥ యింత ॥ ౫ ॥ పంచకోశములతరించరా । యెల్ల
పురుషునిప్ప్రపంచభావమొందియుండరా । పరవవహ్నివేంకటార్య ।
పాదపద్మములుగొల్చి । వెంచరామకవికియోగశిద్ధిగలిగెమెరయవల
యు । యింతకన్నసుఖముయేదిరా । వోజీవనీకు । యింత ॥ ౬ ॥

యిందుస్తానిబ్యాకురాగం - ఆదితాళం.

యీరహస్యమునుయెరిగినమనుజుడు । యోగపురుషుడో వోజీవా । నీ
రుపాలుమిళితంబైయున్నది । నీరుపాలువిభజించగనూ । ధీరత్వమునే
లాగునగలుగునో । తెలియవలెనురా ॥ వోజీవా ॥ యీ ॥ ౧ ॥ సప్త
ప్రాకారంబులుగలిగిన । సాగరమొక్కటియున్నదిరా । సప్తప్రాకా
రంబులుదాటియు । సాగరమునస్నానముజేశి । సుప్తిజాగ్రతయుస్వప్న
ములేని । సుఖమునొందవలెవోజీవా ॥ యీ ॥ ౨ ॥ మూడుపిశాచంబుల
చేనెప్పుడు । మోసపోయిమదిచెదురునురా । మూడంజనములనొక్కటి
జేశియు । మూలమంత్రమునమంత్రించి । మూడుపిశాచంబులదొలగించి
యు । ముదమునొందవలెవోజీవా ॥ యీ ॥ ౩ ॥ యెనిమిదిపొరలునుగల
పండున్నది । యేరుచినున్నదోవోజీవా । యెనిమిదిపొరలనుదీశినపిడప
ను । యేవర్ణంతోనున్నదియో । మనసునిల్పిదానినిభక్షించియు । మా

న్యుడుగావలెవో జీవా ॥ యీ ॥ ౪ ॥ పడిగెయుక్రిందైతోకయుమీదై । పాముయొక్కటియున్నదిరా । పడిగలజిహ్వలుమూడుగలిగియును । పకని ముఖంబైననుతనలో । యెడతెగకనుబుసపెట్టుచునుండును । పొడిచిలేపవలెవో జీవా ॥ యీ ॥ ౫ ॥ క్షీరసముద్రములో పలబంగరుసారసమున్నదివో జీవా । సారసనాళంబునగలిగినచి । తారామృతమును శేవించి । మారణదశయనుదొలగియుఘనధీ । మంతుడుగావలెవో జీవా ॥ యీ ॥ ౬ ॥ పంచాగ్నులవేంకటగురునాథుని । ప్రస్తుతించవలెవో జీవా । చెంచురామకవినేడెయహాంకృతి । జెందవద్దుయెల్లప్పటికి। పంచాగ్నులతేజంబులొక్కటిగభావించగవలెవో జీవా ॥ యీ ॥ ౭ ॥

ఆరభిరాగం - అటతాళం.

గురుశేవజేయగవలెరా । జీవ । పరిపూర్ణజ్ఞానదృష్టినినిలుపవలెరా । నిరుపమసుఖమొందవలెరా ।జీవ। పరమవైరాగ్యప్రబోధాపరతులనుబొందియుప్రపంచము । మరచినిర్గుణతత్వమందున । మనసులయమును జేయుటకుశ్రీ ॥ గురు ॥ ౧ ॥ కాముని గెలువంగవలెరా ।హంస। గామినితో గూడివిలశిల్లవలెరా । నీమానసమునిల్పవలెరా ।జీవా। భూమియుదకములగ్నివాయువు । వ్యోమమునగలిగించి । నణచెటనీమమెవరికిగలిగియుండునో। నిశ్చయముగనుదెలియుటకుశ్రీ ॥ గురు ॥ ౨ ॥తన్మయత్వమునొందవలెరా। జీవా । దహరాకాశములోనచరియింపవలెరా । చిన్మయాత్మునిగనవలెరా । జీవా।జన్మమరణంబులువహించని । శాశ్వితంబగుపదవిగలిగెటి ।సన్మునీశ్వరమతముసతతము ।సాధకంబునుజేయుటకుశ్రీ ॥ గురు॥ ౩ ॥పంచభ్రాంతులువిడువవలెరా ।జీవ। లాంచనంబులునీవుసమయించవలెరా । పంచబ్రహ్మలమించవలెరా । జీవా । పంచకోశంబులనువిలయము । పరచియంతర్ముఖముగలిగియు । చెంచురామకవీంద్రునికిఘన । శాంతచిత్తముగలుగుటకుశ్రీ ॥ గురుశేవజేయగవలెరా॥

కల్యాణిరాగం - అటతాళం.

తనువునిత్యముగాదురా । జీవానీజీవనముస్థిరముగాదురా ॥ ఘనమైనరామతారకనామమంత్రము। ననిశముజపియించియానందమొందరా॥ తనువు ॥ ౧ ॥ మూడుచదువులుమానరా । మాయలోన । మునిగియుండనేలరా । మూడుఅక్షరములునొకటైమెయున్నట్టి । మూలాక్షరమునెరిగిమోక్షమునొందరా ॥ తనువు ॥ ౨ ॥ ఆరుభూములుదాటరా । పశ్చి

మదేశమందునిల్చిచూడరా । మేరుచక్రమునందుసంచరింపుచునుండె । మేచకాంగినిగూడిమేధత్వమొందరా॥తనువు ॥ ౩ ॥ సాధనాంతరమేలరా। సర్వంబునకుసాక్షివైవిలసిల్లరా । వేదశాస్త్రములువెన్నాళ్లుజదివిన । బోధోపరతులతోబోలగలేవురా ॥ తనువు ॥ ౪ ॥ అర్థాతురముమానరా । నిరతముపరమానందంబుననుండరా । తీర్థయాత్రలకేవుపు ।దిరిగితిరిగినీవు । దీనత్వమునజెంది । దిటవుదప్పకనేల ॥ తనువు ॥౫॥గురిలేని జపమేలరా । శ్రీవేంకట । గురునినమ్మియుండరా । యిరువదియొక్కవేలారునూరులసంఖ్య।గురుమంత్రజపమును। గురుతెరిగియుండర॥తనువు॥౬॥

కమాజురాగం - అటతాళం.

రాజయోగీంద్రుడే । జీవామహారాజ । యోగీంద్రుడే । యీజగమందున । నెల్లస్పటికిగురుని । పూజజేయుచుతనలోబుద్ధినిల్పినవాడె రాజయో ॥ ౧ ॥ రాగద్వేషభయాలజ్జామోహములను । శ్రీగురుమంత్రంబుచేతనణచినవాడె ॥ రాజయోగీంద్రుడే ॥ ౨॥ మనసువాయువునొక్కమార్గమునను జేర్చిమనసుబ్రహ్మమునందు । మరగజేశినవాడె ॥ రాజ ॥ ౩ ॥ పైకిందికినెగసి । పక్షినిబట్టుక । లోకాలోకములువిలోకించినవాడె॥ రాజ ॥ ౪॥మూడుఅక్షరములమూలముగురుతెరిగి । మూడునదులలోన మునిగితేలినవాడె॥రాజ ॥౫॥కుండలీంద్రునిబట్టి। కదురుగపైకెత్తి।మండలత్రయమందుమరగిచూచినవాడె ॥రాజ ॥౬॥ అండపిండాండబ్రహ్మాండంబులునుబిందు । మండలమందునమాయజేశినవాడె ॥ రాజ ॥ ॥అమృతనాడీరంధ్రమందువ్యాపించిన । అమృతరసముగ్రోలిఆనందించినవాడె॥రాజ॥ ౮ ॥ కస్తూరిపడుచుయెందుగలిగినగంధము । ధన్యాత్మైతనయందుధరియించినవాడె ॥ రాజ ॥ ౯ ॥ పంచాగ్నివేంకటపరమగురునిజేరి । పంచదశాక్షరి పఠనజేశినవాడె ॥ రాజ ॥ ౧౦ ॥

ధన్యాశిరాగం - ఆదితాళం.

బ్రహ్మమునెరిగినధన్యుడునిరతము ।పరమపురుషుడైవెలుగునయా బ్రంహ్మమునెరుగనిమానుషమహిషము । బ్రతికిచలంగగనేలనయా ॥బ ॥ ౧ ॥ బంధమోక్షములునెరిగినమనుజుడు । పండితుడనికొనియాడవయా । బంధకవిశ్వముచెప్పెడినీచుడు । పరమశుంఠయనిదూరవయా ॥ బ ॥౨ ॥ కామమునువిడిచినఘనుడువరదుడని । కడుభక్తినిపూజించవయా । కోమలికౌగిటచిక్కినయధముడు । కుష్ఠురోగియనితొలగవయా ॥ బ ॥ ౩ ॥ అ

మృతపానమును జేసిన ధీరుడు అమరేంద్రుండని యెంచవయా । అమృతరసము వర్జించిన దుష్టుడు । అతికాముకుడని పల్కవయా ॥ బ్ర ॥ ౪ ॥ గురువులగుణములు యెంచిన హీనుడు । గుణముల్ వ్రణంబని తెలియవయా । గురువులగుణములు సన్నుతి జేసిన । గుణుడు గురుండని యెరుగవయా ॥ బ్ర ॥ ౫ ॥ ప్రతినిమిషము తన్మయ మొందని । మతి దుర్గతి గానిదలచవయా । ప్రతినిమిషమును తన్మయ మొందెటి । మతి సద్గతియని పొందవయా ॥ బ్ర ॥ ౬ ॥ వేంకటగురువరు నమ్మిన సుమతియు । వేదాంతియని చెప్పవయా । వేంకటగురుదూషకుడగు పతితుడు । యమపురాంత్రియని చాటవయా ॥ బ్రహ్మము నెరిగిన ధన్యుడు ॥ ౭ ॥

యిందుస్తాని కాపిరాగం-రూపకతాళం.

గురుమంత్రదీక్ష గోరిముక్తినొందరా । జీవా । గురుమంత్రదీక్ష గోరి ముక్తి ॥ పురములను మూటిని దహించి । ప్రాణదృష్టి జూడరా । పరమహంసను గూడరా । కర్మబంధము విడనాడరా జీవా ॥ గురు ॥ ౧ ॥ మండలములు మూడు గడచి । మానసులయము జేయరా । అండము భేదించరా । యమృతాంగను వరియించరా జీవా ॥ గురు ॥ ౨ ॥ రెండునొక్కటి జేసి జ్యోతిర్మండలమును జూడరా । పండువెన్నెల గోరరా । బ్రహ్మదండి బిళము దూరరా జీవా ॥ గురు ॥ ౩ ॥ పంచవహ్ని వేంకటగురు పాదపద్మము నమ్మరా । వాంఛలు యికజాలురా । లోకవాసన నీకేలరా జీవా ॥ గురు ॥ ౪ ॥ చెంచురామకవి విసికుచిత్తచలన మేలరా । పంచవన్నెలు పిడుపరా । నిష్ప్రపంచయోగము బూనరా జీవా ॥ గురుమంత్రదీక్ష గోరి ముక్తినొందరా జీవా ॥

కల్యాణిరాగం- ఆదితాళం.

జీవా యీదోవా । గనుటకు గురుసేవ జేయగలేవా । యీవసుంధరసలిల పావక గగనముల్ । యేవిభు కృతమున వెలుగుచున్నవో చూడు । భావములర నీవుం । మరిసీ । తావు దెలియలేవు । భువనా । భావమైన పరిపూర్ణభోధచే । నీవు దెలియవలె నిశ్చలమనమునవో ॥ జీవా ॥ ౧ ॥ చంద్రాంశుసోమ మండలములు రెండునొకటిజేయరా । అండపిండాండ బ్రహ్మాండములను వ్యాప్త్వ । కుండలీస్థానమున । కుదురుగనున్నవి । నిండుమనసు జేసీ । నీవా । మండలమును దాళ । విలసదఖండ చిన్మయానంద యోగమున । నుండి చూడవలెను పరతిసుఖమును గని ॥ జీవా ॥ ౨ ॥ సోదుభూములు దాటియు పద । యేడిటిసి పీడరా । మూలాధారములు మూలము గురు తెరిగి ।

మూడువక్రములుగల । మోహనాంగినిబెనగి । మూడునదులలోనూ । మునిగియునూడువిడువవలెనూ । జిహ్వాలు మూడుగలిగినడినాడీబిలమున । నాడుచున్నభుజగాధిపుగనవలెనో ॥ జీవా ॥ ౩ ॥ ఆరుకొండలుగడచీ । మహాంమేరుగిరిని జేరరా । భూరిసహస్రసారసమందునమృత । సారముగ్రోలిపరవశత్వమునను జెంది । కారణగురుడైనా। వేంకటనారశింహు కరుణా । మృతఘననీరధిలోబడినిర్మలమతివై । ధారణాదిసాధనములుగనవలెనో ॥ జీవా ॥ ౪ ॥ భువిలోవెల్లాలచెంచురామ । కవివై తేజరిల్లరా భవరోగగణములబాశి । నిష్కర్మివైశివయోగమునుపూనిచిత్తవిశ్రాంతినొంది । నవవిధద్వారములూ । గలిగిననగరముకేళిగలూ । వదలని । నవసూత్రంబులననుసరించిఘన । పవనునితోడను । ప్రబలించెనువో జీవా । యీదోవా । గనుటకు । గురుశేవజేయగలేవా ॥

భైరవిరాగం - అటతాళం.

రామబ్రహ్మానందసాగరమీదవె । కామమేలనేమనసా । సోమసూర్యాగ్నిమండలములునీలోన ।శోధించవెమనసాసంతతము శ్రీ॥రామ॥౧॥ రాజయోగసమాధిలోనిదురజెందుచు । రాజిల్లవేమనసా । యీజగజ్జాలములన్నిభ్రాంతియనియోచించవేమనసా । సంతతముశ్రీ ॥ రామ ॥ ౨॥ బిందునిశ్చలంబుజేశిధ్యానించవే । సందడెందుకుమనసా । బిందువుయచలమైయుండకున్ననిన్ను । క్రిందుపరచుమనసాసంతతముశ్రీ ॥ రామ ॥౩॥ కళలన్నినీలోనిష్కళమొందగలుపవే । చలనమేలనుమనసా । విలసితసాషుమ్నబిలములోపలనున్న । చెలినిపొందవెమనసాసంతతము ॥ శ్రీరామ॥ ౪ ॥ ఆరుకమలములకుతుదనున్నకమలములో । సారముగనుమనసా । దాదిదప్పకనీవుగగనంబునకుమించి । దహరాకాశముజూడవేసంతతముశ్రీ ॥ రామ ॥ ౫ ॥ నాదములన్నియునాలించినిలువవె । భేదమేలనుమనసా । నాదములన్నిటిలయముజేశిప్రణవ । నాదమువినుమనసా । సంతతముశ్రీ। రామ ॥ ౬ ॥ అంతర్లక్ష్యంబునవలబించిచిత్తవిశ్రాంతినొందవెమనసా।చింతాసముద్రంబులోనమునిగినీవు । చెడనేలనేమనసాసంతతముశ్రీ ॥రామ॥ ౭ ॥ వటబీజరంధ్రంబులోనగజముండెటివైపుగనవేమనసా । నిటలతలంబునదృష్టియునిలిపిత్రి । పుటిబాయువేమనసాసంతతముశ్రీ ॥ ౮ ॥ పంచాగ్నివేంకట । పరమగురునాథుని । బ్రస్తుతించవేమనసా। చెంచురామకవివై నిత్యనిర్మలమైన । శిద్ధినొందవెమనసాసంతతముశ్రీ ॥ రామ ॥౯

దేశియముఖారిరాగం-అటతాళం.

శ్రీసదాశివయోగమెరుగక। చిత్రముగరచియించువానిప్రబంధమూ కలుషబంధమూ ॥ ౧ ॥ యింద్రియంబులశాంతిపరచక । యోగిననిబోధించువానిసుశీలమూ । హాలాహలమూ ॥ ౨ ॥ మూడువిడువకతన్ను దెలియక । మూఢుడైమనువానికాలక్షేపమూ । నరకకూపమూ ॥ ౩ ॥ సర్వమునుబ్రహ్మంబటంచును। సంచరించనివానిమానుషజన్మమూ మహిషజన్మము॥ ౪ ॥ ఆరుదాటకకన్నుగానక । అంధుడైవాదించువానిశరీరమూ। భూమిభారమూ॥ ౫॥ రెండునొక్కటిజేయనోపక రెండుదెరగుండువానివికారమూ అంధకారము॥ ౬॥ ప్రణవనాదమువినసహించక। ప్రకృతిలోబడియున్నవాని సుగీతమూ॥ దుఃఖవార్తమూ॥ ౭ ॥ చూపుచేతనురూపుమాపక చూపుదెలియనినరునిసద్గుణజాలము । యింద్రజాలము ॥ ౮ ॥ సకలవేదంబులనుజదివియుశమదమాదులులేనివానిప్రయోగము । దీర్ఘరోగము ॥ ౯ ॥ నిదురలోపల నిదురదెలియక । నిత్యసంపదగోరువానివిలాసము । జ్ఞాననాశము ॥ ౧౦ మూడుసూత్రంబులను ద్రెంచక । మూడుధరియించినదురాత్ముని తాపులు। యండమావులు ॥ ౧౧ ॥ ప్రతినిమిషమురామమంత్రము । పఠనజేయనివానిసుందరవేషము । రవిపరివేషము ॥ ౧౨ ॥ వెల్గులోపల వెల్గుజూడక। నాల్గుగతులనునడుచువానిప్రకాశము । తమసాకాశము ॥ ౧౩ ॥ ఆదిశేషుని నిదురలేపకనతిసుషుప్తినిబొందువానిసకామమూ। భస్మహోమము ॥౧౪॥ అమృతపానముజేయనోపక । నార్యులనుదూషించువానిస్వభావము। ప్రేతభావము॥౧౫ ॥ ద్వాదశాక్షరిమార్గమెరుగక । వారకాంతకుజననమొందినపుత్రుడూ । వంధ్యాపుత్రుడూ ॥ ౧౬ ॥ పంచదశిభావంబుదెలియక। పరుగులెత్తుచుభూమితిరిగెటిపురుషుడు । స్థాణుపురుషుడు ॥ ౧౭ ॥ షోడశాక్షరితరచసేరక ।చోరుడైకనుపట్టువానినిధానము। గగననిధానము॥ ౧౮ వేంకటార్యునిపూజసేయక। వేరెశిలలర్చించువానిసమంత్రము। శూన్యతంత్రము ॥౧౯॥ చెంచురామకవీంద్రునికికరుణించిబోధవనివేదవేత్తలబోధలూ ॥ యమునిబాధలు ॥ ౨౦॥

శహానరాగం-ఆదితాళం.

యన్నిభోగములున్నయోగీశ్వరుడుగాడు । కన్నుగానకపాపకర్ముడైయున్నవాని ॥ కన్ని ॥౧॥ యంతబలవంతుడైన । యమునితోగెల్వలేడు। శాంతమానసమునజెందనొల్లనివాని ॥ కన్ని ॥ ౨ ॥ యంతధనముగ

లిగిన వెంటతీసుకపోడు । స్వాంతంబు బ్రహ్మముందు జొనిపి యుండని వాని ॥
కెంత॥ ౩ ॥ యంతసౌందర్యమున్న । యింతిని పొందలేడు । చాంతుడైల
త్యాగమును ధరియించకున్నవాని॥ కెన్ని॥ ౪॥ యంత పండితుడైన । యెరు
కనెరుగంగలేడు అంతరంగమున విభ్రాంతివిడువనివాని ॥ కెన్ని ॥ ౫ ॥ యె
న్నిశిలలగన్నతన్ను గానగలేడు । కన్నులు రెండు గల్పిగగనమరయని వాని ॥
కెన్ని॥ ౬ ॥ యెన్నిసుగుణములున్న । యేకత్వసిద్ధి గాదు । పన్నగేంద్రుని
నిమర । భంగపరచని వాని॥ కెన్ని ॥ ౭ ॥ యేకర్మనిష్ఠుడైన । యోగమా
యవిడువదు । ఆకాశాతీతమైనఅచలమెరుగనివాని॥ కెన్ని ॥ ౮ ॥ యేతీ
ర్థయాత్రలైన వేధలుదొలగిపోవు । జాతినీతుల బాశిజపముజేయనివాని ॥
కెన్ని॥ ౯ ॥ యేశాస్త్రముల్ జదివిన । యెరుకమరువంగలేడు । ఆశాపా
శముద్రెంచి । ఆరువిడువనివాని॥ కెన్ని ॥౧౦ ॥ యేయోగముగలిగిన యం
డమావులైపోవు । మాయాకాంతనుబొంది । మదముగలిగినవాని॥ కెన్ని॥
౧౧॥ యన్నిభూషణములున్న । మన్నులోకలయుచుండు । సున్నసున్న
గలిశెటిచూపుచూడనివాని॥ కెన్ని ॥ ౧౨ ॥ యంతధర్మాత్ముడైనయరదం
బుడిగ్గలేడు । అంతు తెలియక చింతా । క్రాంతుడై యున్నవాని॥ కెన్ని ॥
౧౩॥ యెందరినిగెల్చినవీర్యవంతుడు గాడు । యిందుశేఖరు నేత్రమందుబొ
డనివాని॥ కెన్ని ॥ పంచాగ్ని వేంకటార్య । పాదారవిందములు । నెంచి
పూజించుటకుయోచనలేనివాని॥ కెన్ని॥ ౧౫ ॥

సురటరాగము ఆదితాళం.

తురీయానందమునొందరా । జీవా । తురియానందము॥ జరామరణదుఃఖ
రాశినెనయక । పరాపరుని గాంచిజీవా ॥ తురియా ॥ ౧ ॥అజాండకోటి
నిస్సృజించు వానిని । నిజంబుగను మెరిగిజీవా ॥ తురియా ॥ ౨॥మదేభముల
నెసిమిదింటి గెలచియు । చిదాకాశమునను॥జీవా।తురియా॥౩॥ సుధాం
బురాశినివిధిప్రకారము । మధించుమెరిగిజీవా॥ తురియా॥ ౪॥ చిరానవేం
కటగురుండు యిచ్చిన । వరంబులునుబడశిజీవా॥ తురియానంద॥

శహానారాగం-అటతాళం.

జాతిభేదము లెంచి । జాతిదెలియలేక నీతిదప్పగనేలరా । జాతిభ్రా
ష్ట్యంబైనజనుడు బాపడుగాడు । జాతిమెరిగియున్న జపతపములేలను ॥
జాతి॥ ౧ ॥ జాతిధర్మములేకసర్వము వెలిగించె। జ్యోతినిదర్శించరా । జా
తిమాత్రంబైనజనుడున్నపతిగాడు ।జాతులన్నియు దేనిచాతబుట్టెనుగాని ॥

జాతి॥ ౨ ॥ జాతిమెక్కువగలిగజన్మించలేదెవడు । జాతిచెప్పగనేలరా ।
జాతివైశ్యంబైనజనుడువైశ్యుడుగాడు । జాతులేర్పరచినచతురునియరిగి
తె ॥ జాతి ॥ ౩ ॥ జాతులన్నియునొక్కనూతిలోవెడలేను । జాతియేదో
చూడరా । జాతిశాస్త్రంబైనజనుడుశాస్త్రియుడుగాడు। జాతిమరచియున్న
సర్వపరిపూర్ణుండు॥ జాతి ॥ ౪ ॥ జాతిమెక్కువవాడుజాతితక్కువవా
డు । జాతమెప్పుడులేదురా । జాతివెంకటగురుస్వామికెదెలుసును । జా
తిలేనివానిజాడదెలియరాదు॥ జాతి ॥ ౫॥

శ్రీరాగము-రూపకతాళము.

పరమార్థములభియించుట । తరమాబహుగోష్యమిది ॥పర॥ సు
రమౌనిసమూహమునకు । సుధాపదమువోజీవా ॥పర॥ ౧ ॥ నిరంతరముని
రావరణమురాసుఖకరంబురా । వరతత్వముబోధించేటి । గురుదేవరమే
ష్టిరమా । వరగిరిజాప్రియులనుచును ॥పర॥ ౨ ॥ ఘనాఘనమునసనాతనము।
మనోగతముగాదురా । జననంబునుమరణంబును । పెరుపొందనిసాధననీ
మనమందుననూహించక ॥పర॥ ౩ ॥ నిరంజనమునిరామయము నిరీహముని
జంబురా । పరమేశ్వరుడగువేంకట । గురుశేఖరపాదరజంబునుసోకకవి
మలంబగు॥ పరమార్థములభియించుట ॥ పరమా॥ ౪ ॥

కాంబోదిరాగము-అటతాళం.

పదసారసరసమునుగుడిచిపా । పములనువిదళించియు । ముదమొందిచి
న్మయు । పదమునొందరబోధగురు ॥ పదసా॥ మదసహితమగుగుణముసు
ఖకరమాజీవా। యిదిసురేంద్రముఖప్రవరులకు। విడువశక్యముగాదుగురు॥
పదసా ॥ ౧ ॥ జీవనముధనమునీకునిజమా । శోధించిచూడుము । భావిం
చిమదినిలుపుమా । జీవాఘనభవాం । బుధిలోనమునగనేలర । భూవనా
గ్నులుమొదలుగాగల । భూతములవెలిగించుగురు ॥ పదసా ॥ ౨ ॥ సార
సములారిటినిదాటి । దహరాంతరాళము । చేరివైకృతినిమీటి । నారాయ
ణపరా । పరరూపమందుదృష్టియు। ధారణామతినిల్పినిరతము ।తన్మయం
బునబొందిగురు ॥పదసా ॥ ౩ ॥ నీకులనుబలమువిడిచి । పంచాగ్నివేంకట
శ్రీకరచరితుగాంచి । యేకాలమునొకా । నొకవేళనైననీకును। శోకమో
హజరాదిదుఃఖము । సోకకుండగజేయుగురు ॥పదసా॥ ౪ ॥

తోడిరాగము ఆదితాళము.

మెంపు కుయోభోగమూ । విశదముగనువినుపరమానందముగనూ

సందేహమెల్లమానిదృఢంబుగ । సదానీవువిమలమనము జేశి । సకలమత
ములనువిడచి ॥ యెందుకు ॥ ౧ ॥జీవా । జననమరణములుగలదోవా । వద
లిపరమపదమునకుబోవామనసునిలిపికనవలెనీవా । గురుసూత్రమునీలో ।
దేవనదులమూడింటికినడుమను । దెలసినీవుదేవత్వమునొందర ॥ యెం॥౨॥
క్షీరాంబుధినిదరచినయమృతధారా । నుభవముగలిగియునతిఘోరా । ప
దలనుదొలగుమికనుధీరా । యీనీమముదప్పక । మారుతంబుమనసొకటిగ
జేశియు । మండలత్రయముకవ్వలవెలుగర ॥ యెం ॥ ౩ ॥ రామానిరత
ముగురుపదములునీమా । నసకమలముననిలిపికామా । దిరిపులనణచితరణి
సోమా : గ్నులదీప్తులజూచుచు । వ్యోమమార్గమునుదాటినిరంజన । యో
గమందుస్థైర్యంబుననిల్వర ॥యెం ॥౪ ॥ఆశాపాశములనువదలియుదేశాం।
తరమునకునుకదలకగిరీశా । చ్యుతకమలజులగలపికోశాం । తరమందున
వేంకట । దేశికోత్తముని తేజముజూచుచు। దేశకాలనియమంబులువిడువర॥
యెందుకుయీభోగమూ ॥ ౫ ॥

యిందుస్థానిబ్యాకురాగం - ఆదితాళం.

శ్రీవేంకటదేశికునినుతించక । చిత్సుఖపదముదొరకదురా । చావు
పుటకయునుగలుగనియోగము । సాధనజేయకపొందదురా । దేవమనుజ
పైశాచికమతములు । ధీప్రకాశముకుదూరమురా ॥ శ్రీ ॥ ౧ ॥ కల్లుసము
ద్రముదాటకభీకర । కలుషసంఘములుదొలగవురా । పల్లవపాణీజనము
లకూరిమి । బంధకంబులైయుండునురా ॥ శ్రీ ॥ లవణసముద్రముదాటక
తనదుకులాభిమానముదొలగదురా । భువనభ్రాంతియుగలిగినబుద్ధియు ।
బోధకుఘనమైయొప్పదురా॥ శ్రీ ॥ ౩ ॥ పెరుగుసముద్రముదాటకదుర్మ
త । భేదంబులునెడబాయవురా । యరుకమరుపులనుయెరుగనిజ్ఞానము ।
యోగమార్గముకులోభమురా ॥ శ్రీ ॥౪ ॥ చెరుకుసారసాగరముదాటక।
చిత్తశాంతియునుగలుగదురాగురుతునెరుంగని । జపములువ్రతములు
గురుమంత్రమునకుభేదమురా ॥ శ్రీ ॥ ౫ ॥ నేతిసముద్రముదాటకతనలో।
భూతదోషములుసణగవురా । జాతిధర్మములువిడువనిమానము । జన్మదు
ఖ్ఖముకుహేతువురా ॥ శ్రీ ॥ ౬ ॥ శుద్ధోదకసాగరమునుదాటక । శిద్ధు
లన్నిచేకూడవురా।శిద్ధాసనుడైబూడనిలక్ష్యము । చిద్గగనంబునజేరదురా।
శ్రీ ॥ ౭ ॥ క్షీరసముద్రముదాటకఘనసంసారతాపములువదలవురా। తా
రకయోగముబూననిమంత్రము ।తామసవృత్తికిసాధనరా ॥ శ్రీ ॥ ౮॥ పం

చకోశములనరయసిభావము । పరమపదమునకు వైరముగా । చెడురామక వినవేడియహంకృతి । చిత్తచలనమునూమూలమురా ॥ శ్రీవేంకటదేశికు నినుతించక । చిత్సుఖపదముదొరకదురా ॥ ౯ ॥

దేశీయముఖారిరాగం - అటతాళం.

యీభావముతెలసితెనిప్పుడేయోగివయ్యేవురా । ఆభాసమాత్రము లైనయీభువనములన్ని మెచ్చటగల్గెరా । జీవా ॥ యీభూమియుదకమునగ్ని యువాయువునేరీతిగల్పించెరా ॥ యీ ॥ ౧ ॥ పంచవన్నెలుగలచిలుకయొక్కటివిష్ణు । పదముననున్నాదిరా । యదియు । పంచవిధములైన । పలుకులుబలికితె । బ్రహ్మాండమునుబగులురా ॥ యీ ॥ ౨ ॥ రాత్రియుపగలునులేనిదేశమున । రమణియొక్కతెగలదురా । అదియునేత్రముతెరిచితెనఖిలలోకంబులు । సిద్ధముగ్ధమైపోవురా ॥ యీ ॥ ౩ ॥ యిరువదిఅయిదుజిహ్వాలుగలకలహంస । విలసిల్లియున్నాదిరా । అదియుయిరువదియొక్కవేలారునూరులమార్లు । పరుగులెత్తుచునుండురా ॥ యీ ॥ ౪ ॥ పశ్చిమదేశమునబంగారుమేడలో । పణతియొక్కతిగలదురా । దాని । స్వచ్ఛమైనట్టిసంగీతమువినగానె । సకలముశోభించురా ॥ యీ ॥ ౫ ॥ ఆరుపర్వతములకొకతెవిళముగలదు । యతిసూక్ష్మమైయుండురా । అమృత । ధారాప్రవాహముదానిలోపలనుదు । స్తరముగప్రవహించురా ॥ యీ ॥ ౬ ॥ యిరువదినాల్గుకట్లుగల్గినట్టియురగమొక్కటిగలదురా । అదియు । ధరణినుంచిదివికిలేచియాడితేసప్తస్వగములునసియించురా ॥ యీ ॥ ౭ ॥ తొంబదియారుగుర్రములగట్టినరథముదోలెసారథిగలదురా । రథము । ద్వంబుననుండేటిప్రభువుదిగగానేవా । డంబరమునకేగురా ॥ యీ ॥ ౮ ॥ ఆకాశమునకగ్రభాగంబుననుచక్ర । వాకపక్షులుండురా । రెండుయేకమైతెసర్వపరిపూర్ణమైనట్టి । పండువెన్నెలౌనురా ॥ యీ ॥ ౯ ॥ దానిమ్మపూమొగ్గరసమునొక్కటిమహా । దాదులనిర్మించురా । దాని । లోనయున్నట్టి । మకరందముగ్రోలితే । రోగంబులనుమానురా ॥ యీ ॥ ౧౦ ॥ ఆదిమధ్యాంతరహితంబై దెప్పచునున్న । అమృతజలధిగలదురా । లోతు । లేదనియవదైనదిగతేనుకామమో । హాదులుదొలగునురా ॥ యీ ॥ ౧౧ ॥ పదియారువన్నెలదేవదారిపండు । పండినిలచున్నాదిరా । తీగెవదలిభూమిమీద । పడకుండమ్రింగిన । వానికిమృతిలేదురా ॥ యీ ॥ ౧౨ ॥ అయిదుకన్నులుగలశిశువు । తల్లితోమాటలాడుచునున్నాడురా । జగ । న్మయుడైనపంచాగ్నివేంకటగురునికి

మర్మము తెలుసునురా॥యీభావము తెలిసితె । నిప్పుడే యోగివయ్యేవురా॥

అసావేరిరాగం- అటతాళం.

మతభేదములచేత । మరిమరివాదించి । మాయలోబడనేలరా । మతినిల్పి శ్రీరామమంత్రంబుజపియించి । సతతము వేదాంత । సారముగన రాదా ॥మత॥ ౧ ॥ దుష్టిమరచి । విషయజ్ఞానంబుతో । దుఃఖప్రాప్తినొందగనేలరా । సుస్థిలోపలనున్న । సూత్రముగురు తెలిగి । గుప్తమైయున్నట్టి । గురినిల్పగారాద ॥మత॥౨॥ సంసారదుర్వారసాగరమునమునిగి । హింసనొందగనేలరా । హంసతత్వము తెలిశి అమృతంబు శేవించి । హంసాసోహంకుడవైయానందించగరాద ॥మత॥ ౩॥ చెక్కినశిలలకు చేతులుముకుళించి । మొక్కిస్రుక్కగనేలరా । వక్కనిముఖమైనవాసుదేవునియెందు । నిక్కజేశిమనసునిల్పియుండగరాద ॥మత॥ ౪॥ కాంచనంబుమీదకాంక్షగలిగి । నరుల ప్రపంచనుండగనేలరా। పంచాగ్ని వేంకటపరమగురునిజేరి। చెంచురామకవి వైశరణుబొందగరాద ॥మత ॥ ౫ ॥

కల్యాణిరాగం-అటతాళం.

శ్రీదేశికునిపాదశేవజేయరజీవా । వేదాంతవనమందు । విహరించరాజీవా ॥శ్రీ॥ ౧ ॥ కామాదివైరుల ।ఖండించరాజీవా । సోమసూర్యులనడుమ । జూచుచుండరజీవా ॥శ్రీ॥ ౨ ॥ శాంభవదృష్టినిసాధించరా । జీవా । కుంభించిగిరిమీద । కూర్చుండరాజీవా ॥శ్రీ॥ ౩॥ చావుపుట్టుకలేని । చదువుజదవరజీవా । దేవత్వమునబొంది । తేజరిల్లరజీవా ॥ శ్రీ ॥ ౪ ॥ పశ్చిమఖిశములో । పలజేరరాజీవా ।నిశ్చలమనమునవిలచియుండరజీవా॥ శ్రీ॥ ౫॥ సంసారతాపముశమియింపరాజీవా । హంసమార్గము తెలశియానందించరజీవా ॥శ్రీ॥ ౬ ॥ నిదురజయించియు । నిజమెరుగరాజీవా । పదిగుర్రములనడక । బంధించరాజీవా ॥ శ్రీ॥ ౭ ॥ పంచాగ్ని వేంకటబ్రహ్మనుగనుజీవా । చెంచురామకవి వైశోభిల్లరజీవా ॥శ్రీ॥ ౮ ॥

దేశియంభైరవిరాగం- రూపకతాళం.

ఆదినారాయణునిజూడరా । వోజీవనీలోనాదినారాయణునిజూడరా । శోధించిచతు । ర్వేదములసారమెరుగరా । ప్రజ్ఞానమహాప్ర । సాదముభుజియించుచుండరా।సంసారబంధవి । నోదములనంటకుండరా। నిరతంబుప్రణవ । నాదమందుచిత్తముంచరా । ప్రపంచవిద్యా । వాదమెల్లపరిహరించరా॥ తాపత్రయముల ॥ వేధలుమారంబుజేయురా । నాదబిం

దుకళలకెపుడు । నాథుడై మూలప్రకృతికి । నాదియై వేయుశిరములుగ
ల । నాగతలపంబునందున్న ॥ ఆది ॥ ౧ ॥ చిత్తవిశ్రాంతినిబొందరా ।
సతతంబుబాలో । స్మత్తునివలెసంచరించరా । కామాదివైరుల । బొత్తు
విడచిగురునిజేరరా । సాధించిప్రనరా । వృత్తిలేనిపదమునొందరా । రా
గాదిగుణముల । మొత్తములను పరిహసించిరా । యల్లప్రడుపరుల । వి
త్తమందు । వాంచమానరా । యోచించినీవు । చిత్తమందు తలపులుడు
గరా । నిగమాంతవిద్యా । వేత్తవైరాజిల్లుచుండరా । సత్తుచిత్తుయానం
దమును । సగుణనిర్గుణములుతానై । చిత్తవృత్తికిసాక్షియగుచు । శింధు
మధ్యమునందున్న ॥ ఆది ॥ ౨ ॥ సర్వకర్మములుత్యజించరా । నీలోనయు
న్నసర్వలోకములను జూడరా । మానంబుదాల్చి । నిర్వికల్పభావమొంద
రా । నిఖిలేంద్రియములగర్వమెల్ల ।నిగ్రహించరా । అజ్ఞానదైన్యపర్వతం
బు । గూలదన్నరా । సమాధినొందు । సర్వదృశ్యముల మరువరా । ఆ
నందమున । నిర్విషయుడవగుచునుండరా ।అమృతంబుగ్రోలిసు । సర్వరూ
పమొందియుండరా । నిర్వికారనిరాలంబనిత్యనిర్మలనిరుపమాన । నిర్విశే
షుడవగుచు యోగనిదురతోవిలసిల్లుచున్న ॥ ఆద ॥ ౩ ॥ అరుదేశములను
దాటరా । యేకాంగివైపది । యారుకళల నొకటిజేయరా । సుషుమ్నబిళ
ద్వారములోతొంగిచూడరా । రమణియ్యసహా । స్రారకమలమందుజేర
రా । శాంభవి ముద్రాధారణంబుబడశియుండరా । యిరుపార్శ్వముల
ను । దారుచున్నదులపొందరా । సోహంబనెడు । తారక మంత్రముప
ఠించరా । విజ్ఞానఘనసం । సారసౌఖ్య మనుభవించరా । నారదాదిబ్ర
హ్మమునులు । నలినసంభవ ముఖులుగొలువ । వీరమోహిని దేవతకువిభు
డుతానైవెలుగుచున్న ॥ ఆది ॥ ౪ ॥ పంచభూతముల జయించరా । లో
ష్టంబుత్త । కాంచనంబుసముచేయరా । పరవనితలపై । వాంచలన్ని
విడచియుండరా । ననునీవుగా । భావించివాదము ఖేదముమానరా ।కల్యా
ణసుగుణ । లాంఛనంబుగలిగియుండరా । లక్ష్యార్థమెరిగి । పంచకోశ
ములనుమించరా । వాచ్యార్థమునిగ్ర । హించియంతర్దృష్టినిల్పరా ।
బ్రహ్మంబునీవై । పంచకోశములను జూడరా । పంచవహ్ని వేంకటగు
రుపాదపద్మయుగళము శే । వించిపంచముఖములుగల । విహగనాథునిమీ
దనున్న ॥ ఆది ॥ ౫ ॥ వ్యోమమార్గమందునిల్వరా । ఆమీదనుపరంధాము
డవైమెరయుచుండరా । యన్నాళ్ళకైన । భూమిమండలముకురాకురా ।

నిరంతరాత్మా । రాముడవై ప్రకాశించరా । దురితాంధకారవి । రాము
డవై సంతసిల్లరా । శమాదిగుణస్తోముడవై నిలచియుండరా । యోగీంద్ర
సార్వ । భౌముడవై యొప్పియుండరా । ఆనందజలధిసోముడవై జూచుచుం
డరా । సోమసూర్యలోచనుండై । నామరూపవిలక్షణుండై । ప్రేమతో వె
ల్లాలచెంచు । రామకవిని నేలుచున్నది ॥ ౬ ॥

యిందుస్తాని బ్యాకు రాగం - రూపక తాళం.

పరమాత్మునిసౌందర్యముకనరా। జీవా ।యిరువదయిదింటిపైన వె
లుగుచున్నది।యరుకమరపుల నెరిగిసదా వెలుగుచున్నది ॥ పర ॥ ౧ ॥అమృ
తజలధియందువాల । లాడుచున్నది । అమృతపాన పరవశులకునందుచు
న్నది ॥ పర ॥ ౨ ॥ మేరుపర్వతాగ్రమందు మెరయుచున్నది । భూరిసహ
స్రారమందుపొందియున్నది ॥ పర ॥ ౩ ॥ జాగ్రదాద్యవస్థలకుసాక్షియై
నది । వుగ్రకర్మలకెల్ల జూడనోపరానిది ॥ ౪ ॥ యిట్టిదట్టిదనుచుగణి।యిం
చరానిది । మట్టుమితములేక సర్వోత్కృష్టమైనది ॥ పర ॥ ౫ ॥పంచకో
శములకుమించిప్రబలుచున్నది । పంచవహ్ని వేంకటగురుబ్రహ్మమైనది॥ప
రమాత్మునిసౌందర్యముగనరాజీవా ॥ ౬ ॥

ధన్యాసి రాగం-ఆది తాళం.

అమృతముపానముజేయనిజ్ఞానము । అజ్ఞానమురాజీవా । నమ్ర
భావమునగురుకృపనొందియు। అమృతనాడిరంధ్రమునస్రవించెటి॥అమృ॥
౧ ॥ చూపునుమనసునుయేకముజేయకసుఖములేదుజీవా । వ్యాపకమైపరి
పూర్ణతేజమున । ఆపోజ్యోతినివెలుగగజేశెటి ॥ అమృ ॥ ౨ ॥ముక్తికాం
తనుపొందకజీవ । న్ముక్తిలేదుజీవా । శక్తిపురుషసంయోగహితంబై । భ
క్తులకెల్లనుజీవనకరమగు ॥ అమృ ॥ ౩ ॥ శిద్ధుండగువేంకటగురునెరుగక।
శిద్ధించదుజీవా। శుద్ధస్ఫటికాకారంబై పరిశుద్ధమగుచుక్షీరాబ్ధిలోనుండేటి॥
అమృ ॥ ౪ ॥ పంచదశాక్షరిదెలియనివానికి । భవముబోదుజీవా । చెంచు
రామకవికనవరతంబునుజన్మభూమియిదియనిగుగుతెరుగుచు ॥ అమృ॥ ౫॥

నాదరామక్రియరాగం-అట తాళం.

స్వామినిజూడుముజీవా । గురుని నీమముదప్పెలె నీకేదిదోవా ॥
స్వామినిజూడుముజీవా॥ వ్యోమాదిపంచభూతంబులకంటక। వెలుగుచువ్యా
పించియున్నాడురా । కామాంధకారంబులోజిక్కిపడియున్నకర్మయో
గులువానిగనలేరురా।గురు ॥ స్వామిని ॥ ౧ ॥ యిరువదినాలుగువీధులుగలి

గన । పరమపదమునందున్నాఁడురా పరమహంసనుగూడి । ధ్యానంబు
జేయని । పాపకర్ములువానికగనలేరురా।గురు॥ స్వామిని ॥ ౨ ॥ చండాంశు
చంద్రమండలములనడుమను । చక్రతీర్థమునందున్నాఁడురా । రెండు
నొక్కటిజేయనేరనిమాయాపా । షండనరులువానికగనలేరురా । గురు ॥
స్వామిని ॥ ౩ ॥ గంగాయమునాసరస్వతులుగలసినచోట । బంగారుమేడ
లోయున్నాఁడురా । అంగలింగనులసర్మములెఱిఁగని ।అతిమూఢాత్మ
లువానికగనలేరురా ।గురు॥ స్వామిని ॥ ౪ ॥ అండాండపిండాండబ్రహ్మాండ
ములలోన । పండువెన్నెలకీలినున్నాఁడురా । కుండలిస్థానంబుభేదించనేర
ని । క్రూరజనులువానికగనలేరురా ।గురు॥ స్వామిని ॥ ౫॥ ఆరుకొండలతు
దను । వేయుశిఖరముల । మేరుపర్వతమందున్నాఁడురా ఘోరమైనట్టి
సంసారసాగరమందు । కూలేటివారుగురిగనలేరురా । గురు ॥ స్వామిని॥
౬ ॥ అంతర్బహిర్మధ్యలక్ష్యాగ్రములలోన । ఆత్మారాముఁడుతానైయు
న్నాఁడురా। శాంతశమదమాదిసద్గుణములులేని । జడులెన్నటికివానికగనలే
రురా ।గురు॥ స్వామిని ॥ ౭ ॥ తత్వమస్యాదిమహావాక్యరూపమై । తారక
బ్రహ్మమైయున్నాఁడురా । సత్వరజస్తమోగుణములుగెలువని । చపల
చిత్తులువానికగనలేరురా । గురు॥ స్వామిని ॥ ౮ ॥ జాగ్రత్స్వప్నసుషుప్తుల
కుసాక్షిభూతమై । సకలాంతర్యామియైయున్నాఁడురా । నిగ్రహించలే
నియింద్రియంబులుగల । నీచనరులువానికగనలేరురా ।గురు॥ స్వామిని ॥౯ ॥
ప్రకటపరాపరప్రకృతులకంటెక । ప్రణవస్వరూపమైయున్నాఁడురా ।స
కలయోనులయందుబుట్టినచ్చేటికర్మ । సాధులెల్లనుగనలేరురా ।గురు॥
స్వామిని ॥ ౧౦ ॥ సృష్టిస్థితిప్రళయవ్యాపారములకెల్ల । సూత్రధారియు
తానైయున్నాఁడురా। కష్టసుఖములచేతతల్లడిల్లుచునున్న।కపటచిత్తులువా
నికగనలేరురా ।గురు॥ స్వామిని ॥ ౧౧ ॥ మెఱుకమరపులనెరిగిస్వచ్ఛప్రకా
శమై । యెప్పుడునొకరీతినున్నాఁడురా । తిరిగితిరిగిసకలశిలలకుమ్రొక్కె
టి । దీనజనులువానికగనలేరురా । గురు ॥ స్వామిని ॥ ౧౨ ॥ నిర్వికారనిరా
లంబచైతన్యమై । సర్వపరిపూర్ణుడైయున్నాఁడురా । సర్వశాస్త్రరూపం
బులలోనబడియున్న।గర్వాంధకులువానికగనలేరురా।గురు॥స్వామిని॥౧౩ ॥
ధరణిలోవెల్లాలచెందురామకవికి । తల్లిదండ్రియుతానైయున్నాఁడురా।ప
రకాంతలనుమరిగిసకలబాధలనొందె । గురుదూషణులువానికగనలేరురా ।
గురు ॥స్వామినిజూడుమజీవా । గురునిమమ్ముదప్పితేనీకేదిదోవా ॥౧౪॥

తోడిరాగము - అటతాళం.

వాదములేలా శాస్త్రపురాణ । భేదములేలా । నాదానుసంధాన మోదివై సిరతము । నాదిశక్తిని నీలో నాలోకించి తేచాలు ॥వాదము॥౧॥ మనసుమారుతమూ । ఒకటిగ జేశి । వినువీథిగనుమూ । ఘనమైన రాజయోగము ధరియించియు । సనిముషత్వమునొందియానందించగరాదా ॥వాదము ॥౨॥ అంతర్ముఖుడవై జూచుచుపరమ । శాంతసుమతివై । చింతలన్నియు విడచి । చిత్కళామయమైన । కాంతిలోనిలచి । యేకాంత మొంది తేచాలు ॥ వాదము ॥ ౩ ॥ పంచాక్షరములూ । గురు తెరిగి శ్రేవించి తే మేలూ। పంచాగ్ని వేంకటపరమగురునాధుని । గాంచిభావించిపూజించియుండినజాలువాదములేలా । శాస్త్రపురాణభేదములేలా ॥ ౪॥

ముఖారిరాగం - అటతాళం.

సత్తామాత్రముగోప్యమూ । సాధించినీవు శోధింపుమూ । జీవా । ప్రవృత్తినిబుట్టించిప్రబలింపజేసిన । పరమేశుడుండగనూ । వృత్తిచేతనువస్త్రదానమిచ్చితిననే । పూహ నీకెందుకురా ॥ సత్తామా ॥ ౧ ॥ ద్రవ్యమూలంబైన । పైడినేర్పరిచిన దైవమొకడుండగనూ । జీవా । ద్రవ్యదానమునిచ్చెదాతను నేననే । దర్పమునీకేలరా ॥సత్తామా॥౨॥ధాన్యముగల్పించి । ధరణిపై బెంచేటిధన్యాత్ముడుండగనూ । జీవా । మాన్యుడవై అన్నదానమిచ్చితిననే । మదమునీకెందుకురా । సత్తామా ॥ ౩ ॥ మహిని నేర్పరచి యీజగములనిచ్చిన । మాధవుండుడగనూ । జీవా । గృహము దానముజేశేధీరుని నేననే । అహమునీకెందుకురా ॥ సత్తామా ॥ ౪ ॥పంచాగ్ని వేంకటనారసింహగురుడు । బ్రహ్మమైయుండగనూ । యీప్రప । పంచమెల్ల తిరిగితిరిగిశిలలకుమ్రొక్కేదీనత్వమెందుకురా ॥ సత్తామా ॥ ౫ ॥

అసావేరిరాగం - అటతాళం.

యీమాయావాదులకు । పరమసౌఖ్యము లేదు । మెన్నాళ్ళకును జీవా । కామక్రోధంబులు । వర్జించిరామని । కన్నులుమూయుచుపలుకకుండుటే కాని ॥ యీ ॥ ౧ ॥ తనువుధనముశాశ్వతము గాదంచునుపరుల । కనువుగబోధింపుచూ । అనుదినముసుకొందరితరధనంబులు । అపహరింపుచు చపలచిత్తులై యున్నారు ॥ యీ ॥౨॥ ఇలలో వేశ్యాస్త్రీసంగమముదోషమటంచునితరులకును దెల్పుచూ । యిలరంగకొందరు యజ్ఞకరల్మజేశి । యమరవేశ్యలబొంది హతమై పోచున్నారు ॥ యీ ॥ ౩ ॥ విష

యభోగంబులనిత్యములని శాస్త్రవిధు లెల్ల దెల్పుచునూ। విషయతృష్ణల చేత
వేధనొందుచుకొంద । రేపాత్రిమ్మనతిదుఃఖమున బొందుచున్నారు ॥ యీ ॥
॥ ౪ ॥ పంచాక్షరీమంత్ర పారాయణుల మనిషరులకుపదేశింపుచూ । పం
చాగ్ని వేంకటగురుని గానగలేక । పాపాత్ములై కొందరవనిలో యున్నా
రు ॥ యీ ॥ ౫ ॥

జంఝూటిరాగం - అటతాళం.

యిదిగోరగురుకీలకమూ । జీవా । పదిలముగానుభజించుసంతత
మూ । చెదరని కైవల్యపదమూ । నీదు । హృదయము పవనమొక్కటిగా
జేయుమూ ॥ యిది ॥ ౧ ॥ మెనిమిదిపొరలు గలిగుండూ । పండు । విను
వీధిలో శుభ్రముగ పండియుండూ । మునులకైనను అందకుండూ । సద్గు
రుని చేతనదియు లభింపబడుచుండూ ॥ యిది ॥ ౨ ॥ కుండలీస్థానంబునం
దూ । యీబ్ర । హ్మాండజాలము లెల్ల గలిగిలయమొందూ । పండువెన్నె
లగాయుచుండూ । నీవా మండలమందున వీక్షింపుచుండూ ॥ యిది ॥ ౩ ॥
ఆరుచక్రముల మార్గంబూ । దాటి । మేరు చక్రమునందు జేయుతపం
బూ । తారక యోగాంజనంబూ । వేశి । దూరదృష్టిచేత జూడునిరతం
బూ ॥ యిది ॥ ౪ ॥ యేడులోకంబులు దాటూ । నీవూ । మూడుకొండల
తాల్మిచేతనుమీటూ । మూడురహితమైనచోటూ । జీవా । కీడులేనితా
వు । యదినీకునేటూ ॥ యిది ॥ ౫ ॥ పశ్చిమద్వారవైభవమూ । నీకు ।
నిశ్చలమార్గము । జ్ఞానానుభవమూ । సచ్చిదానందలక్షణమూ । అదె ।
నిశ్చయమనుకుంటె । నీకేమిభయమూ ॥ యిది ॥ ౬ ॥ నిదురజాలించుసం
తతమూ । నీవూ । నిదురలోపలనున్న । నిజముగనుగొనుమూ । హృద
యాకాశములో జూడుమూ । నీవుపదినాదములను శూన్యంబు జేయుమూ॥
యిది ॥ ౭ ॥ పరమసుషుమ్నాదేశమూ । నీకు । నిరుపమబోధసుఖోపవే
శమూ । తరణికోటిప్రకాశమూ । నిత్య । నిరతిశయంబైనచిద్విలాస
మూ ॥ యిది ॥ ౮ ॥ పంచకోశవ్యతిరిక్తంబూ । నిష్ప్రపంచనిరంజననిర్వి
కారంబూ । చెంచురామ కవిసౌఖ్యంబూ । చూడు । పంచాగ్ని వేంకట
గురునిరూపంబూ ॥ యిది ॥ ౯ ॥

హిందూస్థానిబ్యాకురాగము - రూపకతాళం.

యింతమాత్రభోగమునకు యేలరయీ మోహమూ । సంతతంబు
గాదుయీసంసారము నింద్రజాలమూ । చింతల నెడగహనమందు। చిక్కు

టకుమూలమూ ॥ యింత ॥ ౧ ॥ రాతిబొమ్మ కుబూజజేశితే । నీతులేమైనపల్కునా । నూతిలోనమునిగితేతన। రోతవిడిచిపోవునా । కోతిచేష్టలుజేసితుదకుమాలిపోవుటనిజమురా ॥ యింత ॥ ౨ ॥ వూపిరిబిగబట్టితేతన। పాపమెల్లనుబోవునా । పాపపుణ్యకర్మములు । ప్రతిఫలించక పోవునా । చూపురూపునుదెలియలేక స్రుక్కిపోవుటనిజమురా ॥ యింత ॥ ౩ ॥ కన్నమూశిపలుకకున్నకారణంబునెరుగునా । కన్నయోనులందుబుట్టి । కష్టపడకపోవునా । యెన్నిసాధనులున్న తుదకు । వ్యర్థమయ్యేపోవురా । యింత ॥ ౪ ॥ వేంకటగురుభజనలేని వేదమార్గములేలరా । శంకరజీవైక్యపదవి । జెంది సుఖమునొందునా । యింకనైన నిజముదెలసి । శంఖలన్నియుమానరా ॥ యింత ॥ ౫ ॥

శహానరాగం - ఆదితాళం.

మాటిమాటికివ్యర్థా । మాటలేలరజీవా । మాటమరచినవాడె । మనకుసద్గురుడౌరా ॥ మా ॥ ౧ ॥ మాటలే వేదములు । మాటలే మంత్రములు । మాటలాడేటివానిమర్మముదెలియవలెరా ॥ మా ॥ ౨ ॥ మాటలేధర్మములు । మాటలేకర్మములు । మాటయేదిక్కునుండి మనకువినుపించురా ॥ మా ॥ ౩ ॥ మాటలేజపములు । మాటలే తపములు । మాటలేనిచోటనుమనమునివసించవలెరా ॥ మా ॥ ౪ । మాటలేయజ్ఞములు । మాటలేయోగములు । మాటలేని జపంబు । మనము జేయంగవలెరా ॥ మా ॥ ౫ ॥ మాటలేసుఖములు । మాటలే దుఃఖములు । మాట వేంకటగురునిమహిమని తెలియవలెరా ॥ మా ॥ ౬ ॥

పూర్ణషడ్జమరాగం - ఆదితాళం.

శాంతమేతపమనియెరుగరా । సకలయోగిగణముకు । శాంత॥౧॥ అంతుదెలియని ప్రకృతినిదగిలియునీవూ। చింతశేయలేవు ॥ శాంత ॥ ౧ ॥ మౌనమే జపమని తెలియరా । జ్ఞానయోగమందు । మౌనమే జపమని తెలియరా । ధ్యాన ధారణాయోగములన్నియునీవూ । ఫూనియుండలేవు ॥ శాంత ॥ ౨ ॥ బోధమే సుఖమని యెంచరా । సాధుజనులకెల్ల । బోధమే సుఖమనియెంచరా । బాధకరములగువ్రతములయెంచుననీవూ । వేధనొందలేవుశాంత ॥ ౩ ॥ వాంఛలన్నివిడచియుండరా । వారిజాక్షులందు। వాంఛలన్నివిడచియుండరా । పంచవహ్నివేంకటగురు పదములునీవూ । గాంచికొల్వవలయూ ॥ శాంత ॥ ౪ ॥

నీలాంబరిరాగం - ఆదితాళం.

పరమానందపదవి । గనుగొనరా పరమానందపదవి । గురుపదాబ్జములమకరందము సేవించి । తరణిచంద్రమండలములునీలో గాంచి । నిరుపమానసౌషుమ్న మార్గమున । నిలచినీవులక్ష్యార్థముగని ॥ పరమా॥౧॥ సోహమనెడుమంత్రానుష్ఠానము జేసి । సుఖమును దుఃఖము । సమమని మదిదలపోసి । దేహధర్మగుణరాశినిదగులక । ధీవిలాస సాక్షిత్వమునీవై ॥ పరమానంద ॥ ౨ ॥ సోమసూర్యచంద్రంబుల రెంటనిగలిపి । వ్యోమకేశునేత్రంబునదృష్టినినిలిపి । భూమిజలము మొదలైనభూతముల । పురములైదిటనిదాటియు ఘన ॥ పరమా ॥ ౩ ॥ పంచగగనముల దహరమునసుసమయించి । ప్రణవనాదమును మనమునననుసంధించి । పంచశక్తులను పదిలపరచుకుని । చెంచురామకవివరునినిమురియకనా । నందపదవి ॥ ౪॥ పంచవహ్నివేంకటగురు పదములునమ్మి । ప్రకృతిగుణములను బాయగనెగరగజిమ్మి ।పంచదశినిమెడబాయకదలచుచు । కాంచనాద్రిశిఖరంబుననిలచి సదానందపదవి । గనుగొనరా ॥ పరమా ॥ ౫ ॥

భైరవిరాగం - రూపకతాళం.

వేంకటదేశికునిజూడరా । విశదముగజీవా ॥వేం॥ శంకరబ్రహ్మేంద్రసూర్యచంద్రదహనతేజములను । పొంకముగనువెలుగజేసి । పూర్ణుడైవ్యాపించి రాజిల్లుచున్నట్టి ॥ వేం ॥ ౧ ॥ ఆరుశక్తులను జయించరా । నిగమాంతవిద్యా । సారమెల్లనుభుజియించరా । ఆరువేసములనువిడచి। అయిదు హారులగట్టివేసి । ధారణాయోగంబుచేత । దహరాకాశంబున తపమాచరింపుచు ॥ వేం ॥ ౨ ॥ పంచపక్షుల నడకనిల్పరా । ద్విదళాబ్జమును భేదించిసుషుమ్నబిలముదూరరా । పాంచజన్యశంఖమునుపూరించి పరమభక్తుడైన । చెంచురామకవినివిమల । శాంతమూర్తినిజేయదలచికరుణించిన ॥ వేం ॥ ౩ ॥

ముఖారిరాగం - అటతాళం.

యేమివిననివారిధన్యులుభువిలోన । యోచించిమదిజూడరా । కామముతోహరిశ్చంద్రమహరాజు । కథలెల్లవినినరులూ । యేమాత్రమైనను సత్యముల్ బలుకక । యెపుడుమిథ్యావాదులైకూలిపోయినారు ॥యే॥ ౧ ॥ కడుధర్మచరితుడౌ పాండుభూపతిసుతుని । కథలన్నివినినరులూ । పుడమిలోధర్మమొక్కటైనను జరపక । జడులైయధర్మములె సలుపుచును

న్నారు ॥ యే ॥ ౨ ॥ బలికర్ణశిబ్యాదిపరమదాతలకథలు । బరువడివినిజ
నులూ ।కలిగినమాత్రమునతిథిజనులకైన ।కాసైననివ్వకనీచులైపోయినారు
యే॥ ౩ ॥ ఘనుడగుసారంగధరమహీపతియొక్క । కథలెల్లవినినరులూ ।
అనవరతముపరస్త్రీలనురమియించి । అతికాములైధనమునార్జించుచున్నా
రు ॥యే॥౪॥ పంచాగ్నివేంకటనరశింహదేశికుని ।ప్రజ్ఞలువినినరులూ ।పం
చాక్షరీమంత్రపఠనమైనాగాని ।వాంచించనేరకచెడిపోవుచున్నారు ॥యే
మీవిననివారేధన్యులుభువిలోనయోచించిమరిచూడరా॥౫॥

జంఝూటిరాగం-అటతాళం.

సంపూర్ణజ్ఞానలేశంబుతోసరియానె ।శతకోటిధనరాశివోజీవా
పెంపుజేశిధనముకూడపెట్టితుదకు । పేరైనలేకుండుపోజీవా ॥సం ॥౧ ॥
వైరాగ్యసౌఖ్యలేశంబుతోసమమానె । వనితలభోగమువోజీవా । ధారు
ణిలోయజ్ఞకర్మలుచేశితే । ధరలోమరలజన్మింతురుజీవా ॥సం॥ ౨ ॥ లలిత
గురునిభక్తిలవముతోసరియానె ।తలిదండ్రికరుణలువోజీవా । చలచిత్తము
నుగలిగియిలసౌఖ్యములచేత । చెడిపోవుచున్నారువోజీవా ॥సం॥ ౩॥ వేం
కటగురువర్యశిష్యునిబోలునే । విపులేంద్రవర్యుడువోజీవా । సంకరమత
ములనమ్మియుండితుదకు । సార్వకాలముదుఃఖపడియేరురా ॥సం ॥ ౪ ॥

శహనరాగం - ఆదితాళం.

గురుభక్తిగలిగినట్టి । గుణవంతునికంటెను । సరిజూడనేపుణ్యాత్ము
సామ్యమెందైనలేదు ॥ గురు ॥ ౧ ॥ శ్రీరాజయోగాబ్ధిచెంద్రుడైనయోగి
కి । నేరాజరాజుసామ్యమెందైనలేదుజీవా ॥ గురు ॥ ౨ ॥ పాపపుణ్య వి
చారపరుడైనబుధునకు । నేపండితుని సామ్యమెందైనలేదుజీవా ॥ గురు ॥
౩ ॥ వాశికెక్కినసత్యవాక్యసంపన్నునకు । నేసంపన్నునిసామ్యమెందైన
లేదుజీవా ॥ గురు॥ ౪॥పంచాగ్నివేంకటబ్రహ్మర్యమూర్తికన్న।మించినదై
వము । మేదినిలోనలేదు ॥ గురు ॥ ౫ ॥

యింమస్తానిజంఝూటిరాగం-అటతాళం.

గురుమంత్రమూదెలియవలెరా । గురుపాదతీర్థముగోలంగవలె
రా॥గురు॥పరమజ్ఞానముగలిగే।పర్యంతమునిత్య । నిరతిశయంబైనాబోధ
గావలెరా॥గురు॥౧॥ నాల్గుసాధనములు।సయముగసాధించి।వెలుగునుచీక
టినెరుగంగవలెరా॥గురు॥౨॥వైరాగ్యోపరతులవనరుగబొందియు।వైరుల
నార్గురివధియించవలెరా ॥గురు ॥ ౩ ॥ మృత్యువునొందక । మూడుకాల

ములందు । నిత్యుడైయుండేటి । నీతిగనవలెరా॥గురు॥ ౪ ॥ అజరుద్రనా
రాయణాదిమూర్తులనెల్ల ।సృజనజేశినవానిజూడంగవలెరా ॥గురు॥ ౫ ॥ఆ
కాశవాయువులగ్నిజలభూములు । యేకాంతముననీలోవెదుకంగవలెరా॥
గురు॥ ౬ ॥ సృష్టికిపూర్వముసూర్యచంద్రములే । నిష్టతోనుండెనోనెరు
గంగవలెరా॥గురు॥ ౭ ॥మింటచిత్తర్వులుమెరయగవ్రాశియు। వెంటనెతుడి
చెటి।విభునిగనవలెరా॥గురు॥౮ ॥ పంచాగ్నికులదుగ్ధపారావారమునందు।
మించ్చినచంద్రునిగాంచంగవలెరా ॥ గురుమంత్రమూ జెలియవలెరా ॥ ౯॥

నాదరామక్రియరాగం-అటతాళం

యీమాయనిజమొకల్లానా। గురు । స్వామీయీమాయాయెందుం
డివొచ్చెనో ॥యీ॥ భూమిలోపలసకలస్త్రీపురుషరూపముల ।బుట్టింపనొ
కడంటినిదిగాకమరియీభూమిభారముదాల్చిపోషింపనొకడంట । తామ
సంబునసురలజంపనొకడంటా ॥యీ॥ ౧ ॥ కర్మజీవులనెల్లకాలపాశము
చేత । గట్టిమెవడోనొకడుగొనిపోవునంటా । ధర్మమెల్లనుదెలసిజీవకో
టినిబట్టి । దండనజేశెటివాడొక్కడంటా ॥ యీ ॥ ౨ ॥పరమాత్ముడొక
డంటజీవాత్ముడొకడంట । పరమపదమువేరేయున్నదంటా । పరమాత్మ
నెరిగినజీవునిమాతలు । పరమపదమునకుగొనిపోదురంటా ॥ యీ ॥ ౩ ॥క
ర్మజేశితెగానికడతేరలేరంట । కర్మనిష్టుండైనజీవుడొకడంటా । కర్మభ్ర
ష్టుండైతెనరకమునపడునంట ।కర్మకాండయువిడువపనికిరాదంటా ॥యీ॥
౪ ॥ తానుప్రాణముయిచ్చివుపచారములుజేశి । ధ్యానించితెశిలలుఫలమి
చ్చునంటా। తానుబ్రహ్మయజ్ఞపారాయణుండంట । తనుస్వర్గలోకంబున
కుజేరునంటా ॥ యీ॥ ౫ ॥ మరికాశీగంగలోస్నానమొనరించితె । దురి
తముల్ దొలగిపరిశుద్ధుడగునంటా । ధరణిలో యితరతీర్థములన్నియిటు
వంటి । పరిశుద్ధమైనట్టిజలముగాదంటా ॥యీ॥ ౬ ॥ పితురుదేవతలతాన
ర్చించుకుంటెను పితురుదేవతలధోగతికిజనునంటా । శృతులుశాస్త్రంబు
లు । చదువనివానికి। సుజ్ఞానమెన్నాళ్లకునుగల్గదంటా ॥యీ ॥ ౭ ॥ త
నవంశాచారంబుతనుతప్పరాదంట ।తనతండ్రివలెతానునడవవలెనంటా।
తనుబ్రాహ్మణోత్తముడంటశూద్రాన్నంబు । తనుభుజించినపిదపశూద్రు
డగునంటా ॥యీ॥ ౮ ॥ సుతులుగలుగకున్న సుఖగతులులేవంట । సతిన
ష్టమైతెనపత్నీకుడంటా । సతులులేకుండిన పూజ్యుండుగాడంట । సుతుల
వలనతనకుసుఖమమరునంటా॥యీ॥౯॥ పుట్టినప్పుడుగోత్రజులకెల్లపురుడం

ట । గిట్టినప్పుడుమరలసూతకమంటా । పుట్టినచ్చేటివాడుయెవడో జెప్పుమ టన్న । మట్టుయెవ్వరికిదెలియలేదంటా ॥ యీ ॥ ౧౦ ॥ ముట్టుముట్టుకు స్త్రీలముట్టుకోరాదంట । ముట్టుబ్రహ్మహత్యపాతకమంటా । ముట్టైన నాల్గుదివసంబులుజరిగితె । ముట్టుశరీరంబులోనలేదంటా ॥ యీ ॥ ౧౧ ॥ ముట్టైననాల్గుదివసంబులుజరిగితె । ముట్టకుంటేపతికి బహుదోషమంటా । ముట్టు యేవొస్తువో నేత్రావునుండునో । గుట్టుజెప్పుమన్ననదితెలియదంటా ॥ యీ ॥ ౧౨ ॥ పంచాగ్నివేంకటనరహరిగురుపాద । పద్మయుగంబుశే వించరాదంటా । చెంచురామకవియనేనామమొకటంట । జగములన్ని యునిత్యమైనిల్చునంటా ॥ యీ ॥ ౧౩ ॥

ముఖారిరాగం-అటతాళం.

బ్రహ్మజాతికలచిన్నది । ప్రణవబ్రహ్మమందిరముననున్నది । బ్ర హ్మరుషులకైనపట్టుబడకున్నది । బ్రహ్మేంద్రాదులకెల్ల పరమార్థమై నది ॥ బ్రం ॥ ౧ ॥ నామరూపంబులులేనిది । సర్వకామాతురులకుదూరమైన ది । భూమినిజలమును । వ్యోమవాయువులను । సోమసూర్యాగ్నులసోకక యున్నది ॥ బ్రం ॥ ౨ ॥ మాయతోపొందెపుడులేనిదీ । దానిమాయయవరికి దెలియకున్నది । యేయుపాధులులేకవెలుగుచునున్నది । కాయేంద్రియ ప్రాణగణములులేనిది ॥ బ్రం ॥ ౩ ॥ అతిసూక్ష్మమైదెలియకున్నది । చిన్మయా నందరూపమైయున్నది । మతభేదములచేత । మనసుకురానిది । అతులిత తేజమైయద్భుతమైనది ॥ బ్రం ॥ ౪ ॥ యరుకమరవులమించియున్నది । దా నినెరిగెటియుక్తిలేకున్నది । పరమజ్ఞానులకైనభావించడానకు । తరముగా నిదిలోకధర్మముగానిది ॥ బ్రం ॥ ౫ ॥ నాదబిందుకళలులేనిది । తర్కవాదంబు లకుతెలియరానిది । ఖేదమోదంబులువేధలులేనిది । పాదుమొన్నడులేక భాశిల్లుచున్నది ॥ బ్రం ॥ ౬ ॥ యేకమైపరిపూర్ణమైనది । దానికేసామ్యమును చెప్పరానిది । సాకారరహితమైసత్యమైశుద్ధమై । ఆకాశాతీతమైఅచ లమైయున్నది ॥ బ్రం ॥ ౭ ॥ సృష్టికిపూర్వమునున్నది । మరలసృష్టిబోయి నవెనుకనున్నది । సృష్టికాలమందుస్వప్రకాశముతోడ । వ్యష్టిసమష్టినియె నయకనున్నది ॥ బ్రం ॥ ౮ ॥ పంచభూతంబులుగానిది । సర్వబ్రహ్మాం డములుతానైయున్నది । పంచాగ్నివేంకటపరమదేశికుని । గాంచితెలి యలుగగనుపించుచున్నది ॥ బ్రం ॥ ౯ ॥ పంచకోశంబులులేనిది । నిష్ప్రపంచ

మైనిరవేద్యమైనది । చెంచురామకవిజేశినదుష్కర్మ । సంచితంబులనెల్ల
శమియింపుచున్నది ॥ బ్ర ॥ ౧౦ ॥

సురటరాగం- అటతాళం.

పరమేశ్వరునినీలోగన గాపరమపదముజేరరా । వోజీవా॥ పర॥ ధ
రణీమొదలైనభూతంబులైదింటిని । దాటిమార్గముజూడరా। చిత్పురమం
దు । పరమహంసనుగూడరా । మాయనురోశి । యిరువదైదింటికినిసాక్షి
గా। వెలుగుచునుకాలత్రయంబున । నిరతశయవైభవముగలిగివినిర్మలుండై
నిలచియున్న ॥పర॥ ౧ ॥ ఐహికాముష్మికభోగములయందు । నాశలని
జించరా । తాపత్రయదాహముశమియించరా । నిరతంబుహం।సోహ
మనుమంత్రార్థఃమునుపరి । శోధనంబునుజేశివిమల । విదేహకైవల్యామృ
తంబును । దిటవుగాపానంబుజేయుచు ॥పర॥ ౨ ॥ అండాండపిండాండబ్ర
హ్మాండములునిలచి । యుండెసూత్రముగానరా । దహరాకాశ ।మండల
మునగలయరా । యల్లప్పటికి । కుండలీస్థానంబునందున । కోటిసూర్యప్ర
భలతోడను । నిండిసప్తావరణములలో । నిశ్చలంబుగవెలుగుచుండెటి॥పర॥
౩ ॥ పంచాగ్నులవేంకటార్యస్వరూపమై । పంచకోశాతీతమై।యసమా
నంబై । పరమబ్రహ్మానందమై । నిరవేద్యమై । చెంచురామకవిప్రసన్న
విశేషచిత్సుఖరూపకంబై । పంచదశిమంత్రానుభవమును। భావమందున
పొందజేశెటి ॥ పరమేశ్వరునినీలోగనరా । పరమపదమునజేరరా ॥౪॥

ఆనందభైరవిరాగం- ఆదితాళం.

పరిపూర్ణానందసుఖముపొందరా।జీవా। పరమగురునిబోధనొందరా ।స
ర్వ।దురితకర్మంబులన్నిమానరా।నిత్య। నిరతిశయసమాధిబూనరా ।జీవా।
పరకాంతలపైమమతవీడరా।మహా ।పరమశాంతత్వమునగూడరా ।జీవా।
గురుమంత్రపారాయణముజేయరా । ప్రకృతిపురుషులకనులురెండుమూ
యరా।నిత్య।నిరుపమరాజయోగనియతిదప్పక సర్వ॥పరి॥౧॥కామాదివైరుల
నుద్రుంచరా।నీలో।ధీమానసములవృత్తులణచరా। మోక్షకాముండవగుచు
ప్రకాశించరా।ఆత్మారాముండవగుచుచరియించరా । పరంధాముండవగు
చుసంతసించరా।రామనామమునుమదిలోనెప్పుడునుంచరా ।సకల।నీమమ్ముల
నుపరిహరించరా।బుధసు। త్రాముండవగుచుసంచరించరా।రూప।నామగు
ణధర్మములునాకులేవనిసర్వ॥పరి॥౨॥ చూపుమనసునొకటిజేయరా ॥సర్వ॥
రూపవిలాసములుమాయరా । కంటి। పాపలోపలదృష్టినిల్పరా।సర్వ।వ్యా

పకమైనతపముసల్పరా ।నీవు । అపోజ్యోతిని యవలోకించరా । మూడుశా
పురంబులు దొలగించరా ।గురుని శ్రీపాదములకుపూజశేయరా । రెండు
దీపమ్ములనువకటిజేయరా । జీవా। తాపత్రయములచేదగిలివతిరించకను ॥
పరి॥ ౩॥మండలత్రయమును దాటరా । అండపిండబ్రహ్మాండములమీటరా।
నీవుపండువెన్నెలబయలు గాంచరా। పూర్వ। కుండలిశక్తిని భేదించరా ।
గగన। మండలమునపైనిల్వరా ।ఘనవే। దండతండమ్ములనుగెల్వరా । కో
టి । చండాంశుభాసురంబుచూడరా । నీలోనుండేటిమాయావతినివీడ
రా । నీవునిండుసమాధిలోననిదురదెలిశిసర్వ ॥ పరి॥ ౪ ॥ ఆరుదేశంబులు
శోధించరా ।ఘనసం। సారవృక్షమూలముగాంచరా। సహస్రారచక్రము
నుసందర్శించరా । మహామ్మేరుపర్వతబిళముగూరరా । సర్వాధారపీ
ఠంబుపైనజేరరా । నిర్వికారుండవగుచునిలచియుండరా । వేదసారార్థజ్ఞ
ఙ్ఞానమునపొందరా । పదియారుకళలకుపైనమించరా । మహాధీరుండవై
సాషుమ్నదేశమ్మందునసర్వ ॥పరి॥ ౫ ॥ అస్తంగతాశుండవైయుండరా ।
నీకు । స్వస్వాతమేదొదెలశియుండరా। బ్రహ్మోపాస్తిచేరాజిల్లుచునుండ
రా। నీవుఅస్తోకవైరాగ్యముబూనరా। యీసమస్తభోగములన్నిమానరా
చిదచిద్వస్తుతత్వజ్ఞానివైయుండరా । సుప్రశస్తమహిమగలిగియుండరా।
నీవునిస్తుత్యభావమెల్లమానరా । సర్వావస్థాతీతమైవట్టివసతి గురుతె ।
రిగిసర్వ ॥పరి॥ ౬ ॥ పంచకోశములగతినిగానరా। నిష్ప్రపంచజ్ఞానిమెప్పు
డూబూనరా ।నీలో । పంచభూతంబులబంధించరా। విలసత్పంచాకాశ
ములపైనగాంచరా । జీవాపంచతన్మాత్రలకుమించరా । సముదంచిత
యోగమావధరించరా । మోక్షలాంఛనంబులుగలిగియుండరా । నీవుపం
చాగ్నివేంకటగురునిజూడరా।జీవా। చెంచురామదాసునిశాంతచిత్తునిజేశి॥
పరిపూర్ణానందసుఖముపొందరాజీవా ॥౭॥

కల్యాణిరాగం - అటతాళం.

కాశీజలంబులుమూదేశిమారులు। మోశితెఫలమేమిరా। దేశికస్వా
మికిదండ్ణమర్పించిప్రార్థించివిజ్ఞానముదోచదేమిరజీవా ॥ కాశి ॥౧॥ ప
దుగురితోగూడివుపవాసములచేతనొదిగితెఫలమేమిరా । మదిలోసంకల్ప
ముమానిప్రణవనాదమాలకించనుమదినిదోచదేమిరజీవా॥ కాశి ॥ ౨ ॥ డం
భాచారముచేతసర్వకార్యములుప్రారంభించఫలమేమిరా । శాంభవీదృష్టి
చేసకలకలుషంబుల । సమయింపగనుమనసుదోచదేమిరజీవా ॥ కాశి ॥

౩ ॥ నిద్రావస్థనుబొందిసర్వకాలములందు । నెగడంగఫలమేమిరా । చి
ద్రూపమునుతనలోఁబూచితన్మయంబు । జందిసుఖించనుదోఁచదేమిరజీవా
॥ కాశి ॥ ౪ ॥ మోసమెఱుగకసకలదేశశిలలకెల్ల । మ్రొక్కితేఫలమేమి
రా । వేశికంటిచేతకుండలిస్థానము । భేదించుటకుమనసుదోఁచదేమిరజీవా
॥ కాశి ॥ ౫ ॥ పొట్టకూటివిద్యలెల్ల నేర్చియుపరుల । భూషించ ఫలమేమి
రా । మట్టులేనిమోహపాశంబులనుదెంచే । గుట్టునీమనమున దోఁచదేమి
రజీవా ॥ కాశి ॥ ౬ ॥ కట్టుదిట్టములేకనితరులనోర్వక । దట్టుటఫలమే
మిరా । దిట్టమైననిర్వికల్పసమాధిని । బట్టుటకునుమనసుదోఁచదేమిరజీవా
॥ కాశి ॥ ౭ ॥ సామ్రాజ్యపదవితోసకలశాస్త్రంబులు । చదువంగఫల
మేమిరా । అమృతనాదమునను సంధానంబుజేయుచు । అమృతపానము
జేయనోపవేమిరజీవా॥ కాశి॥౮॥ భవరోగములచేతపొరలిపొరలికష్టపడు
టయుఫలమేమిరా । శివయోగియైన(శ్రీ) । వేంకటదేశికుని। శేవించుటకు
మనసుదోఁచదేమిరజీవా ॥ కాశి ॥ ౯ ॥ధరణిలోనెల్లంచెంచురామదాసు
డనిచెప్పఫలమేమిరా । యరుకమరపులనెరిగేయరుకనేనేనని । యరుగు
టకుమనసుదోఁచదేమిరజీవా ॥ కాశి ॥ ౧౦ ॥

అసావేరిరాగం - అటతాళం.

విజ్ఞానరాజయోగముదారికనిచిత్త । విశ్రాంతినిబొందరా । య
జ్ఞదానతపములెన్నిజేసినగాని । ప్రజ్ఞానలక్ష్యానుభవముతో సరిగావు
॥ విజ్ఞా ॥ ౧ ॥ సోహమనే మంత్రజపమహాత్మ్యమునెరిగి । సౌఖ్యమనుభ
వించరా । ఆహారనిద్రలునణగినవ్రతమైన । దేహాభిమానరహితునితోటి
సరిగాదు ॥ విజ్ఞా ॥ ౨ ॥ అమృతనాదమునీలో చపలమంతయువిడచి ।
యాలకించుచునుండరా । సామ్రాజ్యభోగము నొందియుండినగాని । అ
మృతానుభవముకునదియునుసరిగాదు ॥ విజ్ఞా ॥ ౩ ॥ పంచాగ్ని వేంకట
బ్రహ్మాఖ్యమూర్తిని । గాంచిపరిపూజించరా । కాంచన గిరులెన్నికలిగి
యుండినగాని । పంచదశాక్షరీబలముతో సరిగావు ॥ విజ్ఞా ॥ ౪॥

తోడిపున్నాగరాగం - యేకతాళం.

భోగమేభోగమురా । భూమిలోవాని । భోగమే ॥ రాగద్వే
షములను । రహితముజేశిభవ । రోగములనుబాశియోగియైయున్నవాని
॥ భోగ ॥ ౧ ॥ గుణముల మూడింటి । గూడకధీరుడై । ప్రణవనాదామృ
తరసముగ్రోలినవానిభోగ॥౨॥మూడునదులలోనమునిగిపరిశుద్ధుడై । గా

ఘాంధకారమును । గడచినిలచినవాని ॥ భో॥ ౩ ॥ శక్తిత్రయాతీతసా
ధనచిత్తుడై । ముక్తికాంతనుజేరి ముద్దుబెట్టినవాని ॥ భో॥ ౪ ॥ రాజ
యోగమనేపారావరమందున । రాజహంసయువలెను । రంజిల్లుచున్న
వాని॥భో॥ ౫ ॥ శాంతమనస్కుడైసమరసభావమున। అంతర్లక్ష్యము
లోననానందించినవాని ॥ భో॥ ౬ ॥ ఆరుకొండలబిళముదూరిపైనున్న
మహం । మేరుపర్వతమందుచేరిసుఖించువాని ॥ భో॥ ౭ ॥ మనసుమా
రుతముల । మూర్ఛనొకటిగజేశి । మనసునిర్గుణబ్రహ్మమందు జేర్చినవాని
॥ భో॥ ౮ ॥ పంచాగ్ని వేంకటపరమగురునిజేరి ।పంచదశాక్షరీ। పఠన
జేసినవాని ॥ భో॥ ౯ ॥ పంచభూతంబుల । పాదులుగురుతెరింగ ।
చెంచురామకవికిసిద్ధినొసగినవాని ॥ భో॥ ౧౦ ॥

సురటరాగం - అటతాళం.

గురునిగనవే । హోమనసాగురుపాదములునమ్మవే । నిరతమునీలో ॥ గురు ॥ గురుదేశల్లితండ్రి గురుదైవంబని । గురినిల్పిధ్యానించవె । గురుమంత్రముమరువకజపియించవే।నిష్కామివై । పరమవైరాగ్యప్రబోధోపరతులనుబొందియు ప్రపంచము । మరచినిర్గుణచిత్సమాధిలో । మండలత్రయసాక్షమైన ॥ గురు ॥ ౧ ॥ పంచభూతాత్మకమైన యీశరీరభ్రాంతి నివిడనాడవె । మోక్షపదవి । గాంచియానందించవె। ఆగామియు । సంచితప్రారబ్ధమునువిద ।ళించిదహరాకాశమున సుఖియించికుండలినిభేదించిసౌషుమ్నాంతరంబున ॥ గురు ॥౨ ॥ బిందు నిశ్చలంబుజేశిప్రణవబ్రహ్మపీఠమునగూర్చుండవే ।పశ్చిమద్వారమందుజూచుచుండవే । సహస్రారమందు । వేయికిరణములుగలిగియు । నిందుభాస్కరకోటిభాసుర ।సుందరాకృతితోడవెలశిన । సుప్రసన్నస్వరూపుడైన ॥ గురు ॥ ౩ ॥ గంగాయమునసరస్వతులుగలసినట్టికమలముశోధించవే। బ్రహ్మవిష్ణుగంగాధరులముంచవేఅమృతరసము । పొంగినట్టిసముద్రమందునపూర్ణచంద్రునిననుకరించివి । హంసమార్గమునందునారాయణస్వరూపముతోడవెలిగెటి ॥ గురు ॥౪॥ ఆదిబీజప్రసాదముస్వీకరించిబ్ర । హ్మానందమునజెందవే । అనాహత । నాదమువినుచుండవే । గ్రంథులమూటి । భేదనముజేశియుహిరణ్మయబిందుమండలమధ్యమందున । నాదబిందుకళాత్మకంబగు । నాగతల్పమునందుమెరశెటి ॥గురు॥౫॥యెరుకమరపులనెరిగెయెరుకనేననితెలశి। మేలొంగివైయుండవే । శాశ్వతమైన । పరమసౌఖ్యమునొందవే ।శ్రీవేంకట।

గురుశిఖామణి యగుచుసతతమునిరతిశయవైభవముగలిగియు। చిరతరంబైనట్టికృపచే। చెంచురామకవీంద్రునేలిన ॥ గురు ॥ ౬ ॥

కాంబోధిరాగం - ఆదితాళం.

జ్ఞానయోగపురుషుడతడేరా। సంశయములేదు ॥ జ్ఞాన॥ మానసేంద్రియములవృత్తులన్నియణచిశుద్ధచి। న్మాత్రుడైయుండ్యకామరాగమోహరహితుడై। మానివైమెసుషుమ్నానాడిమధ్యమందుదృష్టినిల్పి। జ్ఞానవిజ్ఞానలోచనములుగలిగిచూచువాడు ॥ జ్ఞాన ॥ ౧ ॥ పరమసూక్ష్మతారకప్రసన్నయోగమవధరించి। గురుకటాక్షవీక్షణమునగూఢచిత్తుడై। ధరణిసలిలదహనవాయుగగనములణచిమూడు। పురములనుదహించిమించి। పూర్ణబోధగలుగువాడు ॥ జ్ఞాన ॥ ౨ ॥ ధీరుడైప్రపంచవృత్తినెల్ల మరచిఘోరసం। సారబంధకర్మములంటకుండనే। భూరిసహస్రారకమలమధ్యమందున్నయమృత। సారమె ... ద్రావి ... వశత్వమునున్నవాడు ॥ జ్ఞాన ॥ ౩ ॥ వాసనత్రయములద్రుంచిబిందునిశ్చలంబుజేసి। వాసుదేవబ్రహ్మమందుమనసుజేర్చియు। ఆశలన్నిగోసివేసిశాంతిశమదమాదిగుణవి। కాసుడైసమాధియోగనిష్టలన్నిగలుగువాడు ॥ జ్ఞాన ॥ ౪ ॥ పంచకోశములనువిడచినిష్ప్రపంచమానసమున। ప్రకృతిగుణవికారములనువోలగద్రోచి। శ్రీ। పంచవహ్నివేంకటార్యు। పాదపద్మములుగొల్చి। చెంచురామదాసునెపుడు। పాలసంబుజేయువాడు ॥ ౫ ॥

దర్బారుగాగం - ఆదితాళం.

జ్యోతినీజూడరా। నీలోపరంజ్యోతినిజూడరా। కూతలుబెట్టుచున్నకోరికలనుబట్టి। నీతులుజెల్పుచునింగికిలంఘించిపరం ॥జ్యోతి॥ ౧ ॥పదితురంగములయొక్క। పరుగులుబంధించి। సుదతినివిడచిసోమసూత్రములోపలపరం ॥జ్యోతి ॥ ౨ ॥ మూడునదులుగలిశే। మోక్షసాగరమందు। మూడుపర్వతముల। మణిగిపోవంగనైన పరం ॥జ్యోతి॥ ౩॥ రెండునొక్కటిజేసిరేయుబగలులేని। పండువెన్నెలబయలునిండినకోనలో। పరం। జ్యోతి॥ ౪ ॥పదివిధములుగలపవనునిబంధించి। హృదయకమలమునందు। దరకవెలుగుచున్న ॥ పరంజ్యోతి ॥ ౫ ॥ రెండుచక్రములుగలబండిమీదనుయెక్కికుండలీస్థానముకుదురుగపైకినెత్తిపరం। జ్యోతి॥ ౬ ॥ ఆదిబీజమునందునవతరించినయమృత। వేదసారముగ్రోలివేయుదళముల నడుమపరం ॥ జ్యోతి॥ ౭ ॥ కర్మనేత్రముభస్మీకరణమొందగజేసి। నిర్మలమూర్తి

వై । నిర్గుణసమాధిలో ॥పరంజ్యోతి॥ ౮ ॥మేరుశిఖరమునందు మెరశిన వేంకట । నారశింహగురునాథుని శేవించి ॥పరంజ్యోతి॥ ౯ ॥ పంచకోశములవిడచి । బ్రహ్మకోశమునందు । చెంచురామకవికి ।జీవనదీపమైన।పరంజ్యోతినిచూడరా ॥ ౧౦ ॥

ఆరభిరాగం-ఆదితాళము.

రామాఘనకామా । దుల తామసములశమియింపవయ్యావో ॥రామాఘనకామా ॥ భూమిసకలమై శ్వానరముఖనిజ । భూతములను గెల్చి।గురునిమమెల్ల దాల్చి । గురిజేర్చి । గుణతతని గాల్చివో ॥రామా॥ భానుసోమరంధ్రంబుల రెంటినిబంధనంబు జేసి । విజ్ఞానసతని గడిశి । మతిడీశి । పరమందుప్రవేశివో ॥రామా॥ ౨ ॥ జన్మమరణముల జెందనీనిరుపమ । చదువుజదవవయ్యా । యికజన్మమెందుకయ్యా । వినుమయ్యా పరికించవయ్యావో ॥ రామా॥ ౩ ॥గుడగమనశివ ధాతలకివ్వలిపవన పదముగాంచి । ప్రణవరవమునదిరాలించి । ధ్యానించి । లక్ష్యాసనముంచివో ॥రామా॥ ౪ ॥యిరువదొక్క-వేలారు శతంబుల । విమలజపమునిలిపి । ఫణిపదుని నిదుర డెలిపి। మదినిల్పి । కిశమెందు గల్పివో ॥రామా॥ ౫ ॥మూడునపదులునొకవిధమున గలశిన । ముక్తిభిలము జేరి । పదియేడు గిరులమీరి । దవిమూరి । బయలందు జేరివో ॥ రామా ॥ ౬ ॥ పంచవహ్ని వేంకటగురునాథుని పదము నమ్మవయ్యా । పరవాంచ లెందుకయ్యా । పదవయ్యా । పూజించవయ్యావో ॥ రామా॥ ౭ ॥ చెంచురామకవిన నెడయహంకృతి జెందనేలనయ్యా ।గురిమించిచూడవయ్యా । యిదిమాయాసంసారమయ్యావో ॥రామా॥౮ ॥

ధన్యాశిరాగం - అటతాళం.

పరిపూర్ణ భావము పొందగలేని । యరుకయేల రాజీవా । పురవైరిరమాపతివాణిసతీవరుల । స్థిరము లొక్క-టజేశి ॥ పరి ॥ ౧ ॥ ఆకాశాదిభూతాతీతంబై నిరాకారంబైన పదవిలో ॥ పరి ॥ ౨ ॥ బ్రహ్మాండవిశంబున దూరుచుపర । బ్రహ్మైక్యసమాధిలో ॥ పరి ॥ ౩ ॥ నిరుపాధికమై । నిరాకారమైచిర । తరమైయొప్పిన దేశమున ॥ పరి ॥ ౪ ॥ పంచాగ్నుల వెంకటదేశికుని నుతియించి । పదములు పూజించి ॥ పరి ॥ ౫ ॥

ఆహిరిరాగం - ఆదితాళం.

యెరుకమరపులను మొరిగెడియమునను నేనూ । బ్రహ్మేంద్రజనార్దన । పురహరాదినిజరూపంబులు గాను । కాలత్రయమందున । నిరు

పహానమై నిర్విశేషమై । నిర్వికల్పమై పరిపూర్ణాకారమై । బరగుత్రిగుణములుగలిగినమూల । ప్రకృతికిడను సుఖినైయున్నాడను ॥ యరుక ॥ ౧॥ జాగ్రదాద్యవస్థాత్రయసాక్షినేనూ । మహావాక్యములనుహిమలు । చంద్రసూర్యవైశ్వానరాదీప్తులు గానూ । సకలేంద్రియవృత్తుల । నిగ్రహించికామాదులగెలిచియు । నిశ్చలంబుగాబుద్ధినినిలిపియు । నిగ్రహోథిమానంబునువిడచిన । వేదవిదుల కనుపైయున్నాడను ॥ యరుక ॥ ౨ ॥ సర్వవేదసారార్థజ్ఞానమునేనూ । జడనుఖుక్రమయి బగు । నెలలోకములనిఖిలశాస్త్రములు గానూ । లక్ష్యార్థమునేనై । నిర్వికారముగ పంచభూతముల । నిర్మలుండనై మించునెప్పుడు । సర్వనర్మ పరిహారులకువారికి । సత్యమైనగతినై యున్నాడను ॥ యరుక ॥ ౩ ॥ స్వప్రకాశ పరమాత్మారాముడనేనూ । సాకారనిరాకారపంసాద్వికాదిగుణధర్మవికారము గానూ। సర్వంబునుమెరుగుదు । స్వప్రకాశకుడనై యెల్లప్పుడు । దేశకాలనియమంబులులేకను । అప్రమేయప్రకృత్యతీతాఖండరూపకములోనున్నాడను॥ యరుక ॥ ౪ ॥ పంచవహ్ని వేంకట గురురూపమునేనూ । అపరిచ్ఛిన్నుండను । పంచకోశములుసంపుర్తియము గానూ । చిన్మాత్రుండగునను । గాంచిసమరసజ్ఞాననిష్ఠులై । కర్మరోగములువదలినవారిని। గాంచిసంవిదానందమయుడనై । చెంచురామకవినేలినవాడను । యరుక ॥ ౫ ॥

జంఝోటిరాగం - రూపకతాళం.

సకలభువనములకునేను । సాక్షినై యున్నానురా। సకలపుణ్యపాపకర్మసహితుడను గానురా ॥ సకల ॥ కేశవశివవిధినుఖప్రకాశమే నాప్రకృతిగా । యేశాస్త్రములవల్లనన్నెరుగుటసులభమురా । కోశములనువిడచి । మోక్షకోటరమునజూడరా ॥ సకల ॥ ౧ ॥ వాఙ్మయములచేతననన్ను । వర్ణనజేయరాదురా । చిన్మయస్వరూపుడనునిఖిలమున్నడు గానురా । తన్మయత్వమునబొందె । ధర్మశాస్త్రముజదువరా ॥ సకల ॥ ౨ ॥ యెప్పుడునొకరీతిగాను । వెలుగుచున్నానురా । చప్ప చూపధ్యానముజేయు । శక్తుడెవడులేడురా । కప్పియున్న మాయదొలిగె । జ్ఞానదృష్టినిజూడరా ॥ సకల ॥ ౩ ॥ సచ్చిదానందరూపుడనై । శాంతమైయున్నానురా । స్వచ్ఛమైనశాంభవితో । సాధనంబుజేయరా। చచ్చిమరలజన్మమొందె । సాధనంబునూనరా ॥ సకల ॥ ౪ ॥ సత్వరజస్తమోగుణాత్మశక్తికినాధుడనూ । తత్వములకునేల్లనేనా । ధారమైయున్నానురా । తత్వము

సిమహావాక్యతర్కముఁవాదించరా ॥ సకల ॥ ౫ ॥ పంచవహ్నివేంకటగు
రుబ్రహ్మమైయున్నానురా । పంచతన్మాత్రలకుమహా । ప్రభువునైయు
న్నానురా । చెంచురామకవినిపరమశాంతునిజేశెదనురా ॥ సకల ॥ ౬ ॥

నాదరామక్రియరాగం - అటతాళం.

నారాయణగోవిందా । సర్వకారుణపురుషజగన్మూలకందా। నా
రాయణగోవిందా॥క్షీరసాగరమధ్యమందునసౌవర్ణ । సారసమొక్కటి
యున్నాదిరా । సారసనాళంబులోపల వేదాంతసారామృతమునిండియు
న్నాదిరాశ్రీ ॥ మన్నారాయణ ॥ ౧ ॥ పశ్చిమదేశమునదివ్యమైనమేరు ।
పర్వతమొక్కటియున్నాదిరా । నిశ్చయముగదానిశిఖరమందుననింద్ర ।
నీలవర్ణబిళమునున్నాదిరాశ్రీమ ॥నారాయణ॥ ౨ ॥ జననమరణములేని
పంచవన్నెలపక్షి ।జగములనన్నిటిమ్రింగునురా । మెనిమిదిరెక్కలుగలిగి
యాకాశమున । కెగరుచుపుష్పమికిలంఖించురాశ్రీమ ॥నారాయణ॥ ౩ ॥
ఆవగింజరంధ్రమందుమదించిన । దేవనాగజమొకటియున్నాదిరా। దేవేం
ద్రాదిమహాసిద్ధులకైనను ॥ దీనిబట్టగస్వాధీనము గాదురాశ్రీమ ॥నారా
యణ ॥ ౪ ॥ మూడునాలుకలుగలిగినపాముము । మూలకోనయున్నాది
రా ।మేముకట్లు గలిగియెల్లకాలంబును।యెడతెగనిబుసబెట్టుచుండునురా
శ్రీమన్నారాయణ ॥ ౫ ॥ యిరువదినాలుగుమెట్లుగల్గినట్టి ।వీణాదండము
యొక్కటున్నాదిరా । బిరుసైనపదితంత్రులనుగూడిఘనమైన।స్వరసాహి
త్యముగల్గిపాడునురాశ్రీమ ॥ నారాయణ ॥ ౬ ॥ మూడువంకలుగలిగి ।
మూడురూపములతో । మోహనాంగియొకతెయున్నాదిరా । మూడుజ
గంబులుదానికడుపులోన । మునుగుచుదేలుచునుండునురాశ్రీమ ।నారా
యణ ॥ ౭ ॥ బీజమూలములేకపెరిగినవృక్ష । రాజమొక్కటియు
న్నాదిరా । యీజగంబులకెల్లనీడగలిగియాది । బీజసారముచేతనిలచెను
రాశ్రీమ ॥ నారాయణ ॥ ౮ ॥రాత్రియుబగలునులేనిదేశమున । రాక్షసి
యొక్కటియున్నాదిరా । నేత్రముదెరిచితెనిఖిలలోకంబులు ।నిముషమా
త్రములోనభక్షమారాశ్రీమ ॥ నారాయణ ॥ ౯ ॥ గాలినిఅగ్నినిజలము
నుపృథివిని । గలుగజేశినదొకటియున్నాదిరా । గాలికిగదలకఅగ్నికిగాల
క । గమనాగమనములులేకుండురాశ్రీమ ॥ నారాయణ ॥ ౧౦ ॥వేయు
కిరణములుగలిగిప్రకాశించె । వినువిధియొక్కటియున్నాదిరా । యేయడ
జూచినావిశ్వస్వరూపుడై । వేంకటార్యుండచటనున్నాడురాశ్రీమ ॥ నా

రాయణగోవిందా ॥ ౧౧ ॥ పాంచజన్యశంఖమునుపూరించుచునొక్కబ్ర
హ్మణిరంజిల్లుచున్నాదిరా । చెంచురామకవిమంత్రతంత్రంబుల । చేతసం
తోషించుచున్నాదిరా శ్రీమ ॥ న్నారాయణ ॥ ౧౨ ॥

శ్రీ రాగం - ఆదితాళం.

యేమని దెలిపెదనికరామా । యిదిఅదియనియెరుగటకేమని దెలి
పెదనికరామా ॥ భూమికిజలశుచిపవనములకును । వ్యోమమునకుతుద
నున్నదిబ్రహ్మము ॥ యేమని ॥ నామరూపగుణధర్మములచ్చటలేవూ । సో
మభాస్కరులదీప్తులుగావూ । యేమనాత్ములకునేత్రతములకును । యరు
గతరముగాకున్నదిబ్రహ్మము ॥ యే ॥ ౧ ॥ నిగమశాస్త్రములచేతను దెలి
యగరాదూ ।నిఖిలభువనములసంగతిలేదూ । పగలురాత్రులునులేకనచల
మై । జగములన్నికనుచున్నదిబ్రహ్మము ॥ యే ॥ ౨॥ హరిహరాదిరూపం
బులునచ్చటలేవూ । యరుకమరవులనెవికృతులుగావూ । నిరుపమానమై
పరిపూర్ణంబై । నిర్విశేషమైయున్నదిబ్రహ్మము ॥ యే ॥ ౩ ॥ బంధమో
క్షములుప్రకృతులునచ్చటలేవూ । ప్రణవబిందుకళలంటగరావూ ।యెందు
జూచినానిష్కళంకమై । యేకరూపమైయున్నదిబ్రహ్మము ॥ యే ॥ ౪ ॥
కన్నుదోయికినిమనసుకుగానగరాదూ । సన్నుతించసాకారములేదూ ।
యన్నివిలయములుజరిగినగాని । యెప్పటికినిగలిగున్నదిబ్రహ్మము ॥ యే ॥
౫ ॥ జాగ్రదాద్యవస్థాత్రయములునటులేవూ । జన్మమరణస్వప్నంబులురా
వూ । వుగ్రమైనమంత్రోపాసకులకు । విగ్రహంబుకనిపించదుబ్రహ్మము॥
యేమని ॥ ౬ ॥ బ్రహ్మయజ్ఞపారీణులకునుదుర్లభమూ । ప్రకృతిరహితు
లకునెరుగసులభమూ । బ్రహ్మాండములకువెలుపలలోపల । పరమగోప్యమై
యున్నదిబ్రహ్మము ॥యే॥ ౭ ॥ పంచకోశములభ్రాంతియునచ్చటలేమూ।
పంచగగనములకాంతియుగాదూ । పంచవహ్నివేంకటగురురూపంబవ
ధరించిమెరశున్నదిబ్రహ్మము ॥ యేమని ॥ ౮ ॥

నాదరామక్రియ రాగం - అటతాళం.

యేలాగునధ్యానించెదవూ ।జీవా। యేరూపమనినీవుపూజజేశెద
వూ । యేలాగు ॥ స్థూలసూక్ష్మకారణములుమనోమాయా।లీలలన్నియు
మాయారూపములురా । స్థూలసూక్ష్మకారణములయెరిగిపరి ।శుద్ధమైన
దిపరబ్రహ్మమురానీవు ॥ యేలాగు ॥ ౧ ॥ చంద్రసూర్యాగ్నులునక్షత్ర
ములునుబ్ర । హ్మాండాదులునుమాయారూపములురా । చంద్రసూర్య

లకుసకలలోకములకు । సాక్షియైనదిపరబ్రహ్మము రా నీవు ॥ యే ॥ ౨ ॥
ధరణియుజలమును వాయువుగగనము । హరిహరాదులు మాయారూపము
లు రా । ధరణిజలాదిభూతంబులకు సదా । ధారమైనదిపరబ్రహ్మము రా
నీవు ॥ యే ॥ ౩ ॥ నాదబిందుకళలు । పంచతన్మాత్రలు । నానాకళలు మా
యారూపములు రా । నాదబిందుకళలనాడుచు మాయకనాదియైనపర
బ్రహ్మము రా నీవు ॥ యే ॥ ౪ ॥ సాత్త్వికరాజసతామసములు జాగ్రత్ స్వ
ప్నసుషుప్తులు మాయారూపములు రా । సాత్త్వికరాజసతామసాతీతమైనద్రూ
పమైనదిబ్రహ్మము రా నీవు ॥ యే ॥ ౫ ॥ యమనియమాదియోగాభ్యాసము
లు వాని । వ్యాపారములు మాయారూపములు రా । యమనియమాదియో
గంబులకందక । వెలుగుచున్నదిపరబ్రహ్మము రా నీవు ॥ యే ॥ ౬ ॥ సకల
వేదంబులుసర్వశాస్త్రములుసత్కర్మలును మాయారూపములు రా । సక
లవేదంబులకైననువర్ణింపశక్యముగానిదిబ్రహ్మము రా నీవు ॥ యే ॥ ౭ ॥
యజ్ఞదానవ్రతజపతపోమహిమలు । యెరుకమరపులు మాయారూపము
లు రా । యజ్ఞదానవ్రతజపతపములచేత । నెరుగరానిదిపరబ్రహ్మము రా
నీవు ॥ యే ॥ ౮ ॥ నామరూపవర్ణాశ్రమకులగోత్రముల్ । కామాదులును
మాయారూపములు రా । నామరూపవర్ణాశ్రమములు లేకన । సూహత
మైనదిబ్రహ్మము రా నీవు ॥ యే ॥ ౯ ॥ అవ్యక్తమును మహదహంకారములు
ను బాహ్యాంతరంబులు మాయారూపములు రా । అవ్యక్తము మహదహం
కారమునకట్టియుంటకనున్నదిబ్రహ్మము రా నీవు ॥ యే ॥ ౧౦ ॥ రాత్రియు
నుబగలును రాకుసగుణములు । నేత్రత్రయము మాయారూపములు రా । రా
త్రియుపగలును లేకనిత్యజ్ఞాననేత్రమైనదిపరబ్రహ్మము రా నీవు ॥ యే ॥
౧౧ ॥ పంచకోశంబులు పంచాకాశంబులు । పంచబ్రహ్మలు మాయారూ
పములు రా । పంచాగ్నుల వేంకటార్య స్వరూపమై ప్రజ్వరిల్లినదిబ్రహ్మము
రా నీవు । యేలాగున ధ్యానించెదరా ॥ ౧౨ ॥

సురటరాగం - ఆటతాళం.

అదియే పరబ్రహ్మమని యెరుగవయ్యా । అదియే పరమానందమని
నమ్మవయ్యా । మొదలును తుద లేక మూడు కాలములందు కదలక విమలమైక
నుపించునయ్యా । ముదుసు లేక యు దెలశె మూడు జగములు లేని । హృదయ
గగనమునందు నూహించవయ్యా ॥ అది ॥ ౧ ॥ సృష్టి లేనప్పుడు సృష్టికాలము
నందు । సృష్టిపోయిన వెనుక చూడవలెనయ్యా । స్పష్టముగా బయలు శోధిం

చివరిస్థించు । కష్టయోగము చేతకార్యమేమయ్యా ॥ అది ॥ ౨ ॥ ఆకారము
లు గాక రాకపోకలులేక । చీకటి వెలుతురుగా కున్నదయ్యా । యేకరూపం
బగుచు యేకాలముకున్నైన । శోకమోహంబులు జెందదేయయ్యా ॥ అది ॥ ౩ ॥
నిరుపమానందమైనట్టి దేశంబయ్యా । నరుకమునుపు లేని వెలుగుండునయ్యా
పరమపదమును తేన బ్రహ్మలోకము లేమి । పురవైకుంఠ లోకంబు పొందలేదయ్యా
అది ॥ ౪ ॥ నిరతిశయానందంబగుచున్న పక్షి ఒంటికము తోడు । పరిజనము లెప్పుడు
మరిపొందవయ్యా । స్ఫురియించుటకు నెప్పుడు తెరువు గాకను । జగద్భరిత
మైయున్నది పాలించవయ్యా ॥ అది ॥ ౫ ॥ యేనియమములున్న యే మిసా
ధనులున్న । దానిమాయాంబుధి దరి తెలియదయ్యా । జ్ఞానమును అజ్ఞాన
మును లేదు స్మృతి లేదు । దానికే విభ్రాంతియు లేదయ్యా ॥ అది ॥ ౬ ॥ పం
కోశంబులకు ప్రణవనాదంబునకు మించి వెలుగుచున్నది నెంచ లేవయ్యా
పంచాగ్ని వేంకట పరమాచార్య కృపగల్గి చందనలత్వమున నివసించవయ్యా ॥

తోడిరాగం - రూపకతాళం.

యెరుకగలిగి బాధజేసే యోగమేలరా । జీవా యోగమేలరా । యె
రుక సత్యమున్న బోధవ్యసనమానురా ॥ ౧ ॥ బంధమోక్షములు రెండు ప్రా
కృతంబురా । అంధుడై విభ్రాంతినొందే యాశ యేలరా ॥ యె ॥ ౨ ॥ కర్మ
నేత్రకళను సంపన్న । జ్ఞానమేలరా । కర్మరహితమైన వెనుక । కలుష మేది
రా ॥ యె ॥ ౩ ॥ ముదురు తెత తెరిగి లేను మోహమేలరా । కదల కున్న బయ
లులోన । కన్ను వేయరా ॥ యె ॥ ౪ ॥ షోడశాక్షరముల గురుడు సులభమా
నురా । మూడు శరీరంబులకు మూలమేదిరా ॥ యె ॥ ౫ ॥ నేను లేని సమయ
మందు నీవు లేదురా । నేను నీవు గల్గియున్న నిజము లేదురా ॥ యె ॥ ౬ ॥ పం
చవంహ్ని వేంకటార్యపదమునమ్మరా । చెంచురామకవి నటంచు శరణుబొం
దరా ॥ యె ॥ ౭ ॥

యిందుస్తాని జంఝూటిరాగం - ఆటతాళం.

పరిపూర్ణమైనట్టి బయలూ । యెరిగితే యెంతయు నీకు మేలూ । ప
రిపూర్ణమైనట్టి బయలూ ॥ యెరుక మరుపులు లేక । యెరుగతరము గాక ।
నిరుపమానంబగుచు నిలచియున్నది జూడు ॥ పరి ॥ ౧ ॥ నీలపీతాది వర్ణము
లు గాకను జగ । జ్జాలమంతయు నిండి వెలుగుచున్నది చూడు ॥ పరి ॥ ౨ ॥ ఆకా
శాది భూతములలోన వెలుపల । యేకస్వరూపమై వ్యాపించినది జూడు ॥ ప ॥
౩ ॥ మొదలు నడుమ లేక గోచరంబును గాక । కదలక పరిద్ధమై యున్నది

బూడు ॥పరి॥౪॥ హో తుదృష్టాంతము లేకమహాసూక్ష్మ । భూతమైయున్నది మేధాగలిగిజూడు॥ పరి ॥ ౫ ॥కలలోదోచినశరీరముఃరీతిదీనిలో । విలయ మొందుచుబుట్టుచున్నజగముబూడు ॥ పరి ॥ ౬ ॥ ఆనందమనుగాక ।రెం డోరూపములేక । జ్ఞానజ్ఞానంబులు రెండులేవుచూడు ॥ ప ॥ ౭ ॥పంచా గ్ని వేంకటపరమగురునిజేరి । పంచదశాక్షరిపఠనజేయుచుచూడు॥పరిపూ ర్ణమైనట్టిబయలు ॥ ప ॥ ౮ ॥ సూది మొనమోపినమాత్రమైనాగాని । లే దుపరసంధియుగోప్యమైనదిచూడు ॥ పరి ॥ ౯ ॥

సురటరాగం - అటతాళం.

నేనే బ్రహ్మమటంచునిక్కవలదయ్యా । నేనునీవనెమాటనిజముగా దయ్యా । నేనునీవనుశబ్దములురెండుబలికెటి । జ్ఞానమేదోదానివివరించ వయ్యా । నేనునీవునువనినసమయంబుననుమరియు ।నెవ్వాడుగంజిల్లునిది దెలుపవయ్యా ॥ నేను ॥ ౧ ॥ సకలలోకంబులనుమెరిగిచూచెటివాని । నికరంబుగామాకుజూపించవయ్యా।సకలవేదంబులనుచదివితెలిశినవారుప్ర కటంబుగాబోధజేయవలెనయ్యా ॥నేను॥౨॥ఆదిమధ్యాంతశూన్యంబైనబ యలులో।నఖిలలోకంబులనుమెవడుంచెనయ్యా। యీదివ్యమైనట్టిదృశ్య జాలంబంతనెచ్చోటననగునోనిదిజెప్పవయ్యా ॥ నేను ॥ ౩ ॥ నేనుమూ ఢాత్ముడనునీవుప్రజ్ఞానివి । నీకునాకునుతుదకునేదేశమయ్యా । నేను యేరూపమో । నివ్వుయేరూపమో । నిజముగానిదియుపదేశించవయ్యా॥ నేను॥౪॥ జీవేశ్వరులుయెవరోమెచటజంన్మించెనో । జీవేశ్వరైక్యంబుయే రూపమయ్యా । జీవుడనేపేరుయెవడుగల్పించెనోశివునినామంబేదోయిది దెల్పవయ్యా ॥ నేను ॥౫ ॥ జాగ్రతయునుస్వప్నమునుసుషుప్తియునుమూటి । జెందివిడిచెటివానినిజూపవయ్యా । జాగ్రతయునుస్వప్నమునుసుషుప్తియును మూడు । నిగ్రహించెటిసూత్రమిదిదెలుపవయ్యా॥నేను॥ ౬ ॥ పంచాగ్ని వేం కటబ్రహ్మణ్యుడనేనామ । మెంచ్చిపూజించెటిగురుతుయేదయ్యా । చెం చుగామకవీంద్రపారాయణంబైనపంచదశాక్షరీరూపమేదయ్యా॥నేనే॥౭॥

పున్నాగరాగం - ఆదితాళం.

అనందమానందమాయెనూ । దురభిమానమంతయుదొలగిపోయె నూ । బ్రహ్మ । జ్ఞానమేసంసారమాయెనూ ।మహా। మౌనమేనిత్యజపమా యెనూ ।స్వాధి। జ్ఞానచిజ్జలధిమెందుస్నానముజేశితి ॥అనంద॥ ౧ ॥ సాధ నసంపత్తిలభించెనూ । గురునాధుడునన్నుకరుణించెనూ।ప్రకృతిబాధలన్ని

యుచొలగించెనూ।మహ॥ మేధావిగానను భావించెనూ ।కామ। క్రోధాదిశత్రువులఖండించినిలచితి ॥ ఆనంద॥ ౨ ॥ వేడుకొండలపైనశాటనూ । గొల్లి।మూడునదులుగలయుచోటనూ । దేలి।మూడుమూర్తులువెలిగేబాటనూ ।మూరి। మూడురంగులుగలకోటలోజేరి। మూడుశరీరములమూలము నెరిగితి ॥ఆనంద॥ 3 ॥ రెండుతేజంబులొక్కటాయనూ।యీబ్రంహ్మాండంబులన్నిశూన్యంబాయనూ ।నిండి । పండువెన్నెలబయలాయనూ।మూడు। మండలంబులుసమసిపోయనూ ।వూర్ధ్వ । కుండలిశక్తినిసేకుదురుగనెత్తితిని ॥ఆనంద॥ ౪ ॥ అష్టదళములకమలనాళము ।మూరి । అష్టగజములకోలాహలము । జ్ఞాన। దృష్టిచెసమయించెకాలము । తెలశి।ద్రష్టదర్శనదృశ్యజాలములయమై । స్పష్టముగానుపరబ్రహ్మమైమెరశితి ॥ ఆనంద॥ ౫ ॥ వాదభేదంబులణగిపోయనూ ।విమల। బోధోపరతులువిశదంబాయనూ ।ఖేద। మోదంబులునుసమములాయనూ । ప్రణవ। నాదమంతయురహితమాయనూ ।జగ। దాదిబీజామృతము । నమరిధన్యుండనైతి ।ఆనంద॥ ౬ ॥ ఆరోహణస్పర్శలుమేధలూ ।సోకి। ఘోరమైనట్టిజరావ్యాధులూ। దొలగి । సారతరమైనగగనాదులూ ।లంకె । లారూఢిగానువదిలెబోధలూగలిగిధారణాయోగముసే।ధరియించివెలశితి ॥ఆనంద॥ ౭ ॥ సోహంబనెడుహంసమంత్రము । మూడు। దేహంబులకుమూలమంత్రము। దుఃఖదాహంబుదీరేటిసూత్రము ।చిత్ర। వాహంబులోనయున్నచిత్రము। యరిగి। దేహాభిమానంబుదీరినేనిలచితి ॥ఆనంద॥ ౮ ॥ నిరుపమనిర్గుణసమాధిలో ।నిలచి। పరమసౌషుమ్నపురవీధిలో ।గలశి। చరమార్థసారమైనబోధలో ।మణిగి। వరసాహస్రారకమలవేదిలో ।జూచి । మరలజన్మించెటిమార్గమువిడచితి ॥ఆనంద॥ ౯ ॥ పంచాగ్నివేంకటదేశికుని । సన్నుతించిదక్షిణమర్పించితిని। యీప్రప । పంచనిష్టలుమానుకుంటిని । నిష్ప్రపంచభావముపొందుచుంటిని।యిప్పుడు । చెంచురామకవినైశరణుబొందితినేను॥ఆనంద॥

మంగళహారతులు.

సౌరాష్ట్రరాగం - ఆదితాళం.

మూలాధారచక్రమందుభూమినిదాటించి । మూడుదేవనదులలోనస్నానముజేయించి । లీలామాత్రమైనజగములీనమయ్యెవిధిదెలపిన ।లోలాక్షియైనముక్తికాంతామణికి ॥ జయమంగళంనిత్యశుభమంగళం।జయాజయమంగళంనిత్యశుభమంగళం ॥ ౧ ॥ స్వాధిష్ఠానకమలమందుజలముదా

టించి । బోధోపరతులందుమనసుపొందగావించి । వేఘలన్నిదొలగించివే
దాంతమార్గముజూపిన ।శ్రీదేవిమైనముక్తికాంతామణికి ॥జయ॥ ౨ ॥ మ
ణిపూరకచక్రమందు । ననలముదాటించి । అణిమాదిశిద్ధులమహిమసరణి
బోధించి । గుణములమూడింటిగలపి । గురుసూత్రముసెరిగించిన ॥ మణి
పీఠాపాణిమైనముక్తికాంతకూ ॥ జయ॥ ౩ ॥ అనాహతచక్రమందుపవ
నునిదాటించి । అమృతనాడీమార్గములోబుద్ధినిపొందించి । అనిశముయో
గీంద్రపదవి । అనుభవింపగజేసిచూపిన ।ఘనవేణిమైనముక్తికాంతామణికి॥
జయ॥ ౪ ॥ వరవిశుద్ధకమలమందుగగనముదాటించి । యరుకమరపులను
మెరిగి । యరుకసెఱగించి । ఖగగేంద్రునికరలేపి । గురుతుసెరిగించిన
ట్టి । పరదేవిమైనముక్తికాంతామణికి ॥జయ॥ ౫ ॥ అజ్ఞాచక్రమందునం
తఃకరణనుదాటించి । ఆనందమునుజెందెడిలక్ష్యముచూపించి । ప్రజ్ఞానం
బ్రహ్మమనెడిగురుమహావాక్యంబుదెలిపిన ।యజ్ఞేశిమైనముక్తికాంతామణి
కి॥ జయ॥౬॥ సహస్రారకమలమందుప్రకృతిదాటించి । సద్గురునివేంకటా
ర్యరూపముజూపించి । విహితదయారసదృష్టినె । వీక్షించినమహామా
యా । సహితన్మునట్టిముక్తికాంతామణికి ॥ జయ॥ ౭ ॥ పంచకోశముల
సెభ్రాంతినివిడిపించి । పంచదశాక్షరిభావముసెరిగించి । చెంచురామదా
సునికిచరమామృతసారంబిచ్చిన । పంచముఖిమైనముక్తికాంతామణికి ॥
జయమంగళంనిత్యశుభమంగళం ॥ ౮ ॥

సురటరాగం - అటతాళం.

భూమిగోశమునందు । నాల్గుముఖములతో ।భూరిసువర్ణవర్ణం
బునుగలిగి । శ్రీమన్మహాయోగశిద్ధిగలిగవిల।శిల్లియున్నట్టిశ్రీయిచ్ఛాశక్తికిని॥
మంగళంమంగళం॥ ౧ ॥ సలిలపురంబుననారుముఖములతో । లలితసుంర
క్తవర్ణంబునుగలిగి ।విలశితంబుగజగమునిర్మాణమునుజేశి । విలశిల్లియు
న్నట్టిక్రియాశక్తికిని ॥ మంగళం॥ ౨ ॥ పావకగోళకమందుపదిముఖములు।
ప్రజ్వరిల్లుచుశ్యామవర్ణంబుకలిగి । భావములరంజిల్లిజగములనన్నిటి। పరి
పాలించినట్టి । జ్ఞానశక్తికిని ॥మంగళం ॥౩॥ వాయుగోళకమందుపదిరెం
డుముఖములు । వసరుగధరియించి । శ్వేతవర్ణంబై ।మాయాశక్తిగూ
డిసకలలోకంబుల । మాయించిమించిన । ఆదిశక్తికిని ॥మంగళం॥ ౪ ॥ఆ
కాశగోళకమందుషోడశవదనారవిందములతో । నీలవర్ణంబై । ఆకా
రమునుగానరాకుండగోప్యమై । వ్యాపించియున్నట్టి । పరాశక్తికిని॥మం

గళంమంగళం॥ ౫ ॥ ఆస్వర్లోకమందు రెండుముఖములతో । రత్నకాంతియుగలిగినసకలసాక్షియునై । రత్నపీఠమునందుకోట్యర్క తేజమై । రాజిల్లుచున్నట్టిమూలప్రకృతికి ॥మంగళం ॥౬॥ గురుగోళకమ్మునపంచాగ్నివేంకట। గురురూపమైపదినూర్లముఖములతో । చిరకాలమునుండెంచురామకవికిపరమ । సౌఖ్యమిచ్చినట్టిపరమేశ్వరికిని ॥మంగళంమంగళం॥ ౭ ॥

ఆరభిరాగం - ఆదితాళం.

మంగళముగురుస్వామికి । వేంకటయోగికి ॥ మంగళముగురుస్వామికి । గంగాయమునాసరస్వతులు । గలసిప్రవహించుచున్న । మంగళప్రదేశమందుమానసంబుచూపినిల్పి । మంగళస్నానంబుచేయించి। శాంభవిముద్రసంగతినిగురుతెరిగించి । జంగమస్థావరయుతజగములకుసాక్షియైనర । థాంగపాణియైనపరమాత్మునికినిత్యజయ ॥ మంగళంముగురుస్వామికి ॥ ౧ ॥ మూడుదీక్షలనుదెలిపి । మూడుప్రసాదంబులిచ్చి । మూడులక్ష్యంబులనజూపి । మూడువాసనలబాపి । మూడుబంధంబులనుద్రెంచి । నడినాళమందు । యేడుకల్లడఁకేసిలేపి । మూడుయోగాభ్యాసములుముందుగానెబోధజేసి । మూడునొకటిజేసినట్టి । ముక్తికాంతానాధునికి॥ మంగళము॥ ౨ ॥ సోహమనేహంసమంత్ర । సూత్రముగురుతెరిగించి ।ఐహికాముష్మికభోగములందు । యాశదొలగించి । దేహధర్మములనెల్లానమ్మకుమని । దేహకార్యములవల్లా । దాహముదీరపటంచుతారకబ్రహ్మనందప్ర । వాహములోముంచినట్టి । వాసుదేవునికిజయ ॥ మంగళము॥ ౩॥ తత్వమసీమహావాక్య । తర్కముజదివించిమహా । తత్వమందుయీజగంబు । డాగియున్నవిధముదెలశి । సర్వరజస్తమోగుణముల్ । ప్రకృతికేదగుక । ర్తృత్వముదేహేంద్రియంబుల్ । సత్వమువేగములురెండు । సత్యముల్గాదనినిజప్ర । భుత్వముపొందించినట్టి । పూరుషోత్తమునికిజయ ॥ మంగళము॥ ౪ ॥ అండపిండబ్రహ్మాండంబు । లన్నివెల్గుచున్నబ్రహ్మ । దండికిపైనున్నయమృత । భాండముశోధించిచంద్ర।చండరశ్మిమండలంబులాయొక్కటిజేసి । పండువెన్నెలలోనబయలా । నిండినజ్ఞానదృష్టినినిల్పియమృతరసముగ్రోలి । యుండుమనిచెప్పినట్టి । పుండరీకలోచనునికి ॥మంగళము॥ ౫ ॥ యిరువదినాలుగుకట్లవీణయుపదితంత్రులతో । నిరతమునుమ్రోగుచున్నస్వరములమర్మములుదెలిపి । యిరువదియొకవేలయారూ । నూరులసంఖ్య । పరమహంసజపముతీరు । స్థిరముగనుపదేశమొసగిచిన్న

యత్వమొందజేశి । కరుణతో సేవిసముక్తి । కాంతామనోహరునకు ॥మంగళము॥౬॥ కాంచనలోష్టములుసమముగానుయెంచినిష్కర్మివై। పంచకోశాతీతభావమునుపొందజేశి । పంచవిషయజన్యజ్ఞానమూ । వదలంచినిర్వ్వపంచనిత్యసత్యజ్ఞానమూ । వాంఛదీరగానుప్రసాదించిచెంచురామకవిని । వంచనజేయకకరుణించ్చినట్టిదేవునికి ॥ మంగళముగురుస్వామికి । వేంకటయోగికిమంగళము ॥ ౭ ॥

ముఖారిరాగ - జంపెతాళం.

నాల్గుసోపానములునయముగాదాటించి నాల్గువేదములలోనడితితెలిపి । నాల్గుసాధనములను । నంస్మ్కకముగాజెప్పి । వెల్గుజూపినవెంకటేశ్వరునికి ॥ జయమంగళంసదాశుభమంగళం ॥ జయా ॥ ౧ ॥ ఆరుకోండలబిళము । ననఫుగాగూరించి । ఆరుగజములమదము । లంచివైచి । ఆరులోకంబులకునవలమార్గముజూపి । గారవించినవేంకటేశ్వరునికి ॥ జ ॥ ౨ ॥ మూడుయోగంబులకుమూలంబుబోధించిమూడుకాలువలలోముంచితేల్చి । మూడుపైశాచములమురిపెంబులణగించు । జోడుగల్పినవేంకటేశ్వరునికి ॥జయ॥ ౩ ॥ యేదుబాధలుబాపి। మూడునాకటిగగల్పి । యేడుశక్తువిలేపి । మూడునిలిపి । మూడువేషంబులనుముఖ్యంబుగావేశి । యీడుజూపినవేంకటేశ్వరునికి ॥జయ॥ ౪ ॥ పంచకోశంబులకుపైనలక్ష్యము నిల్పి । పంచగనములలోపట్టుజూపి ॥ చెంచురామకవిందృచిత్తంబురంజిల్ల । వాంచదీర్చినవేంకటేశ్వరునికి ॥ జయమంగళంనిత్యశుభమంగళం ॥ ౫॥

దేశియుంభైరవిరాగం . రూపకతాళం.

వేంకటేశ్వరునికిమంగళం । శ్రీరాజియోగికి ॥ వేంకటేశ్వరునికిమంగళం ॥ లంకెలైదువదలజేశి । లక్ష్యలక్షణములజూపి । శంకరజివైక్యపడవిజెందగరక్షించినట్టి ॥వెం॥ ౧ ॥ ఆరుకోండలమీదనుండె । మెరుపర్వతబిళములోన దూరిపరిశీలించుమని । దారిదప్పకనెరుగజెప్పిన ॥వెం॥ ౨ ॥తొంబదియారుగుర్రములను । తోలెటిసారధినిజంపి । అంబరమునకేగుమనియరదముజూపించినట్టి ॥వేం॥ ౩ ॥ మండలములరెండుగలిపి । మానవలోకమునుబాపి । కుండలిస్థానంబునందు । పండువెన్నెలజూపినట్టి ॥ వెం॥౪॥ పంచకోశములదాంటి । పరమపదమునందుజేర్చి । చెంచురామకవినివైసంచరింవ్వమనుచుదెలిపిన ॥ వేంకటేశ్వరునికిమంగళం ॥ శ్రీరాజయోగికి ॥

సురటరాగము - అటతాళము.

గురునాథునికి । యోగపతికి । జయమంగళంశుభమంగళం ।పరమేశ్వరుడగు ॥గురు॥ యిరువదినాల్గుగుర్రములగట్టినరథము । నెక్కి ప్రకాశింపుచూ । అండత్రయపురములు పాలింపుచూ । పరమాత్ముడై । యిరుకమరపుల రెంటి నెరుగుచు । యేకరూపముతోడ జగముల । సరణిజూచుచు ప్రకృతినంటక । సాక్షియై వ్యాపించి మెరసెటి ॥ గురునాథునికి ॥ ౧॥ అరుదీపములకుపైన వెలుగుచునున్న ఆదిపరంజ్యోతియై। ఘోరంబగుసంసారబంధవిభూతియైనిరవేద్యుడై। నారదాదిమునీంద్రవరులకునైనదుర్లభమగుచునిరహం । కారుడైబహిరంతరములను । మీరి వెలుగుచునున్న వేంకట ॥ గురు ॥ ౨ ॥ పంచకోశములనే భ్రాంతియే మియు లేక । బ్రహ్మస్వరూపుండునై । అసమానుడై । పంచభూతాతీతుడై । నిరుపాధికుడై । పంచదశిమంత్రానుభవుడగు చెంచురామకవీంద్రునికి కరుణించి హృదయము కేవలము శాం । తింపసుఖమును పొందజేసిన ॥ గురునాథునికి యోగపతికి జయమంగళంమంగళం ॥ ౩ ॥

శంకరాభరణరాగం - ఆదితాళం.

లాలిఆత్మారామలక్ష్యార్థకామా । లాలిచిన్మయసోమలక్ష్మిసుధామా ॥లాలి॥ విమలసౌషుమ్నసౌధాంతరమునందు। వేయుదళములకమలమంటపమునందు । సమరసానందక్షీరాంబునిధియెందూ । సకలసాక్షివియగుచుపవళించినావు ॥ లాలి ॥ ౧ ॥ యేడుప్రాకారముల దేవాలయమునా । యేడుసోపానముల పంజరములోనా । యేమభూషణములతో రంజిల్లుచున్నా । యోగమాయనుగూడిపవళించినావు ॥ లాలి ॥ ౨ ॥ సంతతము బ్రహ్మాండబిళములో పలసూ। సచ్చిదానందవిగ్రహముమెరయగనూ। అంతరాంతరము క్తికాంతకుచమునసూ । అమృతపానముజేశిపవళించినావు ॥ లాలి ॥ ౩ ॥ అండపిండాండబ్రహ్మాండములలోనా । కుండలీశక్తి సద్గర్భగోళమునా । మండలత్రయవిలక్షణకోశమునా । పండువెన్నెలలోనపవళించినావు ॥ లాలి ॥౪ ॥ సకలజగములుసదునెంచుసమయమునా । సకలంబునీవయైదివ్యతేజమునా । సకలజగములు మేలుకొన్నసమయమునా । సకలాంతరాళమునపవళించినావు ॥లాలి॥ ౫ ॥ నాదబిందుకళాధిదేవతయునీవై । నాగతల్పమునందు నేకాంతమతివై । ఆదినారాయణుడవైనిర్మలుడవై । అసమానమూర్తివై పవళించినావు ॥ లాలి ॥ ౬ ॥ రూ

పనామక్రియలుగలుగు కన్యకనూ । యూషంబు మాయించి దాని దాని వెనగుచు
నూ । చూపిచెప్పగరాని సౌఖ్య మొందుచునూ । చూపులో పలసిన్న పవళిం
చినావు ॥ లాలి ॥ ౭ ॥ మూషసదులు నగలశియున్న తావునూ । ము
వ్వురుజలక్రీడలాడు తావునూ । మేఘజలధులవడు మనున్న పురమునసూ ।
యోగనిద్రను జెంది పవళించినావు ॥ లాలి ॥ ౮ ॥ జననపాలనవిలయలీల
లింపొందా । జలజాక్షశివధాతకళలు పెంపొందా । అనిమిషత్వముతోడ
కనులు వెన్నొందా । అంతరిక్షమునందు పవళించినావు॥లాలి॥ ౯ ॥పంచాగ్ని
వేంకటబ్రహ్మరూపమునా । పరమతారక రాజయోగమార్గమునా వెంచు
[illegible]కవీంద్రహృత్పంకజమునా। చిద్రఘానుంపవై పవళించినావులాలి॥ ౧౦॥

ఆనందభైరవిరాగము - ఆదితాళము.

రామలాలి ఆత్మారామ లాలి భూమానందరూపపరంధామ లాలి ।
కామక్రోధములవిడచి కనకగిరిశిఖాగ్రమందు । నీమముతో పవ్వళించినిదు
రజెందరా ॥ రామ ॥ ౧ ॥ క్షీరపారావారమందు చిన్మయస్వరూపుడవై ।
ధీరుడవై పవ్వళించి తేజరిల్లరా ॥రామ॥ ౨ ॥ గంగాయమునల నడుమ ఘన
సౌషుమ్న పురములోన । నింగికెగయుచు పండి నిదుర జెందరా॥ రామ ॥౩॥
మనసు వాయువుల ఊర్ధ్వమార్గమందు నిల్పి నిత్యప్రణవానుసంధానముతో
పవ్వళించరా ॥రామ॥ ౪ ॥ అమృతపానము జేయుచు నానందమును జెం
ది । నిమృజిస్వరూపుడవగుచు నిదుర జెందరా ॥ రామ ॥౫॥ వేయి రేకులక
మలవేదికమధ్యమునందు । తారక యోగమాయతో పవ్వళించరా॥రామ॥
౬ ॥ సర్గస్థితిలయములసరణి దెలిసి సంతతంబు । నిర్గుణసమాధిలోన నిదుర
జెందరా ॥ రామ ॥ ౭॥ అండపిండబ్రహ్మాండంబులందు వెలుగుచున్న శుద్ధ
పండు వెన్నెల బయలులోన పవ్వళించరా ॥రామ॥ ౮ ॥ లింగాంగములను
రెంటి । లీనంబు జేయుచు నొక్క । భంగి నిలక్ష్యంబు నిల్పి పవ్వళించరా॥
రామ॥ ౯ ॥ చల్లనిగురుపాదతీర్థసాగరమున మునిగి సిరులో । పల్లవపాణిని
గూడి పవ్వళించరా ॥ రామ ॥ ౧౦ ॥ పంచభూతముల గెల్చి పరశివుని రూ
పంబు దాల్చి । పంచాగ్ని వేంకటార్యుడవై పవ్వళించరా ॥ రామ ॥ ౧౧ ॥
వెంచు రామకవినామము చిరకాలము నిల్పెనీవు । పంచవటి మంత్రాక్షరము
లో పవ్వళించరా॥ రామలాలి॥౧౨॥

సంపూర్ణము

10203